# నేటి సాక్షి

తెలుగు దిన పత్రిక | TGTEL/25/A1737 | వాస్తవాలే వార్తలుగా..

04.12.2025 గురువారం Thursday | సంపుటి (volume): 1 సంచిక (Issue): 156 | పేజీలు : 8 Pages : 8 | వెల రూ.2.00 | Published from : Hyderabad Circulated to : Telangana









భూదార్ కార్డులపై ప్రభుత్వం

## కీలక నిర్ణయం

- భూ భారతిని సమగ్రంగా తయారు చేశాం
- ప్రజలు మెచ్చే విధంగా భూభారతి చట్టం
- రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి వెల్లడి

02



ఛత్తీస్‌గఢ్‌లో

## ఎన్‌కౌంటర్

- ఐదుగురు మావోలు..ఒక పోలీస్ మృతి

02

# ఇప్పటికే 60వేల ఉద్యోగాలు

# త్వరలో 40వేలు

పనిచేసే వాడిని, మంచోడిని గ్రామ సర్పంచ్ గా ఎన్నుకోవాలని సీఎం రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు. వీలైనంత వరకు సర్పంచ్ లను ఏకగ్రీవం చన్నుకోవాలని సూచించారు. పొంకనాలు కొట్టే వాడిని సర్పంచ్ గా ఎన్నుకోవద్దని చెప్పారు.

### ఉద్యమ జ్వాలలకు కరీంనగర్ కేంద్రం

- ఎట్టి పరిస్థితుల్లోనూ గౌరవెల్లి ప్రాజెక్టు పూర్తి చేస్తాం
- బిఆర్ఎస్ కట్టిన కాళేశ్వరం ఏమయ్యిందో చూశాం
- రైతుల సంక్షేమానికి పెద్దపీట వేస్తున్నాం
- సమర్థులనే సర్పంచ్‌లుగా ఎన్నుకోండి
- హుస్నాబాద్ పర్యటనలో సీఎం రేవంత్ రెడ్డి

**సిద్దిపేట, డిసెంబరు 3:** రాష్ట్రంలో ఉద్యోగాల భర్తీపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కీలక ప్రకటన చేశారు. తమ ప్రభుత్వంలో ఇప్పటికే 60 వేల ఉద్యోగాలు ఇచ్చామని.. త్వరలో మరో 40 వేల ఉద్యోగాలు ఇస్తామని స్పష్టం చేశారు. రెండున్నరేళ్ల పాలన పూర్తయ్యేలోగా లక్ష ఉద్యోగాలు పూర్తి చేస్తామని పేర్కొన్నారు. బుధవారం హుస్నాబాద్‌లో సీఎం రేవంత్‌రెడ్డి పర్యటించారు. పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. రూ.262.68 కోట్ల విలువైన అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. అనంతరం సీఎం రేవంత్‌రెడ్డి ప్రసంగించారు. ఇచ్చిన హామీ మేరకు త్వరలో మరో 40వేల ఉద్యోగాల భర్తీ చేస్తామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. శ్రీకాంతాచారి స్ఫూర్తితో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన మొదటి సంవత్సరంలోనే 60వేల ఉద్యోగాలు

మిగతా 2 లో



## తెలంగాణ రైజింగ్‌కు ప్రధాని మోడీకి ఆహ్వానం

- రాజ్‌నాథ్ సహా పలువురు కేంద్రమంత్రులకు..
- భట్టితో కలసి ఆహ్వానించిన సీఎం రేవంత్

దేవుళ్లపై తన వ్యాఖ్యలను వక్రీకరించారని ఆగ్రహం



2



13 మంది కుటుంబ సభ్యుల

## కాల్చివేత

హంతకుడికి బహిరంగ మరణం

బాలుడితో కాల్చి చంపించిన అఫ్ఘాన్ పోలీసులు

.. వివరాలు 4లో



ఢిల్లీ మున్సిపల్ ఉప ఎన్నికల్లో

## బీజేపీ సత్తా

- 12 స్థానాల్లో 7 గెలుపు.. ఆప్‌కు 3
- కాంగ్రెస్, ఫార్వర్డ్ బ్లాక్‌కు చెరో సీటు

.. వివరాలు 4లో




## కాసుల కోకాపేట

హెచ్ఎండీఏ ఖాతాలో మరో వేయికోట్లు

.. వివరాలు 2లో

# మహానగరంగా ఇక హైదరాబాద్



- 27 మున్సిపాలిటీల విలీనం
- మున్సిపల్ రికార్డులను స్వాధీనం
- జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్వీ కర్ణన్ ప్రత్యేక ఆదేశాలు జారీ

3



3

## హిందూదేవుళ్లపై రేవంత్ వ్యాఖ్యలు

- గాంధీభవన్ ముట్టడికి బీజేపీ యత్నం
- అడ్డుకున్న పోలీసులు..స్వల్ప ఉద్రిక్తత

నాంపల్లిలోని బీజేపీ కార్యాలయం వద్ద ఉద్రిక్తత నెలకొంది. హిందూ దేవుళ్లపై సీఎం రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై బీజేపీ శ్రేణులు నిరసన చేపట్టాయి.

కోతులను పారదోలే వారే

## ఓట్లకు రండి

రేగొండ గ్రామంలో పోస్టర్ వేసిన యువత

కోతుల బెడద తప్పించే వారికే ఓటేస్తామని హెచ్చరిక

3





కొత్తగూడెం రైల్వే స్టేషన్‌లో

## బాంబు కలకలం

బాంబు సంచిని నోట కరిచిన కుక్క మృతి

2

## పవన్ వ్యాఖ్యలు తెలంగాణకు వ్యతిరేకం



- తెలంగాణకు ఏనాడూ మద్దతు ఇవ్వని పవన్
- మండిపడ్డ జాగృతి అధ్యక్షురాలు కవిత



డాలర్ దెబ్బకు

## విలవిల

మరింత క్షీణించిన రూపాయి విలువ

తొలిసారి రూ.90 దాటిన డాలర్

## లేబర్ కోడ్‌లకు వ్యతిరేకంగా ఎంపీల ఆందోళన




04

మోడీ ప్రభుత్వం తెచ్చిన నాలుగు లేబర్ కోడ్లకు వ్యతిరేకంగా బుధవారం ప్రతిపక్ష ఎంపీలు పార్లమెంటు ఆవరణలో నిరసన చేపట్టారు. ఈ నిరసనలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, ప్రియాంక గాంధీ, ఇండియా బ్లాక్ ఎంపీలు పాల్గొన్నారు. 'కార్పొరేట్ జంగిల్ రాజ్‌కి నో? కార్మిక న్యాయానికి ఎస్' అని రాసిన బ్యానర్లు పట్టుకుని ప్రతిపక్ష ఎంపీలు నిరసన తెలిపారు.



# కొత్తగూడెం రైల్వే స్టేషన్‌లో బాంబు కలకలం

## బాంబు సంచిని నోట కరిచిన కుక్క మృతి

**భద్రాద్రికొత్తగూడెం, డిసెంబర్ 3:** కొత్తగూడెం రైల్వేస్టేషన్‌లో బాంబు పేలుడు కలకలం సృష్టించింది. గురువారం ఉదయం ఆగంతకుడు స్థానిక రైల్వేస్టేషన్ మొదటి ప్లాట్ ఫారంపై నల్ల సంచి ఉంచి వెళ్లిపోయాడు. అందులో ఏముందో ఎవరు పట్టించుకోలేదు. ఆ సంచిని వీధి కుక్క రైల్వే ట్రాక్‌పైకి నోటితో లాక్కెళ్లింది. ఆ సంచిలో ఉల్లిగడ్డ ఆకారంలో ఉన్న బాంబును కుక్క కొరింది. దీంతో భారీ శబ్దంతో బాంబు పేలుడు సంభవించింది. కుక్క అక్కడికక్కడే మృతి చెందింది. ఈ బాంబు పేలుడుతో రైల్వే స్టేషన్‌లోని ప్రయాణికులు పరుగులు తీశారు. స్థానికుల సమాచారంతో కొత్తగూడెం 3వ పట్టణ పోలీసులు రంగంలోకి దిగారు. కేసు దర్యాప్తు చేపట్టారు. ఇంకా ఏమైనా బాంబులు ఉన్నాయా అంటూ పోలీస్ జాగిలాలతో రైల్వే స్టేషన్‌లో తనిఖీలు నిర్వహిస్తున్నారు. దర్యాప్తులో భాగంగా సమీపంలోని సీసీ కెమెరా ఫుటేజ్‌లను పోలీసులు పరిశీలిస్తున్నారు. రైల్వే స్టేషన్‌లో ఆగంతకుడు ఎటువైపు నుంచి వచ్చాడు. ఎటువెళ్లాడనే కోణంలో పోలీసులు పరిశీలిస్తున్నారు.

# ఎనిమిదేండ్ల చిన్నారిపై లైంగికదాడికి యత్నం

**వరంగల్, డిసెంబర్ 3:** వరంగల్ జిల్లా మిల్స్ కాలనీ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఓ యువకుడు ఎనిమిదేళ్ల బాలికపై లైంగికదాడికి యత్నం చేశాడు. మిల్స్ కాలనీ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఓ ప్రాంతంలో వేల్పుల కమల్ అనే యువకుడు కిరాణా షాప్ నిర్వహిస్తుంటాడు. ఈ నెల రెండవ తేదీ రాత్రి కిరాణా దుకాణంలో సరుకులు కొనేందుకు వెళ్లిన 8 ఏళ్ల బాలికను లైంగికదాడికి ప్రయత్నించాడు. ఆ సమయంలో దుకాణానికి వేరే వారు రావడంతో పాప బయటికి పరిగెత్తుకుంటూ వెళ్లి వచ్చి విషయం తల్లిదండ్రులకు తెలిపింది. విషయం తెలుసుకున్న బాలిక తల్లిదండ్రులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# భూదార్ కార్డులపై కీలక నిర్ణయం


## రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి వెల్లడి




**హైదరాబాద్,డిసెంబర్3:** భూదార్ కార్డులపై తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. భూ భారతిలో నియమ నిబంధనలు కఠినతరం చేశామని మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. బుధవారం ఆయన మీడియాతో మాట్లాడారు. ప్రతి చిన్న విషయానికి కోర్టుకు వెళ్లకుండా భూ భారతిని సమగ్రంగా తయారు చేశామన్నారు. 9 లక్షల ఫిర్యాదుల్లో న్యాయపర మైనవి పరిష్కరించినట్లు చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక ధరణిలోని ఉన్న అనేక సీక్రెట్ లాకర్లు ఓపెన్ చేశామని తెలిపారు. భూభారతిలో చెప్పిన విధంగా భూధార్ కార్డులు సిద్ధం చేశామని, స్థానిక సంస్థల ఎన్నికల తర్వాత వాటిని పంపిణీ చేస్తామని చెప్పారు. ఈ క్రమంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మీడియాతో మాట్లాడి ఇందుకు సంబంధించిన వివరాలు వెల్లడించారు. భూదార్ కార్డులు సిద్ధం చేశామని.. స్థానిక సంస్థల ఎన్నికల తర్వాత అందజేస్తామని చెప్పుకొచ్చారు. రెండో విడతలో 373 నక్షలేని గ్రామాల్లో సర్వే చేస్తామని..ఎన్నికల తర్వాత భూదార్ కార్డులు అందజేస్తామని తెలిపారు. రెండేళ్ల ప్రజా పాలనలో కేసీఆర్ హయాంలో తీసుకువచ్చిన ధరణిని బంగాళాఖాతంలో వేశామని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక ధరణిలో ఉన్న అనేక సీక్రెట్ లాకర్లు ఓపెన్ చేశామన్నారు. భూభారతిలో చెప్పిన విధంగా భూధార్ కార్డులు సిద్ధంగా ఉన్నాయన్నారు. భూభారతి చట్టంతో రైతులందరికీ మేలు జరుగుతుందన్నారు. ధరణిని బీఆర్ఎస్ సర్కార్ విదేశీ సంస్థకు అప్పగించిందని చెప్పారు. కాంగ్రెస్ పవర్లోకి వచ్చాక భూ భారతిని కేంద్ర సంస్థకు అప్పగించామన్నారు. భయంకరమైన ధరణి వెబ్ సైట్ ను బంగాళాఖాతంలో పడేశామన్నారు. స్థానిక ఎన్నికల తర్వాత నక్షల్లేని గ్రామాల్లో సర్వేలు చేసి భూధార్ కార్డులిస్తామని తెలిపారు. ధరణి వెబ్ సైట్ తో బీఆర్ఎస్ రెవెన్యూ వ్యవస్థను కుప్పకూల్చిందన్నారు.ప్రజలు మెచ్చే భూ భారతి చట్టాన్నితమ ప్రభుత్వంలో తీసుకువచ్చామని పేర్కొన్నారు. పైలట్ ప్రాజెక్ట్ కింద నక్షలేని 5గ్రామాల్లో భూ సర్వే పూర్తి చేశామని వివరించారు. ఇవాళ(బుధవారం) తెలంగాణ సచివాలయంలో మీడియాతో మంత్రి పొంగులేటి మాట్లాడారు. 6వేల మంది వీఆర్ఏలను నియమించామని తెలిపారు. 490మంది సర్వేయర్లకు లైసెన్స్‌లు ఇచ్చామని చెప్పుకొచ్చారు. ఒక్కో రెవెన్యూ గ్రామానికి సర్వేయర్లను అలాట్ చేశామని తెలిపారు. రోవర్స్ కొనుగోలు చేసి సర్వేయర్లకు అప్పగిస్తున్నామని పేర్కొన్నారు. కేసీఆర్ హయాంలో రెవెన్యూ వ్యవస్థను పూర్తిగా కుప్పకూల్చారని..తమ ప్రభుత్వం సరిచేస్తున్నామని వివరించారు. 59 సబ్ రిజిస్ట్రార్ ఆఫీసులను అధునాతనంగా నిర్మిస్తున్నామని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు.

# కోకాపేటలో కాసులు కురిపిస్తున్న వేలం

## హెచ్ఎండీఏ ఖాతాలో మరో వేయికోట్లు




**హైదరాబాద్, డిసెంబర్ 3:** కోకాపేట నియోపొలిస్ భూములకు మూడో విడత వేలం ప్రక్రియ ముగిసింది. బుధవారం ప్లాట్ నెంబర్ 19, 20లోని 8.04 ఎకరాలకు అధికారులు ఈ-వేలం నిర్వహించారు. ప్లాట్ నెంబర్ 19లో ఎకరానికి రూ.131 కోట్లు, ప్లాట్ నెంబర్ 20లో ఎకరం రూ.118 కోట్ల ధర పలికింది. 8.04 ఎకరాలకు హెచ్ఎండీఏకు రూ. వెయ్యి కోట్ల మేర ఆదాయం సమకూరింది. మొత్తం 3 విడతల్లో ఆరు ప్లాట్లలోని 27 ఎకరాలకు రూ.3,708 కోట్ల ఆదాయం లభించింది. ఈసారి మొత్తం 44 ఎకరాల భూమిని నాలుగు విడతల్లో హెచ్ఎండీఏ వేలం వస్తోంది. కోకాపేట గోల్డెన్ మైల్‌లోని 2 ఎకరాలు, మూసాపేటలోని 15 ఎకరాలకు డిసెంబర్ 5న ఈ-వేలం వేయనుంది.

# త్వరలోనే మరో 40వేల ఉద్యోగాల భర్తీ

మొదటి పేజీ తరువాయి



ఇచ్చాం. ప్రజాపాలన రెండున్నరేళ్లు పూర్తయ్యేలోగా లక్ష ఉద్యోగాలు భర్తీ చేస్తాం అన్నారు. పనిచేసే వాడిని, మంచోడిని గ్రామ సర్పంచ్ గా ఎన్నుకోవాలని సీఎం రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు. వీలైనంత వరకు సర్పంచ్‌లను ఏకగ్రీవం చేసుకోవాలని సూచించారు. పొంకనాలు కొట్టే వాడిని సర్పంచ్ గా ఎన్నుకోవద్దని చెప్పారు. ఎడ్యుకేషన్,ఇరిగేషన్ పై మా ప్రభుత్వం దృష్టి పెట్టింది. నెహ్రూ స్ఫూర్తితోనే మేం ముందుకెళ్తున్నాం. లక్ష కోట్లు పెట్టి కాళేశ్వరం కడితే కూలేశ్వరం అయ్యింది. ఆనాడు ఎస్ఆర్ఎస్పీని నెహ్రూ కడితే ఇప్పటికీ చెక్కు చెదరలేదు. ఆనాడు కాంగ్రెస్ కట్టిన ప్రాజెక్టులే దేశానికి సేవలు అందిస్తున్నాయి. రూ.2 లక్షల రుణామాఫీ చేసిన ఏకైక ప్రభుత్వం మాదే. వ్యవసాయం దండగ కాదు..పండగ చేసి నిరూపించాం. లక్షా4 వేల కోట్లు రైతుల కోసం మా ప్రభుత్వం ఖర్చు చేసింది. మహిళలకు ఫ్రీ బస్సులే కాదు..బస్సు ఓనర్లను చేశాం. సోలార్ పవర్ ప్లాంట్లను ఆడబిడ్డలకు అప్పగించాం. అడిగిన ప్రతీ పేద ఇంటికి రేషన్ కార్డు ఇచ్చాం. ఆనాడు దొడ్డు బియ్యం ఇస్తే పశువులకు దాణ పెట్టేవాళ్లు. మా ప్రభుత్వం వచ్చాక సన్నబియ్యం ఇస్తున్నాం. ప్రతీ గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లునిర్మిస్తున్నాం. హుస్నాబాద్ లో దేవుళ్లేమైనా పాలించారా?. హుస్నాబాద్లో గౌరెల్లి రిజర్వాయర్ ఎందుకు పూర్తి కాలేదు. పదేండ్లు హుస్నాబాద్ నిర్లక్ష్యానికి గురైంది. గౌరెల్లి రిజర్వాయర్లు పూర్తి చేసే భాద్యత నాది. ఆనాడు సిద్దిపేట,సిరిసిల్ల ,గజ్వేల్ నియోజకవర్గాలే అభివృద్ధి అయ్యాయి. ఐటీఐ కాలేజీలన్నింటిని ఏటీసీలుగా మార్చాం. ఏటీసీలో చేరే ప్రతి విద్యార్థికి నెలనెలా రూ.2వేలు ఇస్తున్నాం. అని రేవంత్ అన్నారు.సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ హుస్నాబాద్ నుంచే.. బహుజనులు దండు కట్టి ఉద్యమించారని వ్యాఖ్యానించారు. తెలంగాణ ఉద్యమం ఇక్కడి నుంచే ఉవ్వెత్తున ఎగిసిపడిందని గుర్తుచేశారు. 2004లో కరీంనగర్ గడ్డ నుంచే తెలంగాణ ఇస్తానని ఏఐసీసీ అగ్రనేత సోనియాగాంధీ మాట ఇచ్చి నిలబెట్టుకున్నారని చెప్పుకొచ్చారు. 2014లో స్వరాష్ట్ర ఆకాంక్షను సోనియాగాంధీ నెరవేర్చారని వ్యాఖ్యానించారు.

50 లక్షల కుటుంబాలకు 200 యూనిట్ల కరెంట్ ఉచితంగా ఇస్తున్నామని గుర్తుచేశారు. కేసీఆర్ హయాంలో గజ్వేల్, సిద్దిపేట, సిరిసిల్లలో నిధులు ఎక్కువగా ఇచ్చారని.. మిగిలిన ప్రాంతాలను పూర్తిగా నిర్లక్ష్యం చేశారని ధ్వజమెత్తారు. హుస్నాబాద్‌కు పదేళ్లు నిధులెందుకు ఇవ్వలేదని ప్రశ్నల వర్షం కురిపించారు. గౌరవెల్లి ప్రాజెక్టుకు ఎన్ని నిధులైనా ఇచ్చి పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. బీఆర్ఎస్ హయాంలో లాగా హుస్నాబాద్‌ను నిర్లక్ష్యం చేయబోనని చెప్పుకొచ్చారు. గత పదేళ్లలో ఎవ్వరికీ డబుల్ బెడ్ రూం ఇళ్లు ఇవ్వలేదని అన్నారు. ప్రజా సమస్యలను పరిష్కరించడంలో పూర్తిగా అలసత్వం ప్రదర్శించారని సీఎం రేవంత్‌రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ హయాంలో నిర్మించిన ఎస్ఆర్ఎస్పీ ఎలా ఉందో?.. బిఆర్ఎస్ కట్టిన కాళేశ్వరం ఎలా ఉందో ప్రజలు ఆలోచించాలి. దేశంలో అత్యధికంగా వరిని పండించేది మన రాష్ట్రంలోనే. వ్యవసాయం అంటే దండగ కాదు.. పండగ అని చేసి చూపించింది మన ప్రభుత్వమే. రాష్ట్రంలో రైతుల కోసం రూ.లక్ష కోట్లకు పైగా ఖర్చు పెట్టాం. రాష్ట్రంలో వందలాది బస్సులకు ఆడబిడ్డలు యజమానులు అయ్యారు. 3.10 కోట్ల మందికి సన్న బియ్యం పంపిణీ చేస్తున్నాం. రూ.22,500 కోట్లు పేదల ఇళ్ల కోసం ఖర్చు చేస్తున్నాం. గజ్వేల్, సిద్దిపేట, సిరిసిల్లలో మొదలు పెట్టిన ప్రాజెక్టులు అన్నీ పూర్తయ్యాయి. కానీ, హుస్నాబాద్ నియోజకవర్గంలోని గౌరెల్లి ప్రాజెక్టు ఇంకా పూర్తి కాలేదు. గత పాలకుల మాదిరిగా హుస్నాబాద్‌ను నిర్లక్ష్యం చెయ్యం. త్వరలో గౌరెల్లి ప్రాజెక్టు పూర్తి చేస్తాం అని సీఎం ప్రకటించారు. సిద్ధిపేట జిల్లా హుస్నాబాద్ లో రూ. 262.78 కోట్లతో పలు అభివృద్ధి పనులకు సీఎం రేవంత్ రెడ్డి శంకుస్థాపన చేశారు. రూ. 44.12 కోట్లతో హుస్నాబాద్‌లో ఇంజనీరింగ్ కళాశాల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. రూ. 45.15 కోట్లతో హుస్నాబాద్‌లో ం÷ుఅ ఏర్పాటుతో పాటు రూ. 20 కోట్లతో హుస్నాబాద్ మునిసిపాలిటీ పరిధిలో పలు అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. అలాగే, రూ. 8.60 కోట్లతో ఖిం యూనిట్ ఆఫీస్ కు శంకుస్థాపన చేశారు. ఇక, రూ. 86 కోట్లతో హుస్నాబాద్ అర్బన్- కొత్తపల్లి ప్యాకేజీ-1లో భాగంగా 4 లైన్ల రహదారి నిర్మాణానికి శంకుస్థాపన చేయగా.. రూ. 58.91 కోట్లతో హుస్నాబాద్- అక్కన్నపేట నాలుగు లైన్ల రహదారి నిర్మాణానికి సీఎం రేవంత్ రెడ్డి శంకుస్థాపన చేశారు.రాష్ట్ర మంత్రులు పొన్నం ప్రభాకర్, తుమ్మల నాగేశ్వరరావు, వివేక్ వెంకటస్వామి, శ్రీధర్‌బాబు తదితరులు సభలో పాల్గొన్నారు..

# ఆటోలో ఇద్దరి మృతదేహాలు




**హైదరాబాద్, డిసెంబర్ 3:** నగరంలోని చాంద్రాయణగుట్టలో ఇద్దరు వ్యక్తులు అనుమానాస్పద స్థితిలో మృతిచెందడం కలకలం రేపింది. రోమన్ హోటల్ ఎదురుగా ఉన్న ఓ ఆటోలో ఇద్దరి మృతదేహాలను స్థానికులు గుర్తించారు. పోలీసులకు సమాచారం అందించడంతో వారు అక్కడికి చేరుకుని పరిశీలించారు. మృతులను జహంగీర్ (24), ఇర్ఫాన్ (25)గా గుర్తించారు. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా ఆస్పత్రికి తరలించారు. అధిక మోతాదులో డ్రగ్స్ తీసుకోవడంతోనే వారు మృతిచెందినట్లు భావిస్తున్నారు. ఘటనాస్థలంలో క్లూస్ టీమ్ ఆధారాలను సేకరించింది. అక్కడ మూడు సిరంజీలు లభ్యమయ్యాయి. మరో వ్యక్తి పరారైనట్లు సమాచారం. ఆ ప్రాంతంలోని సీసీ కెమెరాలను పోలీసులు పరిశీలిస్తున్నారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్న పోలీసులు.. ఘటనా స్థలంలో క్లూస్ టీమ్ సాయం తో ఆధారాలు సేకరించారు. అక్కడ మూడు సిరంజీలు లభించాయి. దీంతో అధిక మోతాదులోడ్రగ్స్ తీసుకోవడంతోనే వారు చనిపోయి ఉంటారని పోలీసులు భావిస్తున్నారు.

# తెలంగాణ రైజింగ్‌కు ప్రధాని మోడీకి ఆహ్వానం

- రాజ్‌నాథ్ సహా పలువురు కేంద్రమంత్రులకు ఇన్విటేషన్
- భట్టితో కలసి ఆహ్వానించిన రేవంత్
- దేవుళ్లపై వ్యాఖ్యలను వక్రీకరించారని ఆగ్రహం





**న్యూఢిల్లీ, డిసెంబర్3:** దేశ రాజధాని ఢిల్లీ పర్యటనలో ఉన్న తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కతో కలసి ప్రధాని నరేంద్ర మోదీతో భేటీ అయ్యారు. భారత్ ఫ్యూచర్ సిటీలో ఈ నెల 8, 9 తేదీల్లో నిర్వహించే 'తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమిట్'కు ప్రధాని మోదీని ఆహ్వానించారు. ఈ సందర్భంగా పలు అంశాలపై ప్రధాని మోదీకి సీఎం విజ్ఞప్తి చేశారు. తులంగాణ అభివృద్ధికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు. హైదరాబాద్-బెంగళూరు-చెన్నై బుల్లెట్ రైలు ఇవ్వాలని కోరారు. హైదరాబాద్ మెట్రో రైలు రెండోదశ విస్తరణకు అనుమతి ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. రీజినల్ రింగ్ రోడ్డు దక్షిణ ప్రాజెక్టుకు అనుమతులు, నిధులు ఇవ్వాలని అభ్యర్థించారు. పలువురు కేంద్ర మంత్రులతో పాటు లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, ప్రియాంకా గాంధీలను కలిసిన సీఎం సమ్మిట్‌కు ఆహ్వానించారు. కాగా, మంగళవారం రాత్రి ఏఐసీసీ అధ్యక్షుడు ఖర్గేను సీఎం రేవంత్‌రెడ్డి కలిసి గ్లోబల్ సమిట్‌కు రావాలని కోరారు. తరవాత సిఎం రేవంత్ మీడియాతో చిట్‌చాట్‌లో ..తెలంగాణలో పదేళ్లు తన నేతృత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉంటుందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. హిందూ సమాజంలాంటిదే కాంగ్రెస్ అని డీసీసీ అధ్యక్షులకు చెప్పానని సిఎం వివరించారు. పార్టీ నేతగా ఎలా పనిచేయాలనేది వివరించే క్రమంలో చెప్పానన్నారు. జూబ్లీహిల్స్‌లో డిపాజిట్ కోల్పోవడంతో భాజపా దీన్ని వివాదం చేస్తోందని మండిపడ్డారు. పార్టీలో అంతర్గతంగా మాట్లాడిన వ్యాఖ్యలను ఎడిట్ చేసి ప్రచారం చేస్తున్నారని విపక్షాలపై మండిపడ్డారు. ఉత్తర భారతంలోనూ తనను పాపులర్ చేస్తున్నందుకు సంతోషమని వ్యాఖ్యానించారు. తాను కాంగ్రెస్ పార్టీలో అంతర్గతంగా మాట్లాడిన విషయాల్లో ముందు వెనక కట్ చేసి కొంతమంది అసత్య ప్రచారం చేస్తున్నారని సీఎం రేవంత్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. పదేళ్లు తెలంగాణలో తన నేతృత్వంలోనే కాంగ్రెస్ ప్రభుత్వం ఉంటుందని స్పష్టం చేశారు. హిందూ దేవుళ్లు, హిందూ సమాజం లాంటిదే కాంగ్రెస్ అని కొత్తగా ఎన్నికైన తమ పార్టీ జిల్లా అధ్యక్షులకు చెప్పినట్లు వివరించారు. సమావేశంలో పార్టీ నాయకుడిగా ఎలా పనిచేయాలో తాను చెప్పినట్లు తెలిపారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో బీజేపీ డిపాజిట్ కోల్పోవడంతో ఈ విషయాన్ని పెద్దదిగా చేసి వివాదాస్పదం చేస్తోందని ధ్వజమెత్తారు. హిందూ దేవుళ్లు మూడు కోట్ల మంది ఉన్నారని? పలు సారూప్యతలు కలిగిన దేవుళ్లు ఉన్నారని తాను చెప్పానని అన్నారు. ఈ క్రమంలోనే కాంగ్రెస్ కూడా హిందూ సమాజం లాంటిదేనని అని పోలుస్తూ తాను వ్యాఖ్యానించానని స్పష్టత ఇచ్చారు. కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులకు పలు కీలక అంశాలపై సీఎం రేవంత్‌రెడ్డి మంగళవారంపిసిసి సమావేశంలో దిశానిర్దేశం చేశారు. ఈ క్రమంలో సీఎం మాట్లాడిన మాటలను కొంతమంది సోషల్ మీడియాలో వక్రీకరించినట్లు ప్రచారం జరుగుతోంది. ఈ విషయంపై సీఎం రేవంత్‌రెడ్డి క్లారిటీ ఇచ్చారు. తెలంగాణ అభివృద్ధికి సహకరించాలని ప్రధాని మోడీని కోరాను.. మీరు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు గుజరాత్ రాష్ట్ర అభివృద్ధికి నాటి ప్రధాని మన్మోహన్ సింగ్ సహకరించారని తెలిపాం.. అలాగే, రాష్ట్రానికి సంబంధించిన అంశాలపై ప్రధాని మోడీకి పలు వినతులు చేశాం.. ఆర్ఆర్ఆర్ సౌత్ ప్రాజెక్టుకు అనుమతులు, నిధులు ఇవ్వాలని ప్రధాన మంత్రిని కోరామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. ఇక, డిసెంబర్ 8, 9న హైదరాబాద్‌లో నిర్వహిస్తున్న తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్‌కు రావాలని ప్రధాని మోడీ, కేంద్రమంత్రులు రాజ్‌నాథ్ సింగ్, అశ్విని వైష్ణవ్, మనోహర్ లాల్ ఖట్టర్, సోనియా గాంధీ, మల్లికార్జున ఖర్గే, రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీలకు సీఎం రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఆహ్వానించారు. అలాగే, భవిష్యత్తులో తెలంగాణ అభివృద్ధి, ఆదాయ వృద్ధి లక్ష్యంగా రూపొందించిన తెలంగాణ రైజింగ్ 2047 విజన్ డాక్యుమెంట్ గురించి వివరించిన ఆహ్వాన పత్రికను వారికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అందజేశారు.

# మూగ బాలుడిపై కుక్కల దాడి

## మెరుగైన వైద్యం అందించాలని రేవంత్ ఆదేశం

హైదరాబాద్, డిసెంబర్ 3: హయత్‌నగర్‌లో మూగ బాలుడు ప్రేమ్ చంద్‌పై వీధి కుక్కలు దాడి చేసిన ఘటనపై ఢిల్లీ పర్యటనలో ఉన్న ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి స్పందించారు. హైదరాబాద్‌లోని ముఖ్యమంత్రి కార్యాలయంలోని అధికారులతో ఈ ఘటనపై సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడారు. బాలుడి పరిస్థితిపై ఆయన తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. కుక్కల దాడిలో గాయపడిన బాలుడికి మెరుగైన వైద్యం అందించాలని వారిని అదేశించారు. బాలుడు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. అతడికి అవసరమైన తక్షణ సాయం అందించాలని సూచించారు. స్వయంగా బాలుడిని పరామర్శించటంతో పాటు, ఆ కుటుంబాన్ని కూడా కలిసి.. వారి బాగోగులు పరిశీలించి, ప్రభుత్వ పరంగా వారిని ఆదుకోవాలని కమిషనర్‌కు సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. గతంలో జరిగిన సంఘటనలు అనుభవాలను దృష్టిలో పెట్టుకొని. . తక్షణం వీధి కుక్కల దాడుల కట్టడికి చర్యలు చేపట్టాలని ఆయన అదేశించారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాలని



ఉన్నతాధికారులకు సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. నిలోఫర్ ఐసీయూలో బాలుడికి ఉంచి చికిత్స అందిస్తున్నట్లు అతడి తల్లిదండ్రులు వెల్లడించారు.

# పవన్ వ్యాఖ్యలు తెలంగాణకు వ్యతిరేకం

- తెలంగాణకు ఏనాడూ మద్దతు ఇవ్వని పవన్
- మండిపడ్డ జాగృతి అధ్యక్షురాలు కవిత



**హైదరాబాద్, డిసెంబర్ 3:** ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి, జనసేన అధినేత పవన్ కళ్యాణ్ చేసిన వ్యాఖ్యలపై తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత తీవ్రంగా స్పందించారు. ఎల్బీనగర్‌లో జరిగిన ఒక కార్యక్రమంలో మాట్లాడిన ఆమె, పవన్ కళ్యాణ్ వ్యాఖ్యలు తెలంగాణకు వ్యతిరేకంగా ఉన్నాయని విమర్శించారు. ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం తమ బిడ్డలు ప్రాణత్యాగాలు చేశారని గుర్తు చేసిన కవిత, పవన్ కళ్యాణ్ మాత్రం ఆనాటి నుంచి ఇనాటి వరకు తెలంగాణకు వ్యతిరేకంగానే ఉన్నారని మండిపడ్డారు. పవన్ కళ్యాణ్ తెలంగాణ నాయకుల దిష్టి కళ్లతో కోనసీమ పాడైందని అనడంపై కవిత తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. తెలంగాణ ప్రజలు ఏనాడూ దిష్టి పెట్టలేదు. కోనసీమ మాదిరిగా తెలంగాణ కావాలనుకున్నాం. తెలంగాణ బిడ్డల మనసు చాలా గొప్పది, మేము పెద్దగా ఆలోచిస్తాం అని ఆమె అన్నారు. తమ రాష్ట్రం ఏర్పడి 12 ఏళ్లు అవుతున్నా, ఎప్పుడు కూడా జై తెలంగాణ, జై ఆంధ్రా అనే తాము కోరుకున్నామని, తెలంగాణ ఎంత బాగుందో ఆంధ్రా కూడా అంతే బాగుండాలని ఆకాంక్షించామని ఆమె స్పష్టం చేశారు. ఆంధ్రకు ప్రత్యేక హోదా ఇవ్వాలని నేను పార్లమెంట్‌లో కూడా మాట్లాడాను. పక్కోడు బాగుంటే మా కళ్లు మండవు. పక్కోనిది గుంజుకోవాలనుకునే వాళ్లం కాదు. మేము బాగుండాలని కోరుకుంటాం కానీ, పక్కోడు చెడిపోవాలని అనుకోం. అలా అనుకొని ఉంటే తెలంగాణ ఉద్యమ స్వరూపం వేరేలా ఉండేది. మా బిడ్డలు ప్రాణాలు త్యాగం చేశారే తప్ప, ఒక్క పరాయి రాష్ట్రం వారి మీద కూడా చేయి ఎత్తలేదని కవిత వివరించారు. ఆనాడు సినిమా నటుడిగా మాట్లాడారు కానీ, ఇప్పుడు పవన్ కళ్యాణ్ ఏపీ డిప్యూటీ సీఎం అని, ఆయన మాటలు ఆంధ్రా ప్రజలకు ఆపాదిస్తారని కవిత హెచ్చరించారు. కనుక పవన్ కళ్యాణ్ జాగ్రత్తగా ఆలోచన చేసి మాట్లాడాలని ఆమె సూచించారు.




## రాహుల్‌ను విమర్శించే స్థాయి కేటీఆర్‌కు లేదు

### మీడియా సమావేశంలో కాంగ్రెస్ నేత జగ్గారెడ్డి

**హైదరాబాద్, డిసెంబర్ 3:** కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీని విమర్శించే స్థాయి బిఆర్ఎస్ నేత కేటీఆర్‌కు లేదని సంగారెడ్డి మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి అన్నారు. బుధవారం గాంధీభవన్‌లో మీడియాతో ఆయన మాట్లాడారు. రాహుల్ గాంధీది త్యాగాల కుటుంబమన్నారు. తెలంగాణ ఉద్యమంలో కేసీఆర్ కుటుంబం రాజకీయం చేసిందని విమర్శించారు. రాహుల్ గాంధీని ప్రశ్నించే హక్కు కేటీఆర్‌కు లేదన్నారు. విలువలు లేని రాజకీయాలు మంచిది కాదు. కేటీఆర్‌కు నైతిక విలువలు ఉంటే రాహుల్ గాంధీ గురించి ఇంకోసారి మాట్లాడొద్దు. కాంగ్రెస్ జాతీయ పార్టీ.. భారత రాష్ట్ర సమితి ప్రాంతీయ పార్టీ. కేటీఆర్.. ఇక్కడ రాజకీయం చేయి.. సీఎం, పీసీసీ చీఫ్, మేమంతా సిద్ధం. రాహుల్ గాంధీని విమర్శిస్తే విడిచిపెట్టనని జగ్గారెడ్డి అన్నారు.

## రియల్ వ్యాపారులకు అనుకూలంగా హిల్ట్ పాలసీ

### కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి విమర్శలు



**న్యూఢిల్లీ,డిసెంబర్3 :** క్షేత్రస్థాయిలో పరిశీలన చేయకుండానే తెలంగాణ ప్రభుత్వం 'హైదరాబాద్ ఇండస్ట్రియల్ ల్యాండ్స్ ట్రాన్స్‌ఫర్మేషన్' హిల్ట్ పాలసీని తీసుకొచ్చిందని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి విమర్శించారు. రియల్ ఎస్టేట్ వ్యాపారులకు అనుకూలంగా హిల్ట్ పాలసీ ఉందని ఆరోపించారు. ఢిల్లీలో మీడియాతో ఆయన మాట్లాడారు. పారిశ్రామికవాడలో పనిచేస్తున్న వారితో చర్చించి నిర్ణయాలు తీసుకోవాలన్నారు. తెలంగాణ ప్రభుత్వం రైతులకు సహకారం అందించకుండా పారిశ్రామిక వేత్తలకు లబ్ధి చేకూరుస్తోందని విమర్శించారు. పారిశ్రామికవేత్తలకు ఒక విధానం.. రైతులకు ఒక విధానమా? అని కిషన్‌రెడ్డి ప్రశ్నించారు. పారిశ్రామిక వేత్తలకు లబ్ధి చేకూర్చేలా అవినీతి జీవోను తెచ్చారన్నారు. హైదరాబాద్ పారిశ్రామిక ప్రాంతాల్లోని వేల ఎకరాల్లో కమర్షియల్ కాంప్లెక్స్‌లకు అనుమతిస్తే ట్రాఫిక్ పరిస్థితి ఏంటని నిలదీశారు.

## కోతులను పారదోలే వారే ఓట్లకోసం రండి

### రేగొండ గ్రామంలో పోస్టర్ వేసిన యువత

### కోతుల బెడద తప్పించే వారికే ఓటేస్తామని హెచ్చరిక



**జయశంకర్ భూపాలపల్లి, డిసెంబర్ 3:** సర్పంచ్ ఎన్నికల బరిలో నిలిచిన అభ్యర్థులు నానా పాట్లు పడుతున్నారు. మరోవైపు ప్రజలు కూడా ప్రధాన సమస్యలపై నిలదీస్తున్నారు. సాధారణంగా సర్పంచ్ అభ్యర్థులు ఓట్లు అడగడానికి వస్తే.. ఎవరైనా తమ ఊరిని అభివృద్ధి చేయాలని అడుగుతారు. విద్యుత్, నీటి కొరత వంటి సమస్యలను పరిష్కారం చేయాలని కోరతారు. అయితే.. రేగొండ మండల ప్రజలు మాత్రం ఓ విచిత్ర కోరిక కోరారు. ఆ ఊర్లో వానరాల బెడద అధికమవడంతో.. ముందుగా వాటిని తరిమేయాలని సర్పంచ్ అభ్యర్థులను వేడుకుంటున్నారు. కోతులను ఊరి నుంచి దాటించాకే ఓట్ల ప్రచారం కోసం రండి.. లేదంటే ఓట్లు అడగవద్దని బహిరంగంగా పోస్టర్ కూడా వేశారు. ఆ పోస్టర్లో ఇంకా ఏముందంటే...'మా ఓటును అమ్మేది లేదు.. కోతులను తరిమి ఓట్లు అడిగేందుకు రండి. ప్రలోభాలకు లొంగి ప్రజాస్వామ్యాన్ని కూనీ చేయొద్దు. వజ్రాయుధం లాంటి ఓటుతో గ్రామీణాభివృద్ధికి బాటలు వేద్దాం. ఊరంతా వానరాల దాడుల్లో గాయాలైన బాధితులే. పత్తి, వరి, మిరప పంటలు.. కోతుల చేష్టలతో ఇంటికి చేరడం లేదు. రేగొండ మండల కేంద్రమైన మా గ్రామంలో పెద్ద సార్లు, పెద్ద పెద్ద లీడర్లు తిరుగుతున్నా.. మా గోడును పట్టించుకునే నాథుడే లేకుండాపోయారు. ఎన్నికల వేళ మా ఇల్లు తొక్కే నాయకుల్లారా.. కోతులను తరిమి ఎన్నికకు ముందే అభివృద్ధికి శ్రీకారం చుట్టి.. మీ చిత్తశుద్ధిని చాటుకోండి.' అని స్థానిక ఇన్‌స్పైర్ యూత్ అసోసియేషన్ తరఫున ఓ పోస్టర్‌లో రాసిపెట్టి అందరికీ కనిపించేలా వీధిలో గోడకు అతికించారు. రేగొండలో గోడకు అతికించిన పోస్టర్ ప్రస్తుతం.. ఈ ఫొటో సామాజిక మాధ్యమాల్లో వైరల్ అవుతోంది. దీన్ని బట్టి ఆ ఊరి ప్రజలు కోతుల ద్వారా ఎంతగా ఇబ్బందులకు గురవుతున్నారో అర్థమవుతోందని నెట్టింట చర్చించుకుంటున్నారు. వారి న్యాయబద్ధమైన కోరికను నెరవేర్చి సర్పంచ్ అభ్యర్థులు చిత్తశుద్ధి చాటుకోవాలని పలువురు కోరుతున్నారు. గ్రామ పంచాయతీ ఎన్నికల రెండో విడతకు నామినేషన్ల గడువు మంగళవారంతో ముగిసింది. 193 మండలాల్లోని 4,332 గ్రామ పంచాయతీలు; 38,342 వార్డులకు సంబంధించిన నామినేషన్లను స్వీకరించారు. రెండో విడత నామినేషన్లను బుధవారం పరిశీలిస్తారు. డిసెంబర్ 6న నామినేషన్ల ఉపసంహరణ ఉంటుంది. అదే రోజు పోటీకి అర్హులైన అభ్యర్థుల జాబితాను వెల్లడిస్తారు. రెండో విడత గ్రామ పంచాయతీ ఎన్నికలు ఈనెల 14న జరగనున్నాయి. ఆరోజు మధ్యాహ్నం తర్వాత కౌంటింగ్ నిర్వహించి ఫలితాలను ప్రకటించనున్నారు.



## హిందూదేవుళ్లపై రేవంత్ వ్యాఖ్యలు

### గాంధీభవన్ ముట్టడికి బీజేపీ యత్నం ● అడ్డుకున్న పోలీసులు..స్వల్ప ఉద్రిక్తత

**హైదరాబాద్, డిసెంబర్ 3:** నాంపల్లిలోని తెలంగాణ రాష్ట్ర బీజేపీ కార్యాలయం వద్ద ఉద్రిక్తత నెలకొంది. హిందూ దేవుళ్లపై సీఎం రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై బీజేపీ శ్రేణులు నిరసన చేపట్టాయి. నాంపల్లిలోని గాంధీభవన్ కార్యాలయాన్ని ముట్టడించేందుకు ర్యాలీగా బయలుదేరిన బీజేపీ నేతలను పోలీసులు అడ్డుకున్నారు. దీంతో బీజేపీ నేతలు, పోలీసుల మధ్య తోపులాట చోటు చేసుకుంది. దీంతో స్థానికంగా ఉద్రిక్త వాతావరణం నెలకొంది. మరోవైపు గాంధీ భవన్ వద్ద భారీగా పోలీసులను మోహరించారు. మంగళవారం గాంధీభవన్‌లో జరిగిన పీసీసీ కార్యవర్గ సమావేశంలో సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. హిందూ దేవుళ్లపై వ్యాఖ్యలు చేశారు. దీనిపై బీజేపీ నేతలు బుధవారం స్పందిస్తూ..నిరసన వ్యక్తం చేశారు. సీఎం రేవంత్ రెడ్డి క్షమాపణలు చెప్పే వరకు తాము పోరాటం చేస్తామని ఈ సందర్భంగా వారు స్పష్టం చేశారు. గాంధీ భవన్‌ను ముట్టడించేందుకు వీహెచ్‌పీ, ఆర్ఎస్ఎస్ శ్రేణులు సైతం సమాయత్తమవుతున్నట్లు సమాచారం. గాంధీ భవన్ వద్ద పోలీసులను భారీగా మోహరించారు. ఇక సీఎం రేవంత్ రెడ్డి చేసిన ఈ వ్యాఖ్యల్లో ఎటువంటి తప్పు లేదని కాంగ్రెస్ పార్టీ నేతలు స్పష్టం చేస్తున్నారు. నేతల మధ్య ఏమైనా మనస్పర్థలు ఉంటే వాటిని అధిగమించి.. అందరిని కలుపుకుని పోవాలనే ఉద్దేశ్యంతో సీఎం రేవంత్ రెడ్డి హిందూ దేవుళ్లను ఉదాహరించారని చెప్పారు. అంతేకాని హిందూ దేవుళ్లను కించపరిచే ఉద్దేశ్యం సీఎం రేవంత్ రెడ్డికి ఎట్టి పరిస్థితుల్లో లేదని పార్టీ సీనియర్ నేతలు స్పష్టం చేస్తున్నారు. అదీకాక రేవంత్ రెడ్డి పాలనపై విమర్శించేందుకు బీజేపీ నేతలకు ఏ అంశం దొరకలేదని చెప్పారు. అందుకే సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యలను వారు ఆక్షేపిస్తున్నారని చెప్పారు.


## రబీ యూరియా కోసం రైతుల క్యూ

**వరంగల్, డిసెంబర్ 3:** మళ్లీ యూరియా కోసం రైతులు రోడ్డెక్కారు. రబీకి ఎక్కడ దక్కదో అన్న ఆందోళనతో క్యూ కట్టారు. రబీ సీజన్లోనూ యూరియా కోసం రైతులకు తిప్పలు తప్పడం లేదు. నల్లబెల్లిలోని పీఏసీఎస్ సొసైటీ ఆధ్వర్యంలో యూరియా పంపిణీ చేస్తున్నారనే సమాచారంతో బుధవారం వేకువజామునే రైతులు బారులు తీరారు. వ్యవసాయ శాఖ అధికారులు ప్రైవేట్ ఎరువుల దుకాణాలతో కుమ్మక్కై ఎరువులు అమ్ముతున్నారని రైతులు ఆరోపించారు. కృత్రిమ ఎరువు కొరత సృష్టిస్తున్నారని వారు ఆక్షేపించారు. ఇలా అమ్ముతుండటంతో ప్రైవేట్ దుకాణాలలో కొనుగోలు చేయలేక పోతున్నామని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. వ్యవసాయ శాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని వారు కోరుతున్నారు.

## ఓయూలో పాడైన అన్నం

### విద్యార్థుల అందోళన కనువిప్పు కావాలి

### సిఎం రేవంత్‌పై హరీష్ రావు విమర్శలు



**హైదరాబాద్, డిసెంబర్ 3:** మింగ మెతుకు లేదు.. మీసాలకు సంపంగి నూనె అన్నట్లుగా రేవంత్ పాలన తీరు ఉందని సిద్దిపేట ఎమ్మెల్యే,బీఆర్ఎస్ నేత హరీశ్‌రావు విమర్శించారు. ఓయూ లా కాలేజీ మెస్‌లో పాడైపోయిన అన్నం పెడుతున్నారని విద్యార్థులు రోడ్డుపైకి వచ్చి ఆందోళన చేయడం కాంగ్రెస్ పాలనలో విద్యావ్యవస్థ దుస్థితికి అద్దం పడుతోందని అన్నారు. ఉస్మానియా యూనివర్సిటీకి వేయి కోట్లు ఇస్తానని ప్రగల్భాలు పలికిన ముఖ్యమంత్రి గారు.. కనీసం విద్యార్థులకు ఒక పూట మంచి భోజనం పెట్టలేక పోవడం సిగ్గుచేటు అని హరీశ్‌రావు విమర్శించారు. ప్రభుత్వ బడుల్లో మధ్యాహ్న భోజనంలో గొడ్డుకారం, గురుకులాల్లో పురుగుల అన్నం, ఇప్పుడు యూనివర్సిటీల్లో పాడైపోయిన భోజనం.. ఇదేనా కాంగ్రెస్ రెండేళ్ల పాలనలో సాధించిన ఘనత అని నిలదీశారు. అడుగడుగునా యూనివర్సిటీ పర్యవేక్షణలో ప్రభుత్వ నిర్లక్ష్యం స్పష్టంగా కనిపిస్తున్నదని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విద్యాశాఖ మంత్రిగా పూర్తిగా విఫలమయ్యారని అన్నారు. రేవంత్ రెడ్డి గారూ.. మీ చేతగానితనంతో విద్యార్థుల భవిష్యత్తును, ఆరోగ్యాన్ని ఆగం చేయకండి అని హరీశ్‌రావు హితవుపలికారు. ఇప్పటికైనా ప్రగల్భాలు మాని.. విద్యార్థులకు కడుపునిండా మంచి భోజనం పెట్టండని సూచించారు.

## మెడికల్ కాలేజీలో ర్యాగింగ్

### విద్యార్థుల మధ్య పరస్పరం గొడవ

**సంగారెడ్డి,డిసెంబరు 3:** సంగారెడ్డి గవర్నమెంట్ మెడికల్ కాలేజీలో ర్యాగింగ్ కలకలం రేపింది. ఫస్ట్ ఇయర్ స్టూడెంట్ ని సీనియర్ విద్యార్థులు ర్యాగింగ్ చేశారు. ఎందుకు ర్యాగింగ్ చేస్తున్నారంటూ సీనియర్స్ పై విద్యార్థి సోదరుడు ఆగ్రహం వ్యక్తం చేశాడు. ఆగ్రహంతో శాంతినగర్ లోని విద్యార్థి ఇంటికి వెళ్లి మరి సీనియర్స్ దాడి చేశారు. దీంతో సీనియర్లు, జూనియర్ల మధ్య గొడవ జరిగింది. ఒకరినొకరు కొట్టుకున్నారు. ఈ గ్యాంగ్ వార్ లో ఓ విద్యార్థికి చేయి విరిగగా, మరో ఇద్దరికి గాయాలు అయ్యాయి. అయితే, ఈ గొడవపై పోలీసులకు కాలనీ వాసులు సమాచారం ఇచ్చారు. దీంతో హుటాహుటిన సంఘటన ప్రదేశానికి చేరుకున్న పోలీసులు ఇరు వర్గాలను చెదరగొట్టారు. ఈ ఘర్షణకు కారణమైన వారిని పట్టుకుని సంగారెడ్డి టౌన్ పోలీస్ స్టేషన్ కి తీసుకెళ్లారు. ఇక, సంగారెడ్డి ప్రభుత్వ వైద్య కళాశాలలో ర్యాగింగ్‌ను నిరోధించడానికి కాలేజీ యాజమాన్యం యాంటీ-ర్యాగింగ్ కమిటీని ఏర్పాటు చేసింది. ఈ కమిటీతో పాటు పోలీసులు కూడా ర్యాగింగ్‌కు వ్యతిరేకంగా అవగాహన కల్పించాలని తెలిపారు.

# మహానగరంగా ఇక హైదరాబాద్

- 27 మున్సిపాటలిటీల విలీనం
- మున్సిపల్ రికార్డులను స్వాధీనం
- సిబ్బంది వివరాలు తెలియచేయాలని సూచనలు
- జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్వీ కర్ణన్ ప్రత్యేక ఆదేశాలు జారీ



**హైదరాబాద్, డిసెంబరు3:** గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ లో 27 మున్సిపాలిటీల విలీనం ప్రక్రియ వేగవంతం అయింది. ఇప్పటికే ప్రభుత్వం పంపిన ఆర్డినెన్సుకు గవర్నర్ ఆమోదం తెలిపారు. ప్రత్యేక ఆదేశాలను జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్వీ కర్ణన్ జారీ చేశారు. 27 మున్సిపాలిటీల్లో రికార్డులను స్వాధీనం చేసుకోవాలని డిప్యూటీ మున్సిపల్ కమిషనర్లకు ఆదేశాలు ఇచ్చారు. జోనల్ కమిషనర్ పర్యవేక్షణలో డిప్యూటీ మున్సిపల్ కమిషనర్లు రికార్డ్స్ స్వాధీనం చేసుకోవడంతో పాటు ప్రత్యేకంగా రికార్డ్స్ ప్రొఫార్మ రూపొందించాలని తెలిపారు. ఇక, 27 మున్సిపాలిటీల్లో డిప్యూటీ మున్సిపల్ కమిషనర్, జోనల్ కమిషనర్ల బాధ్యతల జాబితాను జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్వీ కర్ణన్ విడుదల చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. గ్రేటర్ లో విలీనం అయ్యే 27 మున్సిపాలిటీలలో ఉన్న సిబ్బంది వివరాలను తక్షణమే అందించాలని పేర్కొన్నారు. రెగ్యులర్ ఉద్యోగులు, ఔట్ సోర్సింగ్ సిబ్బంది పూర్తి వివరాలు సమర్పించాల్సిందిగా లేఖ రాశారు. జీహెచ్ఎంసీలో మున్సిపాలిటీల ప్రక్రియ వేగవంతం చేసేందుకు అత్యవసరంగా ఈ డేటాను కోరినట్లు కమిషనర్ లేఖలో స్పష్టం చేశారు. ఈ మేరకు కాంగ్రెస్ ప్రభుత్వం బుధవారం ఓ ప్రకటన విడుదల చేసింది. గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ యాక్ట్-1955లో వచ్చిన తాజా ఆర్డినెన్స్‌ల ఆధారంగా విస్తరణకు అనుమతి ఉత్తర్వులు జారీ చేసింది. ఇప్పటి నుంచి మొత్తం తెలంగాణ కోర్ అర్బన్ రీజియన్ జీహెచ్ఎంసీ పరిధిలో భాగం కానుంది. ఈ మేరకు కోర్ అర్బన్ రీజియన్ విస్తరణపై సీఎం రేవంత్‌రెడ్డి సర్కార్ అధికారిక నోటిఫికేషన్ విడుదల చేసింది. జీహెచ్ఎంసీని ఇప్పుడు రాష్ట్రంలోనే అతిపెద్ద అర్బన్ అడ్మినిస్ట్రేటివ్ యూనిట్‌గా మారుస్తూ తెలంగాణ ప్రభుత్వ సీఎస్ రామకృష్ణారావు ఉత్తర్వులు జారీ చేశారు. 27 మున్సిపాలిటీల్లో డిప్యూటీ మున్సిపల్ కమిషనర్, జోనల్ కమిషనర్ల బాధ్యతల జాబితా విడుదల చేస్తూ జీహెచ్ఎంసీ కమిషనర్ కర్ణన్ ఉత్తర్వులు జారీ చేశారు.



## సంపాదకీయం

# ఎన్నికల సంస్కరణలపై చర్చించే దమ్ముందా?

పార్లమెంట్ బృహత్తర బాధ్యతను నిర్వహించాల్సిన సమయం వచ్చింది. సమగ్ర ఎన్నికల సంస్కరణలకు శ్రీకారం చుట్టాలి. దీనిపై పార్లమెంటులో విస్తృతంగా చర్చించాలి. అప్పుడే ఎన్నికల సంస్కరలప చర్చకు అర్థం ఉంటుంది. రాజ్యాంగం గురించి గొప్పగా మాట్లాడుతున్న వారు అప్పుడు రాజ్యాంగ వ్యవస్థ అయిన ఎన్నికల సంఘంపై విమర్శలు చేయకుండా చూడాలి. అలా చేస్తే శిక్షార్హులు అయ్యేలా చేయగలగాలి. సర్‌పై చర్చకు అనుమతించినందున పార్లమెంటులో ఈ అంశాలన్నీ చర్చించాలి. అనేకానేక అంశాలు చర్చ చేయాలి. దేశానికి గుదిబండగా మారిన గవర్నర్ వ్యవస్థ, మండలి వ్యవస్థ, ఒకే వ్యక్తి వరుసగా చట్టసభలకు ఎన్నికవ్వడం, డబుల్ పెన్షన్లు పొందడం వంటివన్నీ ఈ ఎన్నికల సంస్కరణలపై జరిగే చర్చలో భాగం కావాలి. అప్పుడే ప్రభుత్వ చిత్తశుద్ధి కూడా బయట పడుతుంది. అలాగే విపక్షాల నిజాయితీ కూడా ప్రజలకు తెలుస్తుంది. ఎన్నికల సంస్కరణలపై తూతూ మంత్రంగా చర్చించకుండా ఈ అంశాలను చర్చించాలి. విపక్షాల సూచనలనలు పరిగణించాలి. అంతా కలసి సమగ్ర ఎన్నికల విధానం రూపొందించాలి. అలాగే ఇటీవల పదవీ విరమణ చేస్తూ..సుప్రీం ప్రధాన న్యాయమూర్తి బిఆర్ గవాయ్ చేసిన వ్యాఖ్యలను కూడా చర్చించాలి.ఎస్సీల్లో క్రిమిలేయర్ వర్తింప చేయాలన్న సూచనలు సభముందు చర్చించాలి. ఇకపోతే... ఇంతగా టెక్నాలజీ పెరిగినా..దానిని కేంద్ర ఎన్నికల సంఘం వినియోగించుకోవడం లేదేమో అని అనిపిస్తోంది. ఓటర్ల జాబితా మొదలు, ఓటరు నమోదు ప్రక్రియన సులువుగా చేయడం, లేని ఓట్లను తొలగించడం అన్నది సులువుగా జరగాలి. కానీ అలా జరగడం లేదనడానికి సర్ ప్రక్రియపై వస్తున్న ఆరోపణలు రుజువు చేస్తున్నాయి. ఇటీవల ఉడాయ్ 2కోట్ల ఆధార్ కార్డులన నంబర్లను తొలగించింది. ఎక్కడా గందరగోళ రాలేదు. కాన ఓటు వషయంలో మాత్రం గందరగోళం ఏర్పడుతోంది. పక్కాగా ఓటు నమోదు, జాబితా రూపకల్పన, ఓటు అడ్రస్ మార్చుకోవడం అన్నది కంప్యూటర్ ముందు కూర్చుంటే అయిపోవాలి. నకిలీ ఓటు నమోదయితే కఠిన శిక్షలు అమలు కావాలి. మనదేశంలో తప్పులకు కఠిన శిక్షలు లేకపోవడం వల్లనే నేరాలకు ఆస్కారం ఏర్పడుతోంది. ఇప్పటికైనా కేంద్ర ఎన్నికల సంఘం ఈ తరహాలో ఆలోచన చేయాలి. ఓటును ఆధార్‌తో అనుసంధానం చేయడమే గాకుండా పక్కా ఓటరు కార్డు, జాబితాను రూపొందించాలి. సర్ లాంటి ప్రక్రియను ప్రతి ఎన్నికలకు ముందు జరపాలి. దొంగ ఓట్లను, చనిపోయిన వారి ఓట్లను నిరంతరం తొలగించేలా వ్యవస్థను రూపొందించాలి. ఇకపోతే భారత ఎన్నికల సంఘం 12 రాష్ట్రాలు , కేంద్ర పాలిత ప్రాంతాల్లో నిర్వహిస్తున్న ఓటర్ల జాబితాల ప్రత్యేక సమగ్ర సవరణ ఎస్ఐఆర్, దాని అమలు విధానం సర్వత్రా చర్చనీయాంశంగా మారిన నేపథ్యంలో భవిష్యత్‌లో ఇలాంటి వివాదాలు రాకుండా పక్కాగా లక్ష్యాలను నిర్దేశించేలా పార్లమెంట్ చట్టాలను ఆమోదించాలి. కేరళ, తమిళనాడు, పశ్చిమ బెంగాల్‌తోపాటు గుజరాత్‌లో సర్‌పై వివాదాలు రాకుండా చేయగలగాలి. ఇకపోతే బిఎల్‌ఓల మృతి వార్తలను దీనికి ఆపాదిస్తూ అసలు వ్యవస్థ పనిచేయకుండా చేయాలన్న మమతా బెనర్జీ లాంటి వారికి గట్టిగా సమాధానం చెప్పాలి. బీహార్‌లో ప్రారంభమైన ఎస్ఐఆర్ పక్రియ రాజ్యాంగబద్ధతపై సుప్రీంకోర్టు విచారించింది. ఇసి నుంచి వివరాలు తీసుకుంది. అయినా వివాదాలు సృష్టించేందకు విపక్షాలు చేస్తున్న ప్రయత్నాలు సరికాదు. ఇది రాజ్యాంగ విధులను అడ్డుకోవడం తప్ప మరోటి కాదు. ఓటర్లు బూత్ లెవల్ అధికారుల ద్వారా అందజేయ బడిన ఎన్యూమరేషన్ ఫారాలను నింపి, తమ వివరాలను 2002-2005 నాటి ఓటర్ల జాబితాలతో సరిపోల్చాలి. 12 రాష్ట్రాలు మరియు కేంద్రపాలిత ప్రాంతాల్లో ఎక్కువ మంది ఓటర్లకు ఎన్యూమరేషన్ ఫారాలను పంపిణీ చేశామని ఇసిఐ చెబుతున్నది. నిజమైన ఓటర్లు నింపాదిగా ఉండవచ్చు. వచ్చే నెలలో విడుదల కాబోయే ముసాయిదా జాబితాల్లో నమోదుకి అవసరమైన పత్రాలపై కూడా గందరగోళం లేకుండా చూడాలి. ఇంటింటికీ వెళ్లాలని చెప్పిన మార్గదర్శకాలకు అనుగుణంగా క్షేత్రస్తాయిలో బిఎల్‌వోలు పనిచేయాలి. పక్కాగా సమాచారం సేకరించాలి. ప్రతి ఓటరూ పాత రికార్డులు లేదా ఇసిఐ పేర్కొన్న పత్రాల ఆధారంగా తన చెల్లుబాటు నిరూపించాలి. సవరించిన జాబితాల్లో తప్పుడు నమోదు సమస్యలను కూడా పరిశీలించడం ద్వారా ఎక్కడా ఎలాంటి అపోహలకు తావులేకుండా చూసుకోవాల్సిన బాధ్యత ఎన్నికల సంఘానిదే. సార్వత్రిక వయోజన ఓటుహక్కును పరిరక్షించేందుకు, సాంకేతిక ఆధారిత డీ డూప్లికేషన్ తోపాటు, మరింత ఓర్పుతో ఇంటింటికీ వెళ్లి ధృవీకరణ చేసే పద్ధతిని ఇసిఐ ఎంచుకోవాలి. ప్రధానంగా టెక్నాలిజితీ నకిలీ ఓట్లకు చెక్ పెట్టవచ్చు. ఎఐ వినియోగం పెంచుకోవాలి. వయోజనులందరికీ ఓటుహక్కు పరిరక్షణ కంటే మరో ధర్మం ఉండరాదు. ఎన్నో సంవత్సరాలుగా ఓటర్ల జాబితాల్లో ఉన్న పౌరులు తమ అర్హతను నిరూపించుకోవాల్సిన పరిస్థితి రాకుండా చూడాలి. ఖచ్చితమైన నమోదు బాధ్యతను కేంద్ర ఎన్నికల సంఘం పాటించాలి. అంతేగాక గందరగోళానికి దారితీసేలా చర్యలు ఉండరాదు. ఈ క్రమంలో కేంద్రం కూడా చిత్తశుద్ధితో వ్యవహరించాలి. ఓటరు నమోదు అన్నది వ్యవస్థీకృతం కావాలి. పక్కాగా ఓటు నమోదు సాగాలి. ఎన్నికల సంస్కరణలపై చర్చలో ఇలాంటి అంశాలను అన్నింటినీ చర్చించాలి. విపక్షాల సూచనలను కూడా పరిగణలోకి తీసుకోవాలి. దేశం అభివృద్ధి చెందాలంటే పక్కా ఓటు నమోదు వ్యవహారం ఉండాలి. లోటుపాట్లను చర్చించి సమగ్ర విధానంతో ముందుకు సాగేలా సవరణలకు వెనకాడరాదు.




# అడ్డూ అదుపులేని వెండి ధరలు

- వేలల్లో పెరుగుతూ బంగారానికి సవాల్
- రూ.1,84,727 వద్ద ఆల్‌టైమ్ గరిష్ఠానికి చేరిక




**న్యూఢిల్లీ, డిసెంబర్ 3:** వెండిధరలు అదరగొడుతున్నాయి. బంగారంతో నాకేంటి పోటీ అన్నట్లుగా అమాంతంగా పెరుగుతున్నాయి. పెరగడమే తప్ప తగ్గడం లేదు. సరిగ్గా ఏడాది క్రితం వెండి ధర కిలో తొలిసారి లక్ష రూపాయలు దాటితే అంతా అబ్బో అనుకున్నారు. కానీ, ఇప్పుడు అదే వెండి పసిడికి ఏమాత్రం తక్కువ కానంటోంది. పట్టపగ్గాల్లేకుండా దూసుకెళుతోంది. దేశీయంగా కిలో వెండి రూ.1.84 లక్షల వద్ద సరికొత్త రికార్డు గరిష్ఠాలను నమోదు చేసింది. అటు పసిడి సైతం రూ.1.30 లక్షల పైనే పలుకుతోంది. అంతర్జాతీయ మార్కెట్‌లో ధర పెరగడానికి తోడు, రూపాయి విలువ పతనం కావడమూ ఈ లోహాల ధరల పెరుగుదలకు కారణమని అనలిస్టులు విశ్లేషిస్తున్నారు. వెండి అత్యధికంగా రూ.3,126 పెరిగి రూ.1,84,727 వద్ద ఆల్‌టైమ్ గరిష్ఠానికి చేరింది. బుధవారం డాలరుతో రూపాయి మారకం విలువ 90 మార్కు దాటింది. దీంతో దేశీయంగా వీటి ధరలు పెరిగాయి. దీనికితోడు యూఎస్ ఫెడ్ వడ్డీరేట్లు తగ్గిస్తుందన్న అంచనాలు కూడా అంతర్జాతీయ మార్కెట్‌లో ఫ్యూచర్ మార్కెట్‌లో బంగారం, వెండి ధరలు పెరుగుదలకు కారణమని అనలిస్టులు విశ్లేషిస్తున్నారు. అంతర్జాతీయ విపణిలో స్పాట్ గోల్డ్ ఔన్సు 4,204 వద్ద ట్రేడవుతోంది. వెండి ఔన్సు 57.90 డాలర్ల వద్ద కొనసాగుతోంది. మధ్యాహ్నం ఒంటి గంట సమయానికి హైదరాబాద్ బులియన్ మార్కెట్‌లో 10 గ్రాముల స్వచ్ఛమైన పసిడి రూ.1.32 లక్షలు పలుకుతుండగా.. కిలో వెండి రూ.1.83 లక్షలుగా ఉంది. గతంలో దేవుళ్ల బొమ్మలు, పూజా సామగ్రి, సంపన్నుల ఇళ్లల్లో పళ్లాలు, గ్లాసులకు వెండిని దేశీయంగా వినియోగించేవారు. కొవిడ్ తర్వాత పరిస్థితులు మారాయి. పారిశ్రామికంగా వెండి వినియోగం పెరిగింది. సౌర విద్యుత్ రంగం, విద్యుత్ కార్లు, మొబైల్స్ తదితర రంగాల నుంచి దీనికి డిమాండ్ పెరిగింది. దీనికితోడు చిన్న మదుపరులు పెట్టుబడి కోసం వెండిని కొనడం ప్రారంభించారు. ద్రవ్యోల్బణాన్ని తట్టుకునే శక్తి బంగారంతో పాటు వెండికీ ఉందని చెబుతుండటంతో, మదుపరుల్లో ఆసక్తి పెరుగుతోంది. దీంతో ఈటీఎఫ్‌లలో పెట్టుబడులు పెడుతున్నారు.

# లేబర్ కోడ్‌లకు వ్యతిరేకంగా ఎంపీల ఆందోళన




**న్యూఢిల్లీ, డిసెంబర్ 3:** మోడీ ప్రభుత్వం తెచ్చిన నాలుగు లేబర్ కోడ్లకు వ్యతిరేకంగా బుధవారం ప్రతిపక్ష ఎంపీలు పార్లమెంటు ఆవరణలో నిరసన చేపట్టారు. ఈ నిరసనలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, ప్రియాంక గాంధీ, ఇండియా బ్లాక్ ఎంపీలు పాల్గొన్నారు. 'కార్పొరేట్ జంగిల్ రాజ్‌కి నో? కార్మిక న్యాయానికి ఎస్' అని రాసిన బ్యానర్లు పట్టుకుని ప్రతిపక్ష ఎంపీలు నిరసన తెలిపారు. కాగా, పార్లమెంటు సమావేశాల రెండో రోజు కూడా ఎస్ఐఆర్‌పై చర్చించాలని ప్రతిపక్షాలు పట్టుబట్టడంతో.. కేంద్ర ప్రభుత్వం దీనిపై డిసెంబర్ 9న చర్చించేందుకు ఆమోదించింది. డిసెంబర్ 1 నుంచి 19 వరకు పార్లమెంటు శీతాకాల సమావేశాలు జరగనున్నాయి.

# డాలర్ దెబ్బకు విలవిల

### మరింత క్షీణించిన రూపాయి విలువ

### చరిత్రలో తొలిసారి రూ.90 దాటిన డాలర్



**ముంబై, డిసెంబర్ 3:** యుఎస్ డాలర్‌తో పోలిస్తే రూపాయి విలువ కనిష్ట స్థాయికి పడిపోయింది. ఉదయం ట్రేడింగ్‌లో 6 పైసలు తగ్గి చరిత్రలో తొలిసారిగా 90.02కి చేరుకుంది. గ్రీన్‌బ్యాక్‌తో పోలిస్తే 89.96 వద్ద ప్రారంభమైన రూపాయి, రికార్డు స్థాయిలో 90.15కి చేరుకుంది. తరువాత కొంత కోలుకుని 90.02 వద్ద ట్రేడవుతోంది. ఇది దాని మునుపటి ముగింపు కంటే 6 పైసలు తగ్గింది. బ్యాంకులు అధిక స్థాయిలో యుఎస్ డాలర్లను నిరంతరం కొనుగోలు చేయడం, ఎఫ్ఐఐ ఇన్‌ఫ్లోలు కొనసాగడం దీనికి కారణమని చెబుతున్నారు. దేశీయ స్టాక్ మార్కెట్లలో, సెన్సెక్స్ 165.35 పాయింట్లు తగ్గి 84,972.92కు, నిఫ్టీ 77.85 పాయింట్లు తగ్గి 25,954.35కు చేరుకుంది. రూపాయి క్షీణత అకస్మాత్తుగా సంభవించలేదు. ఇది 2025 అంతటా క్రమంగా తగ్గుతూ వచ్చింది. అప్పుడప్పుడు తిరిగి పుంజుకునే సంకేతాలు వచ్చినప్పటికీ కొనసాగలేకపోయింది. 2025 ప్రారంభంలో రూపాయి బలహీనపడటం ప్రారంభమైంది. 2025 జనవరి మధ్య నాటికి, రూ.86.70కి పడిపోయింది. మార్చి 10న 30 పైసలు తగ్గి సుమారు రూ.87.25కి చేరుకుంది. సెప్టెంబర్‌లో ఇది ఆల్‌టైమ్ కనిష్ట స్థాయికి చేరుకుంది. దాదాపు రూ.88.79కి చేరుకుంది. నవంబర్ 21న రూ.89.49కి పడిపోయింది. నవంబర్ చివరిలో ఇది కోలుకునే సంకేతాలను చూపించింది. కొన్ని రోజుల్లో రూపాయి రూ.89.26- రూ.89.28 మధ్య ట్రేడవుతూ నిలిచింది. కానీ దీనిని నిలబెట్టుకోలేకపోయింది. డిసెంబర్ నాటికి ఇది 90 దాటి దిగువకు పడిపోయింది.

# ఢిల్లీ మున్సిపల్ ఉప ఎన్నికల్లో బీజేపీ సత్తా

### 12 స్థానాల్లో 7 గెలుపు.. ఆప్‌కు 3 సీట్లు ● కాంగ్రెస్, ఫార్వర్డ్ బ్లాక్‌కు చెరో సీటు

**న్యూఢిల్లీ, డిసెంబరు 3:** ఢిల్లీ మున్సిపల్ కార్పొరేషన్ ఉప ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ పైచేయి సాధించింది. 12 స్థానాల్లో 7 స్థానాలు గెలుచుకుంది. ఫిబ్రవరి అసెంబ్లీ ఎన్నికల్లో సాధించిన గెలుపును పదిలం చేసుకుంది. దశాబ్దానికి పైగా అధికారంలో కొనసాగి పది నెలల క్రితం అధికారాన్ని కోల్పోయిన ఆమ్ ఆద్మీ పార్టీ 3 సీట్లు గెలుచుకుని రెండో స్థానానికి పరిమితమైంది. కాంగ్రెస్ పార్టీ ఒక సీటును దక్కించుకోగా, మరో సీటును ఆల్ ఇండియా ఫార్వార్డ్ బ్లాక్ గెలుచుకుంది. ఎంసీడీ ఉప ఎన్నికల్లో బీజేపీ ఏడు సీట్లు దక్కించుకున్నప్పటికీ మొత్తం 12 సీట్లలో ఇంతకుముందు 9 సీట్లు బీజేపీవే. ఇప్పుడు కోల్పోయిన రెండు సీట్లలో ఒక సీటు కాంగ్రెస్, మరొకటి ఏఐఎఫ్‌బీ చేజిక్కించుకున్నాయి. 2022లో జరిగిన పూర్తిస్థాయి ఎన్నికల్లో ఆప్ గెలుచుకున్న చాందినీచౌక్‌ను ఇప్పుడు బీజేపీకి చెందిన సుమన్ గుప్తా గెలుచుకోవడం ఆ పార్టీకి సానుకూల పరిణామం. 2022లో గెలుచుకున్న నరైన వార్డును తిరిగి ఆప్ నిలబెట్టుకుంది. బీజేపీ రెండు సీట్లు కోల్పోయినప్పటికీ ఎంసీడీలో ఆ పార్టీ ఆధిపత్యానికి ఢోకా లేదనే చెప్పాలి. మొత్తం 250 సీట్లలో బీజేపీకి ప్రస్తుతం 122 సీట్లు ఉండగా, ఆప్ 102 స్థానాలు కలిగి ఉంది. అసెంబ్లీ ఎన్నికల్లో ఘనవిజయం తర్వాత ఎంసీడీ ఉప ఎన్నికలు రావడంతో ముఖ్యమంత్రి రేఖాగుప్తాకు ఇది పరీక్షగా అందరూ భావించారు. అయితే ఆమె సునాయాసంగా పరీక్షలో నెగ్గారు. ఆప్ ఢిల్లీ యూనిట్ బాధ్యతలు తీసుకున్న సౌరభ్ భరద్వాజ్‌కు కూడా ఇది తొలి ఎన్నికలే అయినప్పటికీ ఆయన కూడా ఎలాంటి సీటు కోల్పోకుండా ఎన్నికలను గ్టటెక్కించారని చెప్పవచ్చు. గ్రేటర్ కైలాశ్, షాలిమార్ బాగ్ బి, అశోక్ విహార్, చాందినీ చౌక్, చాందినీ మహల్, డిచావున్ కలాన్, నరైన, సంగమ్ విహార్ ఏ, దక్షిణ్ పురి, ముండ్కా, వినోద్ నగర్, ద్వారకా బి వార్డుల్లో ఈ ఉప ఎన్నికలు జరిగాయి. వార్డు కౌన్సిలర్లు అసెంబ్లీకి ఎన్నిక కావడంతో 11 వార్డులకు ఖాళీలు ఏర్పడ్డాయి. కాంగ్రెస్ పార్టీ సంగమ్ విహార్-ఏలో మాత్రమే గెలిచింది. ఆ పార్టీ అభ్యర్థి సురేష్ చౌదరికి 12,766 ఓట్లు పోలయ్యాయి. బీజేపీ అభ్యర్థికి 3,628 ఓట్లు వచ్చాయి. చాందినీ మహల్ వార్డును ఎఐఎఫ్‌బీ అభ్యర్థి మహమ్మద్ ఇమ్రాన్ గెలుచుకున్నారు. దక్షిణపురి,ముండ్కా, నరైనా వార్డులను ఆప్ గెలుచుకుంది. తక్కిన ఏడు వార్డుల్లోనే బీజేపీ అభ్యర్థులు విజయకేతనం ఎగురవేశారు.







# 13 మంది కుటుంబ సభ్యులను కాల్చివేత

### హంతకుడికి బహిరంగ మరణం

### బాలుడితో కాల్చి చంపించిన అఫ్ఘాన్ పోలీసులు

**కాబూల్, డిసెంబర్ 3:** తాలిబాన్ పాలిత అఫ్ఘానిస్తాన్‌లోని కోస్ట్ ప్రాంతంలో ఒక సంచలన ఘటన చోటుచేసుకుంది. ఒక హంతకుడికి బహిరంగ శిక్ష అమలు చేయడంలో షాకింగ్ పనిచేశారు ఆఫ్ఘాన్ పోలీసులు. ఒకే ఫ్యామిలీకి చెందిన 13 మందిని దారుణంగా హత్య చేసిన నిందితుడు మంగల్‌ను, 13 ఏళ్ల బాలుడు చేత కాల్చి చంపించారు. శిక్షను స్థానిక స్పోర్ట్స్ స్టేడియంలో 80 వేల మంది ప్రజల ముందు అమలు చేశారు. అఫ్ఘాన్ సుప్రీం కోర్టు ఆదేశాల మేరకు ఈ 'ఖిసాస్' అంటే ప్రతీకార శిక్ష జరిగింది. సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం, మంగల్ 10 నెలల క్రితం అలీ షిర్ టెరెజియో జిల్లాల్లో నివశించే అబ్దుల్ రహ్మాన్.. అతని కుటుంబంలోని 12 మందిని తుపాకీతో కాల్చి చంపాడు.ఈ హత్యలకు అతనికి జీవిత ఖైదు శిక్ష పడింది. శిక్ష అమలు సమయంలో తాలిబాన్ అధికారులు కుటుంబంలో బతికున్న బాలుడు అబ్దుల్ రహ్మాన్ మంగల్‌కు క్షమాభిక్ష పెడతావా అని అడిగారు.. కానీ బాలుడు నిరాకరించడంతో, అతనికి తుపాకీ ఇచ్చి మంగల్‌పై మూడు రౌండ్ల కాల్పులు జరిపించారు. ఈ సందర్భంగా స్టేడియం భిడ్డు 'అల్లాహు అక్బర్' నినాదాలతో దద్ధరిల్లింది. కోస్ట్ పోలీస్ ప్రతినిధి ఈ ఘటనను ధృవీకరించారు. తాలిబాన్ పాలితంలో షరియా చట్టం కింద ఇలాంటి బహిరంగ శిక్షలు పెరుగుతున్నాయి. అయితే, అంతర్జాతీయ సమాజం ఈ శిక్షను 'అమానవీయమైనది, అత్యంత క్రూరమైనది' అని ఖండిస్తోంది.

# ఛత్తీస్‌గడ్‌లో ఎన్‌కౌంటర్

### ఐదుగురు మావోలు..ఒక పోలీస్ మృతి

**బీజాపూర్,డిసెంబర్3:** అడవుల్లో రక్తపుటేరులు పారుతున్నాయి. కేంద్రహోంశాఖ విధించిన గడువు సమీపిస్తున్న కొద్దీ అరణ్యాలు కాల్పుల మోతతో దద్దరిల్లుతున్నాయి. బుధవారం ఉదయం ఛత్తీస్‌గఢ్‌లోని బీజాపూర్‌లో ఎన్‌కౌంటర్ జరిగినట్లు పోలీసులు తెలిపారు. పశ్చిమ బస్తర్ డివిజన్‌లోని అడవిలో భద్రతా సిబ్బందికి, మావోయిస్టులకు మధ్య కాల్పులు జరిగాయని అన్నారు. ఈ ఎన్‌కౌంటర్‌లో ఐదుగురు మావోయిస్టులు, పోలీసుల డిస్టిక్ట్ రిజర్వ్ గార్డ్ (డిఆర్‌జి) మరణించినట్లు తెలిపారు. మరో జవాన్‌కి గాయాలయ్యాయని అన్నారు. ఎన్‌కౌంటర్ ప్రాంతం నుండి మావోయిస్టుల మృతదేహాలను స్వాధీనం చేసుకున్నామని అన్నారు. రాష్ట్రపోలీసుల్లోని రెండు విభాగాలైన డిస్టిక్ట్ రిజర్వ్‌గార్డ్, స్పెషల్ టాస్క్ ఫోర్స్ మరియు సిఆర్‌పిఎఫ్ ఎలైట్ గ్రూప్ కోబ్రా ( కమాండో బెటాలియన్ ఫర్ రిసోల్యూట్ యాక్షన్ ) ఈ ఆపరేషన్‌లో పాల్గొన్నారని ఆ అధికారి తెలిపారు. తాజా ఎన్‌కౌంటర్‌తో ఈ ఏడాది ఇప్పటివరకు 268మంది మావోయిస్టులు మరణించారు.

# కబ్జాకోరులపై కన్నెర్ర!



- ఐలాపూర్ రోడ్‌లో 'నాలా' మూసివేతను తొలగించిన మున్సిపల్ అధికారులు
- 'బఫర్ జోన్'లో నిర్మించిన బేస్‌మెంట్ కూల్చివేత
- తొలుత 'ఎన్ఓసీ'లన్నీ ఉన్నాయని చెప్పిన కమిషనర్?
- అనూహ్యంగా ఈ 'కూల్చివేత'ల వెనుక ఏం జరిగి ఉంటుంది?
- ఇదే విధంగా.. రోడ్డుకు అవతలి వైపు కిలోమీటర్ పొడుగూత ఆక్రమించిన కాలువ పరిస్థితి ఏంటీ?
- ఇక ఐలాపూర్ వైపు వెళ్లే రోడ్ లోనే కొద్దిదూరంలోనే మాయమైన మరో కల్వర్టు?
- దానికి ఎదురుగా నిర్మించిన 'ప్రహరీ' కింద కాలువ ఎటు 'పోయింది'?
- కోరుట్ల మున్సిపల్ అధికారుల 'చిత్తశుద్ధి' ఎంత?

**నేటి సాక్షి, కోరుట్ల (రాధారపు నర్సయ్య):** కోరుట్ల మున్సిపల్ అధికారుల 'చెత్త'శుద్ధి ఎంతుందో.. కనిపిస్తోంది కొంతవరకు.! కానీ.. 'చిత్తశుద్ధి' గురించే ఒక్కోచోట ఒక్కోలా? కనిపిస్తుండడం పలు అనుమానాలకు తావిస్తోంది. వారం, పది రోజులుగా ఐలాపూర్ రోడ్ లో మద్దుల చెరువు మత్తడి కాలువను కొందరు ఎక్కడికక్కడ 'కబ్జా' చేస్తూ.. ఇంకొందరు ఆనవాళ్లే లేకుండా మూసివేస్తూ.. తమ స్థలాల్లో కలిపేసుకుంటూ ప్లాట్లుగా మార్చుకుంటున్నారు. మరికొందరు కాలువలనూ కనుమరుగు చేస్తూ 'బిల్డింగ్'లే కట్టేసుకుంటూ అమ్మేసుకుంటున్నారు. ఈ ప్రక్రియకు 'ఇరిగేషన్ ఏఈ, డీఈలు మొదలుకొని మున్సిపల్ కమిషనర్, టౌన్ ప్లానింగ్, టౌన్ ప్లానింగ్ సెక్షన్, సర్వేయర్‌లతో పాటు ఆ వార్డు కౌన్సిలర్లు కూడా 'తిలా పాపం తలా పిడికెడు' అన్న చందంగా నొక్కేసి 'అనుమతులు' ఇచ్చేస్తుంటారని 'బయట టాకు'! అయితే, ఇందులో 'ఒకరు' దగ్గరుండి 'ఫిర్యాదు' చేయిస్తారు.. మరొకరు 'డీల్' చేస్తారు.! అందరూ 'పంచుకుంటారు'.! ఇందులో 'ట్విస్ట్' ఏంటంటే.. 'డీల్ ఫెయిల్' అయినప్పుడే ఇలాంటి 'కూల్చివేతలు' ఉంటాయటన్నది 'బహిరంగ రహస్యమంటున్నారు. ఒకవేళ ఇదంతా 'అబద్ధమని' ఒక్క నిమిషం అనుకుని, చెరువు మత్తడి వద్ద మొదలైన కాలువ మరో చెరువు వరకు కొనసాగుతుంది. అంత పొడుగూత ఈ కాలువను ఎంతమంది కనుమరుగు చేసి ఉంటారు.? ఎంతమంది 'నాలా' కబ్జా చేసి ఉంటారు? ఇలాగే మిగిలిన.. కనిపిస్తున్న స్థలాల్లో వీరెందుకు 'జేసీబీ'లు పెట్టి కూల్చివేయట్లేదు? కాలువను 'యథాతథంగా' ఉంచడంలేదన్న ఎన్నో 'అనుమానాలకు తావిస్తోంది'?

## కోరుట్లలో చర్చకొచ్చిన 'నాలా' కూల్చివేత!

కోరుట్ల పట్టణంలో అక్రమ నిర్మాణాలు మరియు నీటి కాలువల (నాలాలు) మీద జరుగుతున్న కబ్జాలపై మున్సిపాలిటీ అధికారులు తీవ్ర చర్యలు చేపట్టారు. ఐలాపూర్ రోడ్డు ప్రాంతంలో మొరం వేసి పూర్తిగా మూసివేసిన నాలాను తొలగించి, పాత స్థితికి తీసుకువచ్చారు. అలాగే, బఫర్ జోన్‌లో అనుమతి లేకుండా నిర్మించిన బేస్‌మెంట్‌ను కూడా కూల్చివేశారు. ఈ చర్యలు పట్టణ ప్రజల నుండి వచ్చిన ఫిర్యాదుల ఆధారంగా అధికారులు దగ్గరుండి జేసీబీలతో కూల్చివేశారు. ఈ క్రమంలో మున్సిపల్ కమిషనర్ రవీందర్ మాట్లాడుతూ.. 2019 నూతన మున్సిపల్ చట్టం ప్రకారం అక్రమ కట్టడాలను ఎటువంటి సూచన లేకుండా తొలగించే అధికారం మున్సిపాలిటీకి ఉందని, పట్టణ అభివృద్ధిలో భాగంగా ప్రభుత్వ నిర్దేశాలను తప్పనిసరిగా పాటించాలని ప్రజలను కోరారు.



## అనూహ్యంగా ఈ 'కూల్చివేత'లెందుకు?

వారం, పది రోజుల నుంచి అక్రమ నిర్మాణాలు జరుగుతున్నాయని మున్సిపల్ అధికారులకు పలుసార్లు తెలిపినా.. 'అన్ని రకాల అనుమతులు ఉన్నాయి' అని తొలుత సమాధానం వచ్చింది. అయితే, 3 డిసెంబర్ 2025 బుధవారం ఐలాపూర్ రోడ్డులో హఠాత్తుగా బందోబస్తుతో కట్టడాలు కూల్చివేయబడ్డాయి. ఈ హుటాహుటిన చర్యలు పలు అనుమానాలకు తావిస్తున్నాయి. ఎందుకు ఇప్పుడు? రియల్ ఎస్టేట్ వ్యాపారులు ఎప్పటినుంచో చెరువులు, కుంటలు, కాలువలను కబ్జా చేస్తోంటే.. ఇదే మున్సిపాలిటీ అధికారులు ఎందుకు ఆలస్యం చేస్తున్నట్టని ప్రశ్నిస్తున్నారు.? ఇరిగేషన్, మున్సిపల్ అధికారుల మధ్య ఎన్వోసీలపై వచ్చిన విభేదాలు ఈ 'కూల్చివేత'లకు కారణమై ఉంటుందా? అని పలువురు అనుమానిస్తున్నారు.






## కమిషనర్ ఉందంటారు! ఏఈ లేదంటారు?

కోరుట్ల మున్సిపల్ పరిధిలో నోట్ల కట్టలున్నోడికే 'అభ్యంతరం' లేకుండా పనులు సాఫీగా సాగుతాయన్న మాటలు నిజమవుతున్నాయని స్థానికులు అంటున్నారు. రియల్ ఎస్టేట్ వ్యాపారులు 'మద్దుల చెరువు' మత్తడి నుండి ప్రవహించే నీటి కాలువలపై యథేచ్ఛగా కట్టడాలు నిర్మిస్తున్నారు. ఈ నిర్మాణాలకు నో అబ్జక్షన్‌సర్టిఫికెట్(ఎన్వోసీ) ఉన్నాయని మున్సిపల్ అధికారులు బుకాయిస్తూనే.. ఫిర్యాదులు అందితే స్పందన చూపుతున్నారు. అయితే, ఇరిగేషన్ అసిస్టెంట్ ఇంజినీర్ వెంకటేష్ మాటల్లో.. మద్దుల చెరువు కాలువ మీద లేదా, పక్కన ఎలాంటి నిర్మాణాలకు ఎన్వోసీ ఇవ్వలేదని, ఇవ్వరాదని పేర్కొంటున్నారు. మున్సిపల్ అధికారులకు లేఖ రాసి హెచ్చరించామని, మత్తడి కాలువ డ్రైనేజ్‌కు మాకు సంబంధం లేదని దాటవేశారు. మరోవైపు, మున్సిపల్ కమిషనర్ రవీందర్ మాత్రం ఈ నిర్మాణాలకు పర్మిషన్ ఉందని, ఇరిగేషన్ నుంచి ఎన్వోసీ వచ్చిందని చెప్పారు. ఈ విభేదాలు అధికారుల మధ్య గందరగోళాన్ని సృష్టిస్తున్నాయి. దీంతో స్థానికులు ఇవన్నీ అబద్ధాలు లేదా అంతర్గత ఒప్పందాల్లో భాగాలేనని అనుమానిస్తున్నారు.



## నిజానికి 'చట్టం' ఏం చెబుతోందంటే!?

తెలంగాణ రాష్ట్ర మున్సిపల్ పట్టణ ప్రాంతాల్లో వాల్టా చట్టం (2002) ప్రకారం, చెరువులు, విలేజ్ పాండ్స్, మైనర్ ఇరిగేషన్ ట్యాంక్స్, నాలాలను హెరిటేజ్ బాడీలుగా ప్రకటించి, వాటి ఉద్దేశాన్ని మార్చడానికి అనుమతి లేదు. జీవో 111 (2016) ప్రకారం అర్బన్ డెవలప్‌మెంట్ రెస్ట్రిక్షన్స్ ఉన్నాయి, ఫుల్ ట్యాంక్ లెవెల్ (ఎఫ్‌టీఎల్)లో లేదా బఫర్ జోన్లలో కట్టడాలు నిషేధం.! తెలంగాణ బిల్డింగ్ రూల్స్ (జీవో ఎంఎస్ నెం.168) ప్రకారం, 'బఫర్ జోన్లు' 30-100 మీటర్ల వరకు విస్తరిస్తాయి, మత్తడి ప్రాంతాల్లో చెట్లు నాటడం, డెసిల్టింగ్ తప్పనిసరి. అక్రమ కబ్జాలు వాల్టా సెక్షన్ 35 ప్రకారం ₹50 వేల జరిమానా లేదా 6 నెలల జైలు శిక్షకు దారితీస్తాయి. 2024లో స్థాపించిన హైడ్రా ఏజెన్సీ 166 ఎన్‌క్రోచ్‌మెంట్స్ తొలగించి 43.54 ఎకరాలు పునరుద్ధరించింది. ముఖ్యంగా హైదరాబాద్ మెట్రోపాలిటన్ ప్రాంతంలో. తెలంగాణ హైకోర్ట్ 2024 నవంబర్‌లో హెచ్‌ఎండీఏకు వాటర్ బాడీల స్టేటస్ రిపోర్ట్ డిమాండ్ చేసింది. ఇరిగేషన్ అండ్‌సీఏడీ డిపార్ట్‌మెంట్ ఎఫ్‌టీఎల్ డెమార్కేషన్, మత్తడి మెయింటెనెన్స్‌కు బాధ్యత వహిస్తుంది, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ బిల్డింగ్ పర్మిషన్స్ చెక్ చేస్తుంది. ఈ చట్టాలు అర్బన్ ఫ్లడింగ్‌ను నివారించడానికి, 'సిటీ ఆఫ్ లేక్స్' ఇమేజ్‌ను కాపాడటానికి కీలకం.! ఏది ఏమైనా.. ఇప్పటికైనా ఇరిగేషన్ అధికారులు తమ వద్ద ఉన్న ఒరిజినల్ మ్యాప్.. సర్వే నెంబర్లు.. కొలతల ఆధారంగా కాలువలను ఇదే జేసీబీలతో తవ్వితే.. 'కబ్జా'కు గురైన విలువైన భూమి తిరిగి వస్తుంది కదా! ఇప్పటికే 'సంబంధిత అధికారులెందరో' ఎక్కడికక్కడే సుబ్బరంగా మెక్కేసి ఉంటారు? వీరికంత సీన్ లేదు.. 'ఫిర్యాదు' చేసినపుడు 'అవతలి వాడు-క్యాష్ పార్టీ' వాడైతే 'ఎన్ఓసీ'లుంటాయి.! ఒకవేళ వీరికి ఇన్ టైంలో 'పైకం' ముట్టలేదంటే 'కూల్చివేత'లుంటాయి.! దట్సిట్.!! కోరుట్ల మున్సిపల్ అధికారులా? మజాకా!?





# ఆరోగ్యానికి ఎంతో మేలు చేసే కొర్రలు.. రోజూ తింటున్నారా.. లేదా..?

ఈ ఉరుకుల పరుగుల బిజీ యుగంలో నిన్న మొన్నటి వరకు చాలా మంది జంక్ ఫుడ్‌కు బాగా అలవాటు పడి ఆరోగ్యాన్ని అశ్రద్ధ చేశారు. కానీ ప్రస్తుతం చాలా మందికి ఆరోగ్యం పట్ల ఇప్పుడు శ్రద్ధ పెరుగుతోంది. అందులో భాగంగానే ఆహారం, వ్యాయామం విషయంలో అనేక జాగ్రత్తలు తీసుకుంటున్నారు. పోషకాలు కలిగిన ఆహారాలను రోజూ తినడంతోపాటు వ్యాయామం కూడా చేస్తున్నారు. ఈ క్రమంలోనే చాలా మందికి ఆరోగ్యం పట్ల జాగ్రత్త పెరిగింది. అయితే ఆరోగ్యంగా ఉండడం కోసం చాలా మంది అనేక ఆహారాలను తింటున్నారు కానీ మిల్లెట్లకు అంతగా ప్రాధాన్యాత ఇవ్వడం లేదు. మన పూర్వీకులు ఎక్కువగా వాటినే తినేవారు. కానీ ప్రస్తుతం కేవలం కొంత మంది మాత్రమే మిల్లెట్లను తింటున్నారు. అయితే ఆరోగ్యంగా ఉండాలంటే మిల్లెట్లను కచ్చితంగా రోజువారి ఆహారంలో భాగం చేసుకోవాలని పోషకాహార నిపుణులు సూచిస్తున్నారు. ముఖ్యంగా కొర్రలను రోజూ తినాలని వారు చెబుతున్నారు.

**డయాబెటిస్ ఉన్నవారికి..**

కొర్రలు ప్రపంచ వ్యాప్తంగా అత్యంత పురాతన కాలం నుంచి మానవునికి ఆహారంగా ఉంటున్నాయని నిపుణులు చెబుతున్నారు. ఈ క్రమంలోనే కొర్రలను రోజూ తినడం వల్ల అనేక లాభాలు కలుగుతాయని అంటున్నారు. కొర్రలతో జావ, ఉప్మా, అన్నం, రొట్టె వంటివి తయారు చేసి తినవచ్చు. కొర్రలను రోజూ తినడం వల్ల అన్ని విధాలుగా ఆరోగ్యంగా ఉండవచ్చని చెబుతున్నారు. కొర్రలు షుగర్ ఉన్నవారికి ఎంతో మేలు చేస్తాయి. ఇవి చాలా తక్కువ గ్లైసీమిక్ ఇండెక్స్ విలువను కలిగి ఉంటాయి. పైగా వీటిల్లో ఫైబర్ అధికంగా ఉంటుంది. కనుక వీటిని తింటే రక్తంలో చక్కెర స్థాయిలు నెమ్మదిగా పెరుగుతాయి. దీని వల్ల డయాబెటిస్ నియంత్రణలో ఉంటుంది. ముఖ్యంగా టైప్ 2 డయాబెటిస్ ఉన్నవారికి కొర్రల వల్ల మేలు జరుగుతుంది. వీటిని రోజూ తింటుంటే ఉపయోగం ఉంటుంది. కొర్రలను తినడం వల్ల ఫైబర్ అధికంగా లభిస్తుంది కనుక జీర్ణ వ్యవస్థ సైతం ఆరోగ్యంగా ఉంటుంది. ముఖ్యంగా మలబద్దకం తగ్గుతుంది.

**జీర్ణ వ్యవస్థకు..**

కొర్రలు ప్రీ బయోటిక్ ఆహారంగా పనిచేస్తాయి. కనుక వీటిని తింటుంటే జీర్ణ వ్యవస్థలో మంచి బ్యాక్టీరియా వృద్ధి చెందుతుంది. ఇది జీర్ణ సమస్యలను తగ్గిస్తుంది. కొర్రలను తినడం వల్ల ఫైబర్ అధికంగా లభించి కొలెస్ట్రాల్ స్థాయిలు తగ్గుతాయి. దీని వల్ల గుండె ఆరోగ్యంగా ఉంటుంది. అలాగే శరీరంలో రక్త సరఫరా మెరుగు పడుతుంది. దీంతో బీపీ తగ్గుతుంది. హైబీపీ ఉన్నవారికి ఇవి ఎంతో మేలు చేస్తాయి. వీటిని రోజూ తింటుంటే బీపీని ఎల్లప్పుడూ నియంత్రణలో ఉంచుకోవచ్చు. కొర్రల్లో ఉండే పొటాషియం రక్త నాళాలను సైతం ఆరోగ్యంగా ఉంచుతుంది. వీటిల్లో ఐరన్ అధికంగా ఉంటుంది. కనుక వీటిని రోజూ తింటుంటే రక్తం వృద్ధి చెందుతుంది. రక్తహీనత తగ్గుతుంది. కొర్రల్లో అధికంగా ఉండే మెగ్నిషియం కండరాలను ఆరోగ్యంగా ఉంచుతుంది. దీని వల్ల కండరాల నొప్పులు తగ్గుతాయి. ముఖ్యంగా రాత్రి పూట నిద్రలో కాలి పిక్కలు పట్టుకుపోకుండా ఉంటాయి.

**ఎముకల ఆరోగ్యానికి..**

కొర్రలను తినడం వల్ల ఫాస్ఫరస్ అధిక మొత్తంలో లభిస్తుంది. ఇది ఎముకలను దృఢంగా మార్చి ఆరోగ్యంగా ఉంచుతుంది. అలాగే వీటిల్లో ఉండే కాపర్ శరీరంలో శక్తి స్థాయిలను పెంచుతుంది. దీని వల్ల యాక్టివ్‌గా మారుతారు. ఉత్సాహంగా పనిచేస్తారు. నీరసం, అలసట తగ్గుతాయి. బద్దకం పోతుంది. కొర్రలను తినడం వల్ల యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా లభిస్తాయి. ఇవి శరీరంలోని ఫ్రీ ర్యాడికల్స్‌ను తొలగిస్తాయి. దీని వల్ల ఆక్సీకరణ ఒత్తిడి, వాపులు తగ్గుతాయి. దీంతో గుండె జబ్బులు, క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధులు రాకుండా సురక్షితంగా ఉండవచ్చు. ఇలా కొర్రలను తినడం వల్ల అనేక అద్భుతమైన లాభాలను పొందవచ్చు. కనుక వీటిని రోజూ తినడం మరిచిపోకండి.

# పేదలకు సేవ చేయడమే ఎంఐఎం లక్ష్యం

## ఎంఐఎం కరీంనగర్ అధ్యక్షుడు సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్



34వ డివిజన్‌లో రేషన్ బియ్యం రవాణా కోసం ఉచిత ఆటోల ఏర్పాటు

**నేటి సాక్షి, కరీంనగర్:** పేద ప్రజలకు సేవలు అందించడమే ఎంఐఎం లక్ష్యమని ఎంఐఎం కరీంనగర్ అధ్యక్షుడు సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్ అన్నారు. ప్రభుత్వం అందించే రేషన్ బియ్యం సులభంగా లబ్దిదారులకు చేరాలనే లక్ష్యంతో 34వ డివిజన్ బొమ్మకల్, సలఫీనగర్, విజయనగర్ కాలనీ, హుస్సేనీపుర ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన ఉచిత ఆటోలను బుధవారం జెండా ఊపి ప్రారంభించారు. ఈ ఆటోలను 34వ డివిజన్ అధ్యక్షుడు మహ్మద్ ఖాజా మజారుద్దీన్ సొంత ఖర్చులతో ప్రజల సౌకర్యార్థం ఏర్పాటు చేయడం జరిగిందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో ముకరంపుర ప్రాంతంలో కూడా రేషన్ బియ్యం రవాణా కోసం ఇలాంటి ఉచిత ఆటోలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఖాజా మజారుద్దీన్ ఇలా సొంతంగా ప్రజల కోసం ముందుకు రావడం అభినందనీయమని, డివిజన్ ప్రజలకు ఇలాంటి నాయకుడు ఉండడం అదృష్టమని కొనియాడారు. ఎంఐఎం నాయకులు ఎల్లప్పుడూ ప్రజల్లో ఉండి వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తారని తెలిపారు. ఇదిలా ఉండగా డివిజన్‌లో ఖాజా మజారుద్దీన్ వ్యక్తిగత ఖర్చులతో చేపట్టిన సైడ్ డ్రైనేజీ వాల్ నిర్మాణ పనులను పరిశీలించారు. ప్రజల్లో ఉండి సేవలు అందించడమే ఎంఐఎం పార్టీ ప్రధాన లక్ష్యమని, కుల మతాలకు తేడా లేకుండా ప్రజా సమస్యల పరిష్కారానికి కట్టుబడి పనిచేస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ ఆరిఫ్ అహ్మద్, డివిజన్ అధ్యక్షులు సాజిద్, తాజుద్దీన్, లారీ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి సాజిద్, సుధాకర్, నరేశ్, సుదర్శన్, శ్రీనివాస్, చరణ్, చిన్నా, రజాక్, యాఖూబ్‌తో పాటు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.



# గుండె పోటు బాధితులకు వరం సీపీఆర్..

## అసలు సీపీఆర్ అంటే ఏమిటి.. దీన్ని ఎలా చేయాలి..?



ప్రస్తుతం ప్రపంచ వ్యాప్తంగా హార్ట్ ఎటాక్‌లతో మృతి చెందుతున్న వారి సంఖ్య ఏటా గణనీయంగా పెరుగుతోంది. భారత్‌లో ఈ సంఖ్య మరీ అధికంగా ఉందని గణాంకాలు చెబుతున్నాయి. మన దేశంలో ప్రతి గంటకు గుండె జబ్బులు లేదా హార్ట్ ఎటాక్‌ల కారణంగా సుమారుగా 250 మంది మరణిస్తున్నారని నిపుణులు చెబుతున్నారు. 2007 నుంచి 2013 మధ్య కాలంలో గుండె జబ్బుల మరణాల శాతం 22 ఉండగా, 2021-23 మధ్య కాలంలో అది ఏకంగా 9 శాతం పెరిగి 31కి చేరుకుందని అధ్యయనాలు చెబుతున్నాయి. ఈ క్రమంలోనే ప్రతి ఒక్కరు తమ గుండెను ఆరోగ్యంగా ఉంచుకోవాల్సిన ఆవశ్యకత ఏర్పడిందని వైద్య నిపుణులు అంటున్నారు. అయితే చాలా వరకు గుండె సంబంధ మరణాల్లో హాస్పిటల్‌కు సరైన సమయంలో రాకపోవడం వల్లే సంభవిస్తున్నాయని అంటున్నారు. కనుక సరైన సమయంలో బాధితులను హాస్పిటల్‌లో చేర్పించి చికిత్స అందిస్తే ప్రాణాలను కాపాడుకునే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని చెబుతున్నారు. అయితే ఇందుకు బాధితులకు గుండె పోటు వచ్చిన వెంటనే సీపీఆర్ చేయాల్సి ఉంటుందని సూచిస్తున్నారు.

**సీపీఆర్ అంటే..?**

గుండె పోటు వచ్చిన వారికి వెంటనే సీపీఆర్ చేస్తే వారు జీవించే అవకాశాలు గణనీయంగా పెరుగుతాయని డాక్టర్లు సూచిస్తున్నారు. అయితే చాలా మందికి సీపీఆర్ పై అవగాహన లేదు. అనేక మందికి అసలు సీపీఆర్ అంటేనే తెలియదు. ఈ క్రమంలోనే సీపీఆర్‌పై ప్రజల్లో అవగాహన పెరగాలని వారు అంటున్నారు. సీపీఆర్ అంటే Cardio Pulmonary Resuscitation (CPR) అని పూర్తి అర్థం వస్తుంది. గుండె పోటు వచ్చిన వారికి సీపీఆర్ చేస్తే గుండె కండరాలకు జరిగే నష్టం చాలా వరకు నివారించబడుతుంది. ఈ క్రమంలో వారిని సకాలంలో హాస్పిటల్‌లో చేర్పించి చికిత్స అందిస్తే చాలా వరకు నష్టం నుంచి తప్పించుకోవచ్చు. దీని వల్ల గుండెకు ఎలాంటి హాని జరగదు. దీర్ఘకాలంలోనూ గుండెకు ఎలాంటి ముప్పు వాటిల్లదు. అలాగే బాధితులు ఎక్కువ కాలం పాటు జీవించి ఉండే అవకాశాలు పెరుగుతాయి. అయితే సీపీఆర్ ఎలా చేయాలనే వివరాలను వైద్యులు వెల్లడిస్తున్నారు.



**ఎలా చేయాలి..?**

గుండె పోటు లేదా కార్డియాక్ అరెస్ట్ అయిన వారికి సీపీఆర్ చేయాలి. దీని వల్ల వారి ప్రాణాలను కాపాడుకోవచ్చు. ఇక సీపీఆర్ చేసేందుకు గాను ఈ స్టెప్స్‌ను అనుసరించాల్సి ఉంటుంది. కార్డియాక్ అరెస్ట్ లేదా గుండె పోటు వచ్చిన వారిని ముందుగా నేలపై వెల్లకిలా పడుకోబెట్టాలి. తరువాత ఒక అరచేతిని మరో అరచేతిపై ఉంచి రెండు చేతులతో బాధితుల ఛాతి మధ్యలో 30 సార్లు ప్రెస్ చేస్తూ ఒత్తిడి కలిగించాలి. ఈ ప్రక్రియను సున్నితంగా చేయాలి. తరువాత 2 సార్లు నోటితో శ్వాస ఇవ్వాలి. ఇలా బాధితులకి స్పృహ వచ్చే వరకు చేయాలి. ఇక చిన్నారులకు అయితే ఛాతి మధ్యలో ఒక చేతితో అదిమితే చాలు. అదే శిశువులకు అయితే ఛాతి మధ్యలో రెండు వేళ్లతో అదమాలి. ఇలా బాధితులకు సీపీఆర్ చేయాల్సి ఉంటుంది.

**సీపీఆర్ వల్ల కలిగే లాభం..**

సీపీఆర్ చేయడం వల్ల శరీర భాగాలకు రక్త సరఫరా పునరుద్ధరించబడుతుంది. ఆగిపోయిన గుండె తిరిగి ప్రారంభం అవుతుంది. గుండె ద్వారా రక్తం పంపింగ్ మొదలవుతుంది. దీంతో మెదడుకు కూడా రక్త సరఫరా జరుగుతుంది. దీని వల్ల బాధితులు స్పృహలోకి వస్తారు. ప్రాణాపాయం తప్పుతుంది. తరువాత కొన్ని గంటల్లోగా హాస్పిటల్‌లో చేరినా చాలు, దీంతో ప్రాణాలను రక్షించుకోవచ్చు. ఇలా సీపీఆర్ ప్రక్రియ గుండె పోటు బాధితులకు ఎంతో మేలు చేస్తుంది. ఇక సీపీఆర్ చేయడం వల్ల అలాంటి స్థితిలో ఉన్న చాలా మందిని రక్షించుకోవచ్చు. ఛాతిపై ఒత్తిడి కలిగిస్తూ అదమడంతోపాటు నోట్లో నోరు పెట్టి శ్వాస అందించాలి. ఇలా చేస్తేనే సీపీఆర్ పూర్తి చేసినట్లు అవుతుంది. అలా కాకుండా కేవలం ఛాతిపై ఒత్తిడి కలిగించడం వల్ల ఎలాంటి ఫలితం ఉండదు. కనుక సీపీఆర్ ప్రక్రియను సరైన రీతిలో చేయాల్సి ఉంటుంది. అయితే దీనిపై మరింత సమాచారం తెలుసుకోవాలంటే కింద ఇచ్చిన వీడియోను చూడవచ్చు.



# తిరిగి టీంలోకి వచ్చిన శుభ్‌మన్

## టీ20 సిరీస్‌కు ఇండియా జట్టు ప్రకటన

దక్షిణాఫ్రికాతో జరిగే ఐదు మ్యాచ్‌ల టీ20 సిరీస్‌కు బీసీసీఐ భారత జట్టును ప్రకటించింది. మెడ గాయం కారణంగా దక్షిణాఫ్రికాతో జరిగే వన్డే సిరీస్‌కు దూరమైన వైస్ కెప్టెన్ శుభ్‌మన్ గిల్ తిరిగి జట్టులోకి వచ్చాడు. సూర్యకుమార్ యాదవ్ జట్టుకు కెప్టెన్‌గా వ్యవహరిస్తున్నారు. దక్షిణాఫ్రికా ప్రస్తుతం టీమిండియా వన్డేలు ఆడుతోంది. రెండో వన్డే రాయ్‌పూర్‌లో జరుగుతోంది. మూడో వన్డే ఆరో తేదీ విశాఖలో జరగనుంది. ఈ సిరీస్‌కు రాహుల్ జట్టుకు నాయకత్వం వహిస్తున్నాడు. భారత్, దక్షిణాఫ్రికా మధ్య జరిగే ఐదు మ్యాచ్‌ల టీ20 సిరీస్ డిసెంబర్ 9 నుంచి డిసెంబర్ 19 వరకు జరుగుతుంది. డిసెంబర్ 9 నుంచి ప్రారంభమయ్యే ఐదు మ్యాచ్‌ల టీ20 సిరీస్‌కు బీసీసీఐ 15 మంది సభ్యుల భారత జట్టును ప్రకటించింది. 2025 ఆసియా కప్‌లో ఆడిన జట్టునే సెలక్టర్లు ఎంపిక చేశారు. వరుణ్ చక్రవర్తి, వాషింగ్టన్ సుందర్, అక్షర్ పటేల్, కుల్దీప్ యాదవ్ నలుగురు స్పిన్నర్లు. అదనంగా, 15 మంది సభ్యుల జట్టులో ముగ్గురు ఫాస్ట్ బౌలర్లు ఉన్నారు: జస్ప్రీత్ బుమ్రా, అర్ష్‌దీప్ సింగ్, హర్షిత్ రాణా. బ్యాటింగ్ విభాగంలో కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్, వైస్ కెప్టెన్ శుభ్‌మన్ గిల్, అభిషేక్ శర్మ, తిలక్ వర్మ, హార్దిక్ పాండ్యా, శివమ్ దూబే, జితేష్ శర్మ, సంజూ శాంసన్ ఉన్నారు. జితేష్, శాంసన్ ఇద్దరు వికెట్ కీపర్లు. దక్షిణాఫ్రికాతో జరిగే ఐదు మ్యాచ్‌ల టీ20 సిరీస్‌కు భారత జట్టు - సూర్యకుమార్ యాదవ్ (కెప్టెన్), శుభ్‌మన్ గిల్, అభిషేక్ శర్మ, తిలక్ వర్మ, హార్దిక్ పాండ్యా, శివం దూబే, అక్షర్ పటేల్, జితేష్ శర్మ, సంజు శామ్సన్, జస్‌ప్రీత్ బుమ్రా, వరుణ్ చక్రవర్తి, అర్ష్‌దీప్ సింగ్, కుల్దీప్ యాదవ్, హర్షిత్ రాణా, వాషింగ్టన్ సుందర్ భారత్-దక్షిణాఫ్రికా మధ్య ఐదు మ్యాచ్‌ల టీ20 సిరీస్‌లో తొలి మ్యాచ్ డిసెంబర్ 9న కటక్‌లో జరుగుతుంది. రెండో టీ20 మ్యాచ్ డిసెంబర్ 11న న్యూ చండీగఢ్‌లో, మూడో టీ20 మ్యాచ్ డిసెంబర్ 14న ధర్మశాలలో జరుగుతుంది. నాలుగో టీ20 మ్యాచ్ డిసెంబర్ 17న లక్నోలో, చివరి, ఐదవ టీ20 మ్యాచ్ డిసెంబర్ 19న అహ్మదాబాద్‌లో జరుగుతుంది.



# మోహిత్ శర్మ క్రికెట్‌కు వీడ్కోలు

టీమిండియా వెటరన్ పేసర్ మోహిత్ శర్మ క్రికెట్‌కు వీడ్కోలు పలికాడు. అంతర్జాతీయ క్రికెట్‌తో పాటు అన్ని ఫార్మాట్స్‌కు అధికారికంగా రిటైర్మెంట్ ప్రకటిస్తున్నానని తెలిపాడు. బుధవారం ఇన్‌స్టాగ్రామ్ పోస్ట్ ద్వారా 37 ఏళ్ల మోహిత్ శర్మ తన నిర్ణయాన్ని వెల్లడించాడు.'ఈ రోజు నేను అన్ని ఫార్మాట్లకు వీడ్కోలు పలుకుతున్నాను. హర్యానాకు ప్రాతినిథ్యం వహించడం నుంచి భారత్ జెర్సీ ధరించి ఐపీఎల్ ఆడేవరకు సాగిన నా ప్రయాణం నాకు దక్కిన వరం.'అని మోహిత్ శర్మ పేర్కొన్నాడు. మోహిత్ శర్మ రిటైర్మెంట్‌పై తన చివరి ఐపీఎల్ టీమ్ ఢిల్లీ క్యాపిటల్స్ స్పందించింది. 'మీ బ్యాక్-ఆఫ్-ది-హ్యాండ్ స్లోయర్ బంతులతో డెత్ ఓవర్లలో బౌలింగ్‌ను విప్లవాత్మకం చేశారు. గొప్ప కెరీర్‌కు అభినందనలు, మోహిత్ భాయ్' అని ప్రశంసించింది.అంతర్జాతీయ క్రికెట్‌లో మోహిత్ శర్మ సుదీర్ఘ కాలం ఆడకపోయినప్పటికీ బౌలర్‌గా తనదైన ముద్ర వేసుకున్నాడు. హర్యానాతో దేశవాళీ క్రికెట్ కెరీర్ ప్రారంభించిన మోహిత్ శర్మ.. భారత్‌కు కూడా ప్రాతినిథ్యం వహించాడు. కానీ ఐపీఎల్ 2013లో చెన్నై సూపర్ కింగ్స్ తరఫున మెరుగైన ప్రదర్శన చేయడంతోనే అతనికి గుర్తింపు లభించింది. ముఖ్యంగా డెత్ ఓవర్ల స్పెషలిస్ట్‌గా అతనికి ప్రత్యేక గుర్తింపు ఉంది. భారత్ తరఫున 2013లో జింబాబ్వేతో జరిగిన వన్డే మ్యాచ్‌తో మోహిత్ శర్మ అరంగేట్రం చేశాడు. 2015 వన్డే ప్రపంచకప్ జట్టులో సభ్యుడిగా ఉన్నాడు. భారత్ తరఫున 26 వన్డేలు ఆడి 31 వికెట్లు, 6 టీ20ల్లో 6 వికెట్లు తీసాడు. 2015లోనే మోహిత్ శర్మ అంతర్జాతీయ కెరీర్ ముగిసింది. ఆ తర్వాత అతనికి అవకాశాలు రాలేదు. చివరిసారిగా అతను సౌతాఫ్రికాతో 2015లో వన్డే మ్యాచ్ ఆడాడు. ఐపీఎల్‌లో మోహిత్ శర్మ చెన్నై సూపర్ కింగ్స్ (2013-2015, 2019), పంజాబ్ కింగ్స్ (2016-2018), ఢిల్లీ క్యాపిటల్స్ (2020), గుజరాత్ టైటాన్స్ (2023-2024) తరఫున ఆడాడు. ఐపీఎల్ 2025 సీజన్‌లో ఢిల్లీ క్యాపిటల్స్‌కు ప్రాతినిథ్యం వహించాడు. ఐపీఎల్‌లో మొత్తం 120 మ్యాచ్‌లు ఆడిన మోహిత్.. 134 వికెట్లు పడగొట్టాడు.

# కోహ్లీ, రుతురాజ్ గైక్వాడ్ స్వైరవిహారం



రాయ్‌పూర్‌లో దక్షిణాఫ్రికాతో జరుగుతున్న రెండో వన్డేలో రుతురాజ్‌గైక్వాడ్, విరాట్ కోహ్లీ సెంచరీలతో రెచ్చిపోయారు. మొదట్లో బ్యాటింగ్ చేయడానికి భారత్ బ్యాట్స్‌మెన్ కాస్త ఇబ్బంది పడ్డారు. అదే టైంలో సఫారీలు మాత్రం వైడ్‌ల రూపంలో పరుగులు సమర్పించుకోవడంతో భారత్‌పై ఒత్తిడి పడలేదు. అయితే 62 పరుగుల వద్ద భారత్ రెండు వికెట్లు కోల్పోయింది. అప్పుడు కోహ్లీకి గైక్వాడ్ జత కలిసి స్కోరు బోర్డును పరుగులు పెట్టించారు. ఈ మ్యాచ్‌లో రుతురాజ్ గైక్వాడ్ 77 బంతుల్లో సెంచరీ పూర్తి చేశాడు. 105 పరుగులు వద్ద అవుట్ అయ్యాడు. తర్వాత విరాట్ కోహ్లీ 90 బంతుల్లో సెంచరీ చేశాడు. తర్వాత స్కోరు పెంచే క్రమంలో 102 పరుగులకు అవుట్ అయ్యాడు. తన ఇన్నింగ్స్‌లో 7 ఫోర్‌లు, రెండు సిక్స్‌లు కొట్టాడు. మూడు మ్యాచ్‌ల ద్వైపాక్షిక సిరీస్‌లో భారత్ vs దక్షిణాఫ్రికా మధ్య జరుగుతున్న రెండవ 50 ఓవర్ల మ్యాచ్‌లో ఆడుతూ విరాట్ కోహ్లీ తన 53వ వన్డే సెంచరీని సాధించాడు. ఈ ఇన్నింగ్స్‌తో, అతను చరిత్రలో అత్యధిక వన్డే సెంచరీల రికార్డును తానే బద్దలు కొట్టాడు, 49 సెంచరీలతో రెండో స్థానంలో ఉన్న సచిన్ టెండూల్కర్ కంటే నాలుగు సెంచరీలు ముందంజలో ఉన్నాడు. ఈరోజు కోహ్లీ 90 బంతులు ఎదుర్కొని, రెగ్యులర్ స్ట్రైక్ రొటేషన్, హిట్టింగ్‌తో అద్భుతమైన సెంచరీ సాధించాడు. టాప్ 5లో విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ మాత్రమే యాక్టివ్ ప్లేయర్లు, ఇప్పట్లో విరాట్ నెమ్మదించే సూచనలు కనిపించడం లేదు. అతను తన ఆటను ముగించే సమయానికి ఈ సంఖ్యను మరింత పెంచే అవకాశం ఉన్నట్టు స్పష్టమవుతోంది. మూడో స్థానంలో ఉన్న రోహిత్ కూడా తన సెంచరీల సంఖ్యను ఎంత పెంచినా మూడో స్థానం దాటి వెళ్లే అవకాశాలులేవు. రుతురాజ్ గైక్వాడ్ జాతీయ జట్టు తరఫున తన తొలి సెంచరీని నమోదు చేయడం ద్వారా వ్యక్తిగత మైలురాయిని చేరుకున్నాడు. ఇండియా A తరఫున ఇంతకు ముందు సెంచరీలు చేశాడు, కానీ సీనియర్ జట్టు తరఫున ఇది అతని తొలి సెంచరీ. న్యూ రాయ్‌పూర్‌లోని షహీద్ వీర్ నారాయణ్ సింగ్ ఇంటర్నేషనల్ క్రికెట్ స్టేడియంలో 77 బంతుల్లో 12 ఫోర్లు, 2 సిక్సర్లు బాది ఈ ఘనతను సాధించాడు.ఈ చిరస్మరణీయ సెంచరీ సాధించడంలో, గైక్వాడ్ విరాట్ కోహ్లీతో కలిసి 150 పరుగుల భాగస్వామ్యాన్ని కూడా నెలకొల్పాడు. వీరు ఇద్దరూ కలిసి భారత్‌ను స్థిరమైన రన్‌రేటుతో భారత్ స్కోరు పెంచడంలో కీలక పాత్ర పోషించారు. ఈ పిచ్‌పై విజయం సాధించాలంటే 300 పరుగుల మార్కును దాటాల్సి ఉంటుంది. రాంచీలో జరిగిన తొలి ODI మ్యాచ్‌లో 350 పరుగుల లక్ష్యాన్ని ఇచ్చినా ప్రోటీస్ జట్టుకు గట్టి పోటీనిచ్చింది. ఈరోజు గెలిస్తే భారత్‌కు సిరీస్ విజయం లభిస్తుంది, ఇది ఆస్ట్రేలియాతో జరిగిన 2-1 ODI సిరీస్‌ను కోల్పోయిన తర్వాత, దక్షిణాఫ్రికాతో జరిగిన 2-0 టెస్ట్ సిరీస్‌ను క్లీన్ స్వీప్ చేసిన తర్వాత కూడా వారికి మంచి బూస్ట్‌లా మారుతుంది.

# స్వదేశంలో కోహ్లీ 6,500 వన్డే పరుగులు

దక్షిణాఫ్రికాతో జరుగుతోన్న రెండో వన్డేలో టీమ్‌ఇండియా మాజీ కెప్టెన్ విరాట్ కోహ్లీ మరో ఘనత సాధించాడు. మొన్న రాంఛీలో జరిగిన తొలి వన్డేలో సెంచరీ సాధించిన కోహ్లీ.. ఇప్పుడు రెండో వన్డేలోనూ సెంచరీతో అదరగొట్టాడు. దీంతో వన్డేల్లో అత్యధిక శతకాలు సాధించిన రెండో బ్యాటర్‌గా ఘనత సాధించడం సహా స్వదేశంలో 6,500 వన్డే పరుగులు చేసిన రెండవ బ్యాటర్‌గానూ నిలిచాడు. రాయ్‌పూర్‌లోని షహీద్ వీర్ నారాయణ్ సింగ్ అంతర్జాతీయ స్టేడియంలో దక్షిణాఫ్రికాతో జరిగిన 2వ వన్డేలో కోహ్లీ ఈ మైలురాయిని చేరుకున్నాడు. అయితే కోహ్లీ కంటే ముందు అత్యధిక సెంచరీలు, స్వదేశంలో 6,500 పరుగులు రాబట్టిన బ్యాటర్ల లిస్టులో మాస్టర్ బ్లాస్టర్ సచిన టెండూల్కర్ ముందున్నాడు. ఆ తర్వాత రెండో స్థానంలో విరాట్ కోహ్లీ నిలిచాడు. రాయ్‌పూర్‌లో జరుగుతోన్న వన్డేలో కోహ్లీ తన 40వ పరుగుతో సచిన్ టెండూల్కర్ మైలురాయిని చేరుకున్నాడు. అయితే విరాట్ కోహ్లీ మాత్రం తన 126 మ్యాచ్ (123 ఇన్నింగ్స్)లో స్వదేశంలో జరిగిన వన్డే మ్యాచ్‌ల్లో 6,500 పరుగులు రాబట్టిన ఈ ఘనత సాధించడం గమనార్హం. అయి-ంతే సచిన్ టెండూల్కర్ మాత్రం తాను ఆడిన 164 స్వదేశీ వన్డేల్లో 48.11 సగటుతో 6,976 పరుగులు రాబట్టి ఆ జాబితాలో తొలిస్థానంలో ఉన్నాడు. సచిన్ కేవలం 20 సెంచరీలు, 38 హాఫ్ సెంచరీలు సాధించాడు. మరోవైపు విరాట్ కోహ్లీ ఇప్పటికే 25 సెంచరీలు సాధించి.. స్వదేశీ వన్డేల్లో అత్యధిక సెంచరీలు సాధించిన బ్యాటర్‌గా నిలిచాడు. విరాట్ కోహ్లీ, సచిన టెండూల్కర్ తప్ప మరెవరూ టీమ్‌ఇండియా బ్యాటర్లు స్వదేశంలో జరిగిన వన్డేల్లో 5,500 పరుగులు చేయకపోవడం గమనార్హం. ఆస్ట్రేలియా మాజీ కెప్టెన్ రికీ పాంటింగ్ 5,406 రన్స్ చేసి ఈ జాబితాలో కోహ్లీ కంటే వెనుక స్థానంలో ఉన్నాడు. అదే విధంగా స్వదేశంలో 5,000 కంటే ఎక్కువ పరుగులు చేసిన మరో ఆటగాడిగా జాక్వెస్ కల్లిస్ కూడా ఈ జాబితాలో ఉన్నాడు. క్రికెట్ గణాంకాల ప్రకారం.. స్వదేశంలో వన్డేల్లో విజయవంతమైన రన్-ఛేజింగ్‌లలో కోహ్లీ అత్యధిక పరుగులు సాధించాడు. ఈ విషయంలో అతను 82.12 సగటుతో (11 సెంచరీలు) 2,710 పరుగులు సాధించాడు. సచిన్ 2,308 పరుగులతో కోహ్లీ తర్వాతి స్థానంలో ఉన్నాడు.

# చిక్కుల్లో పేసర్ హర్షిత్ రాణా



టీమిండియా స్టార్ పేసర్ హర్షిత్ రాణా చిక్కుల్లో పడ్డాడు. సౌతాఫ్రికాతో తొలి వన్డేలో అత్యుత్సాహం ప్రదర్శించిన హర్షిత్ రాణాపై అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్(ఐసీసీ) కఠిన చర్యలు తీసుకుంది. ఐసీసీ రూల్స్‌కు విరుద్ధంగా ప్రవర్తించినందుకు గట్టిగా మందలించడంతో పాటు ఓ డీ మెరిట్ పాయింట్ కేటాయించింది. రాంచీ వేదికగా గత ఆదివారం జరిగిన తొలి వన్డేలో హర్షిత్ రాణా ప్రత్యర్థి ఆటగాళ్లను ఔట్ చేసిన తర్వాత అతిగా సంబరాలు చేసుకున్నారు. ముఖ్యంగా డెవాల్డ్ బ్రెవిస్ వికెట్ తీసి పెవిలియన్‌కు వెళ్లిపోవాలంటూ సైగలు చేశాడు.ఈ ఓవరాక్షన్‌పై అంపైర్లు మ్యాచ్ రిఫరీకి ఫిర్యాదు చేయగా విచారణ చేపట్టి చర్యలు తీసుకున్నారు. ఈ నేరాన్ని హర్షిత్ రాణా అంగీకరించడంతో వార్నింగ్‌తో పాటు ఓ డీ మెరిట్ పాయింట్ కేటాయించింది. ఈ మేరకు ఐసీసీ ఓ ప్రకటనను విడుదల చేసింది.'గత 24 నెలల్లో హర్షిత్ రాణాకు ఇది డీమెరిట్ పాయింట్. ఈ కుడిచేతి వాటం పేసర్ తన తప్పిదాన్ని అంగీకరించాడు. మ్యాచ్ రిఫరీ రిచీ రిచర్డ్‌సన్ విధించిన శిక్షకు సమ్మతం తెలిపాడు. హర్షిత్ రాణా ఐసీసీ కోడ్ ఆఫ్ కండక్ట్ ప్లేయర్స్ అండ్ ప్లేయర్ సపోర్ట్ పర్సనల్ నిబంధనల్లోని ఆర్టికల్ 2.5 రూల్‌ను ఉల్లంఘించాడు. ఈ రూల్ ప్రకారం అంతర్జాతీయ మ్యాచ్‌లో బ్యాటర్ ఔటైనప్పుడు రెచ్చగొట్టేలా ప్రవర్తించడం, సైగలు చేయడం చేయవద్దు.'అని ఐసీసీ తమ ప్రకటనలో పేర్కొంది. రెండేళ్ల కాలంలో ఒక ఆటగాడి ఖాతాలో నాలుగు డీమెరిట్ పాయింట్స్ చేరితే ఓ టెస్ట్ మ్యాచ్ లేదా రెండు వన్డేలు, రెండు టీ20లు ఆడకుండా నిషేధం విధిస్తారు. ప్రస్తుతం హర్షిత్ రాణా ఖాతాలో ఒక డీమెరిట్ పాయింట్ చేరింది. మరో రెండేళ్ల కాలంలో మరో మూడు డీమెరిట్ పాయింట్స్ చేరితే హర్షిత్ రాణాపై నిషేధం పడనుంది. ఐపీఎల్‌లో హర్షిత్ రాణా ఫ్లయింగ్ కిస్ సెలెబ్రేషన్స్‌తో ఓ మ్యాచ్ నిషేధం ఎదుర్కొన్నాడు. మూడు సార్లు తన తప్పిదాన్ని రిపీట్ చేయడంతో ఐపీఎల్ నిర్వాకులు అతన్ని ఓ మ్యాచ్ ఆడకుండా నిషేధం విధిస్తూ కఠిన చర్యలు తీసుకున్నారు. అంతర్జాతీయ క్రికెట్‌లోనూ అతనే అదే శైలిని కొనసాగిస్తున్నాడు. రాంచీ వన్డేలో హర్షిత్ రాణా అద్భుతమైన బౌలింగ్‌తో భారత జట్టు విజయంలో కీలక పాత్ర పోషించాడు. 10 ఓవర్లు బౌలింగ్ చేసి 65 పరుగులిచ్చి 3 వికెట్లు పడగొట్టాడు. ఈ మ్యాచ్‌లో భారత్ 17 పరుగుల తేడాతో విజయం సాధించి మూడు వన్డేల సిరీస్‌లో 1-0తో ఆధిక్యంలో నిలిచిన సంగతి తెలిసిందే.



# టీమిండియా టీ20 జెర్సీ ఆవిష్కరణ

అప్‌కమింగ్ ఐసీసీ టీ20 ప్రపంచకప్ 2026లో టీమిండియా ధరించే జెర్సీని మాజీ కెప్టెన్ రోహిత్ శర్మ ఆవిష్కరించాడు. బుధవారం సౌతాఫ్రికాతో రాయ్‌పూర్ వేదికగా జరిగిన రెండో వన్డే విరామ సమయంలో ఈ జెర్సీ ఆవిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఐసీసీ టీ20 ప్రపంచకప్ 2026 బ్రాండ్ అంబాసిడర్‌గా నియమితుడైన రోహిత్.. ముఖ్య అతిథిగా హాజరై భారత జెర్సీని ఆవిష్కరించాడు.రోహిత్ శర్మతో పాటు టీమిండియా టీ20 ప్లేయర్ తిలక్ వర్మ కూడా ఈ కార్యక్రమంలో భాగమయ్యాడు. బీసీసీఐ సెక్రటరీ దేవజిత్ సైకియాతో పాటు టీమిండియా జెర్సీ స్పాన్సర్స్ ప్రతినిధులు పాల్గొన్నారు.ఈ మ్యాచ్‌లో భారత బ్యాటింగ్ ముగియగానే భారీ సైజ్ టీ20 ప్రపంచకప్ జెర్సీని మైదానంలో ప్రదర్శించారు. అనంతరం తిలక్ వర్మతో కలిసి రోహిత్ శర్మ ఈ జెర్సీలను బ్రాడ్‌కాస్టర్స్‌తో పాటు మీడియాకు చూపించాడు. నీలిరంగులో ఉన్న ఈ జెర్సీ.. రెండు వైపులా వైబ్రెంట్ ఆరెంజ్ ప్యానెల్స్ ఉన్నాయి. జెర్సీపై వర్టికల్ బ్లూ స్ట్రైప్స్ ఉన్నాయి. ఈ సందర్భంగా రోహిత్ శర్మ మాట్లాడుతూ.. టీమిండియా రెండో టీ20 ప్రపంచకప్ గెలుచుకునేందుకు 15 ఏళ్ల నిరీక్షించాల్సి వచ్చిందని చెప్పాడు.'ఇది సుదీర్ఘ ప్రయాణం. మేం 2007లో మా తొలి ప్రపంచకప్‌ను గెలిచాం. ఆ తర్వాత మరో ప్రపంచకప్ గెలవడానికి 15 ఏళ్ల కంటే ఎక్కువ కాలం వేచి ఉండాల్సి వచ్చింది. ఎన్నో ఒడిదుడుకులతో ఈ ప్రయాణం సాగింది. కానీ మళ్లీ ట్రోఫీని ఎత్తడం గొప్ప అనుభూతిని ఇచ్చింది. ఇప్పుడు భారత్‌లో ప్రపంచకప్ జరుగుతుండటం ఉత్సాహపరిచే విషయం. భారత జట్టుకు నా మద్దతు శుభాకాంక్షలు ఎప్పుడూ ఉంటాయి. జట్టులోని ప్రతీ ఒక్కరు విజయం కోసం కృషి చేస్తారని భావిస్తున్నా.'అని రోహిత్ శర్మ చెప్పుకొచ్చాడు.

నేటి సాక్షి TGTEL/25/A1737 | NETI SAKSHI
కరీంనగర్ | గురువారం 4 డిసెంబర్ 2025

## ప్రియాంక చోప్రాకు కల్కిలో ఆఫర్?



ప్రపంచవ్యాప్తంగా స్టార్‌డమ్ సంపాదించిన గ్లోబల్ ఐకాన్ ప్రియాంక చోప్రాకు తెలుగు ప్రేక్షకులలోను ప్రత్యేక గుర్తింపు ఉంది. మోడల్‌గా కెరీర్ ప్రారంభించి, ఆ తర్వాత బాలీవుడ్ నుంచి హాలీవుడ్ వరకు తనదైన ముద్ర వేసుకున్న ఆమె మహేష్ బాబు-ఎస్.ఎస్.రాజమౌళి కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న భారీ చిత్రం వారణాసిలో మందాకిని అనే కీలక పాత్రలో కనిపించనున్నారు. మహేష్ బాబు కెరీర్‌లోనే అత్యంత భారీ బడ్జెట్‌తో తెరకెక్కుతున్న ఈ సినిమాకు కీరవాణి సంగీతం అందిస్తున్నారు. ఈవెంట్‌లో ప్రియాంక తన లుక్‌తో ఆకట్టుకుంది. అయితే ఒకవైపు వారణాసి చిత్రం చేస్తున్న ప్రియాంక చోప్రా ఇప్పుడు మరో తెలుగు సినిమాకి సైన్ చేసిందని అంటున్నారు. నాగ్ అశ్విన్ దర్శకత్వంలో తెరకెక్కనున్న కల్కి 2 కోసం ఆమెని సంప్రదించగా దానికి ప్రియాంక గ్రీన్ సిగ్నల్ ఇచ్చిందని అంటున్నారు. కల్కి తొలి పార్ట్‌లో నటించిన దీపికా పదుకొణెళి పలు కారణాల వలన తప్పుకోవడంతో ఆ స్థానంలో ప్రియాంకని తీసుకుంటున్నట్టు టాక్.సీక్వెల్‌లో కమల్ హాసన్ విలన్‌గా కనిపించి తన నటనతో ప్రేక్షకుల మైండ్ బ్లాక్ చేయనున్నాడు. సినిమాపై అంచనాలు భారీగానే ఉన్నాయి. మరి ప్రియాంక ఇందులో నటించనుందని వస్తున్న వార్తలలో నిజం ఎంత ఉందనేది తెలియాల్సి ఉంది. 2000లో మిస్ వరల్డ్‌గా కిరీటాన్ని గెలుచుకున్న ప్రియాంక, తర్వాత హిందీ చిత్రాల్లో వరుస విజయాలు సాధించారు. ఫ్యాషన్ చిత్రంతో జాతీయ ఉత్తమ నటి అవార్డును గెలుచుకుని దేశవ్యాప్తంగా ప్రశంసలు పొందారు. ఆ తర్వాత హాలీవుడ్‌లో క్వాంటికో, బేవాచ్, సిటాడెల్ వంటి ప్రాజెక్టులతో అంతర్జాతీయ స్థాయిలో స్టార్‌డమ్ సంపాదించారు. రామ్ చరణ్‌తో కలిసి ఆమె నటించిన జంజీర్ రీమేక్‌తో టాలీవుడ్ ప్రేక్షకులకు సుపరిచితురాలయ్యారు. ఆ చిత్రం తెలుగులో తుఫాన్‌గా విడుదలైంది.

# వర్కింగ్ అవర్స్‌తో సినిమా నడవదు

**ఔట్‌పుట్ రావాలంటే..సమిష్టిగా పనిచేయాల్సిందే... తాజాగా నటులు రానా, దుల్కర్ సల్మాన్ వ్యాఖ్యలు**



బాలీవుడ్ స్టార్ నటి దీపికా పదుకొణెళి ఇటీవల వర్కింగ్ అవర్స్‌పై చేసిన వ్యాఖ్యలు దేశవ్యాప్తంగా చర్చకు దారి తీశాయి. రోజుకు ఎనిమిది గంటల పని చాలు..అతిగా వర్క్ చేయడం ఆరోగ్యానికి మంచిది కాదు అని ఆమె చెప్పిన మాటలు హాట్ టాపిక్ అయ్యాయి. ఈ వ్యాఖ్యల కారణంగా ఆమెను 'స్పిరిట్', 'కల్కి 2' ప్రాజెక్టుల నుంచి తప్పించేశారని వచ్చిన వార్తలు మరింత వివాదాన్ని రేకెత్తించాయి. జీవితం-పని మధ్య బ్యాలెన్స్ చాలా అవసరం అని దీపిక చెప్పిన మాటలకి పలువురు సెలబ్రిటీలు ఆమెకు మద్దతు తెలిపారు. మనసు, శరీరం ఒత్తిడిలో ఉన్నప్పుడు మంచి అవుట్‌పుట్ సాధ్యం కాదని కూడా ఆమె స్పష్టం చేశారు. అయితే ఈ వివాదంపై నటుడు దగ్గుబాటి రానా తాజాగా స్పందించారు. సినిమా ఇండస్ట్రీ సాధారణ ఉద్యోగం కాదు. నటన ఒక లైఫ్‌స్టైల్. ఎనిమిది గంటలు కూర్చొని అద్భుతమైన అవుట్‌పుట్ ఇచ్చే ఫీల్డ్ ఇది కాదని రానా వెల్లడించారు. ఒక మంచి సీన్ రావాలంటే కెమెరా నుంచి లైటింగ్ వరకు, నటీనటులు నుంచి టెక్నీషియన్ల వరకూ అందరూ సమయం పట్టించుకోకుండా అంకితభావంతో పని చేస్తారని ఆయన అన్నారు. ఇక్కడ 8 గంటల రూల్ ప్రాక్టికల్‌గా చాలా కష్టం అని స్పష్టం చేశారు. నటుడు దుల్కర్ సల్మాన్ కూడా ఈ విషయంపై తన అభిప్రాయం వ్యక్తం చేశారు. వివిధ పరిశ్రమలలో వర్క్ మోడల్ ఒక్కో రకంగా ఉంటుంది. తెలుగులో మహానటి చేస్తున్నప్పుడు కొన్నిసార్లు సాయంత్రం ఆరు గంటలకే షూటింగ్ అయిపోయేది. తమిళంలో పరిస్థితి కొంచెం వేరుగా ఉంటుంది. ఆదివారాలు కూడా సెలవు ఇస్తారు. ఒక రోజు అతిగా పనిచేయడం కంటే, రోజూ కొంచెం అదనంగా పనిచేయడం బెస్ట్ అని దుల్కర్ స్పష్టం చేశారు. ఇండస్ట్రీ ధోరణి, ప్రాజెక్ట్ డిమాండ్స్ మీద వర్కింగ్ అవర్స్ ఆధారపడి ఉంటాయి అని ఆయన స్పష్టం చేశారు. మలయాళంలో షూటింగ్ ప్రారంభించిన తర్వాత ఎప్పుడు పూర్తి చేస్తారో కూడా తెలియదు.. ఇక తమిళంలో ఈ పరిస్థితి పూర్తి భిన్నంగా ఉంటుంది. ఒక రోజు అదనపు షూటింగ్ కంటే.. రోజూ కొన్ని గంటలు అదనంగా పనిచేయడం సులువే కదా' అని తన అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. దీపికా పదుకొణెళి వ్యాఖ్యలపై రానా,దుల్కర్ స్పందించడంతో సినీ పరిశ్రమలో వర్కింగ్ అవర్స్‌పై చర్చ మళ్లీ హాట్ టాపిక్‌గా మారింది.

## సమంతకు నిడుమోరు గృహంలోకి ఆహ్వానం

**ఎమోషనల్ పోస్ట్ పంచుకున్న రాజ్ సోదరి శీతల్**



అగ్ర కథానాయిక సమంత, దర్శకుడు రాజ్ నిడిమోరు జంటకు శుభాకాంక్షలు వెల్లువెత్తుతున్నాయి. ఇక డిసెంబర్ 2న సమంతకు అత్త వారింట్లో గ్రాండ్ వెల్‌కమ్ లభించింది. ఈ మేరకు రాజ్ సోదరి శీతల్ ఈ జంటకు విషెస్ చెబుతూ ఒక ఎమోషనల్ నోట్ పంచుకున్నారు. నిడిమోరు ఫ్యామిలీలోకి సమంతను ఆహ్వానిస్తూ ఎప్పుడూ ఆమెకు అండగా ఉంటానని అన్నారు. ప్రస్తుతం ఈ ఫ్యామిలీ ఫొటోను అభిమానులు షేర్ చేస్తున్నారు. ఆనందంతో మాటలు రావడం లేదు. గొప్ప భక్తుడు ఆర్తితో నిండిన హృదయంతో శివలింగాన్ని ఆలింగనం చేసుకుంటే ఎంత ఆనందంగా ఉంటాడో ఈరోజు నేను అలా ఉన్నాను. ఆనందబాష్పాలతో నా హృదయం ఉప్పొంగుతోంది. నేడు మా కుటుంబం పరిపూర్ణమైంది. సమంత-రాజ్ ఒకరినొకరు అర్థం చేసుకుంటూ ముందుకుసాగుతుండడం చూసి మాకెంతో గర్వంగా ఉంది. ఒకరిపై ఒకరికి గౌరవం, నిజాయతీతో రెండు హృదయాలు ఒకే మార్గాన్ని ఎంచుకున్నప్పుడు వారి జీవితం ప్రశాంతతో నిండిపోతుంది. మేము వీరికి ఎప్పుడూ అండగా ఉంటాము' అని రాసుకొచ్చారు. ఈషా ఫౌండేషన్‌కు ఆమె ధన్యవాదాలు తెలిపారు.



## ఐటమ్ సాంగ్‌లతో పూజ అదుర్స్

**అల్లు అర్జున్-అట్లీ సినిమాలో ఛాన్స్ వచ్చినట్లు ప్రచారం**

తెలుగు సినీ పరిశ్రమలో ఒకప్పుడు టాప్ హీరోలందరి సరసన వరుసగా నటించి తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న పూజా హెగ్డే, గత కొన్నేళ్లుగా ఇబ్బందులు ఎదుర్కొంటుంది. ఆమె నటించిన కొన్ని పెద్ద సినిమాలు ఆశించిన స్థాయిలో ఆడకపోయినా స్టార్ ఇమేజ్ ఏమాత్రం తగ్గలేదు. గ్లామర్, డాన్స్, స్క్రీన్ ప్రెజెన్స్ లాంటి అంశాల్లో పూజాతో సరితూగే వారు లేరని చెప్పాలి. అల్లు అర్జున్, మహేశ్ బాబు, జూనియర్ ఎన్టీఆర్, ప్రభాస్, రామ్ చరణ్ వంటి అగ్రనటులతో నటించటం ఆమె కెరీర్‌కే ప్రత్యేక గుర్తింపునిచ్చింది వరుస ఫ్లాప్‌ల వల్ల లీడ్ రోల్స్ తగ్గినా, పూజా మాత్రం వెనక్కి తగ్గలేదు. హీరోయిన్‌గా కాకపోయినా, స్పెషల్ సాంగ్స్, స్పెషల్ రోల్స్ చేసుకుంటూ తన స్టార్ ప్రెజెన్స్‌ను కొనసాగించాలని నిర్ణయించుకుంది. 'కూలీ' సినిమాలో 'మౌనిక' సాంగ్ విజయంతో పూజా మరోసారి హాట్ టాపిక్‌గా మారింది. ఆమె డాన్స్, లుక్స్, గ్లామర్ ఆ పాటను దక్షిణాది వ్యాప్తంగా వైరల్ చేశాయి. ఈ సాంగ్ హిట్ తర్వాత పూజాకు స్పెషల్ సాంగ్ ఆఫర్లు వరుసగా వస్తున్నాయి. ఇండస్ట్రీ టాక్ ప్రకారం, అల్లు అర్జున్, అట్లీ కాంబినేషన్‌లో రూపొందుతున్న భారీ ప్రాజెక్ట్‌లోని ప్రత్యేక గీతం కోసం పూజా హెగ్డేను ఫైనల్ చేసినట్లు సమాచారం. ఈ సాంగ్ కోసం ఆమెకు రూ.5 కోట్లు పారితోషికం ఆఫర్ చేసినట్లు టాలీవుడ్ సర్కిల్స్‌లో గుసగుసలు వినిపిస్తున్నాయి.. ఒక ఐటెమ్ సాంగ్‌కి ఇది అరుదైన భారీ రేమ్యునరేషన్. ఇది పూజా మార్కెట్ ఇంకా బలంగానే ఉందని మరోసారి నిరూపిస్తోంది. సినిమా అవకాశాలు తగ్గినా, సోషల్ మీడియాలో మాత్రం పూజా హాట్ ఫేవరెట్. 2010లో మిస్ ఇండియా పోటీలో రెండోస్థానం సాధించి గ్లామర్ రంగంలోకి అడుగుపెట్టిన పూజా హెగ్డే 2012లో తమిళం 'ముగమూడి' ద్వారా సినిమాల్లోకి ఎంట్రీ ఇచ్చింది. 2014లో వరుణ్ తేజ్ సరసన 'ముకుంద' తో టాలీవుడ్‌కి పరిచయం కాగా, ఆ తర్వాత 'ఒక లైలా కోసం', బాలీవుడ్‌లో 'మోహెంజో దారో' వంటి సినిమాలతో ప్రయాణం కొనసాగించింది. ప్రస్తుతం ఆమె ప్రధాన పాత్రలకంటే స్పెషల్ సాంగ్‌లపైనే దృష్టి పెడుతుంది. స్పెషల్ సాంగ్‌లతో తన మార్కెట్‌ను తిరిగి పదిలం చేసుకుంటున్న పూజా, త్వరలోనే మళ్లీ స్టార్ హీరోల సరసన హీరోయిన్‌గా కనిపించే అవకాశాలు బలంగా ఉన్నాయని టాక్.

# ఐఎండీబీ పాపులర్ నటులు, దర్శకుల జాబితా

**సైయారా నటులు, దర్శకుడికి తొలిస్థానం**

**తెలుగు నుంచి చోటు దక్కించుకోని తెలుగు స్టార్స్**



సినిమాలకు సంబంధించి రేటింగ్ పరంగా అత్యంత విశ్వసనీయత కలిగిన ఆన్‌లైన్ వేదికగా పేరున్న ఇంటర్నెట్ మూవీ డేటా బేస్ ఐఎండీబీ ప్రతి ఏడాది సినిమాలతో పాటు తారలకు సంబంధించి వివిధ కేటగిరీలలో ప్రేక్షకాదరణ పొందిన జాబితాను ప్రకటిస్తున్నది. తాజాగా ఈ ఏడాది పాపులర్‌గా నిలిచిన తారల జాబితాను విడుదల చేసింది. ఇందులో తెలుగు నుంచి ఒక్కరు కూడా చోటు దక్కించుకోకపోవడం విశేషం. సైయారా సినిమాతో సూపర్ హిట్ అందుకున్న బాలీవుడ్ యువ నటులు ఆహన్ పాండే, అనిత్ పడ్డా.. వరుసగా మొదటి రెండు స్థానాలను కైవసం చేసుకున్నారు. మోహిత్ సూరి దర్శకత్వంలో వచ్చిన ఈ చిత్రం సూపర్ హిట్‌ను అందుకుంది. ఇక కూలీ కామియోతో మెరిసిన ఆమిర్ ఖాన్ ఈ ఏడాది మోస్ట్ పాపులర్ తారల జాబితాలో మూడవ స్థానంలో నిలిచాడు. హోమ్ బౌండ్ సినిమాతో మెప్పించిన ఇషాన్ ఖట్టర్ నాలుగవ స్థానంలో నిలువగా.. బ్యాడ్స్ ఆఫ్ బాలీవుడ్ సినిమాతో అలరించిన నటుడు లక్ష్య ఐదవ స్థానంలో దక్కించుకున్నాడు. రష్మిక మందన్నా ఆరో స్థానంలో నిలువగా.. లోక చిత్రంతో సూపర్ హిట్ అందుకున్న కళ్యాణి ప్రియదర్శన్ ఏడో స్థానం దక్కించుకుంది. ధడక్ సినిమాలో నటనకు గాను తృప్తి డిమ్రి ఎనిమిదో స్థానంలో నిలువగా.. రుక్మిణి వసంత్ 9వ స్థానం, రిషబ్ శెట్టి 10వ స్థానం దక్కించుకున్నారుదర్శకుల జాబితాలో ఐఎండీబీ విడుదల చేసిన డేటా ప్రకారం ఈ ఏడాది మోస్ట్ పాపులర్ దర్శకులు ఎవరు అనేది చూసుకుంటే. సైయారాతో సూపర్ హిట్ అందుకున్న దర్శకుడు మోహిత్ సూరి ఈ ఏడాది మోస్ట్ పాపులర్ దర్శకులలో అగ్ర స్థానంలో నిలిచాడు. బ్యాడ్స్ ఆఫ్ బాలీవుడ్‌తో ఎంట్రీ ఇచ్చిన షారుఖ్ ఖాన్ తనయుడు ఆర్యన్ ఖాన్ ఈ ఏడాది రెండో స్థానంలో నిలిచాడు. కూలీ సినిమాతో మంచి విజయాన్ని అందుకున్న లోకేష్ కనకరాజ్ మూడో స్థానంలో నిలువగా.. నిశాంచీతో హిట్ అందుకున్న అనురాగ్ కశ్యప్ నాలుగో స్థానంలో, ఎల్ 2 ఎంపురాన్ సినిమాతో హిట్ అందుకున్న పృథ్వీరాజ్ సుకుమారన్ ఐదో స్థానంలో నిలిచారు. ఆమిర్ ఖాన్‌తో సితారే జమీన్ పర్ లాంటి సూపర్ హిట్ అందుకున్న దర్శకుడు ఆర్.ఎస్. ప్రసన్న ఆరో స్థానంలో నిలువగా.. మెట్రో ఇన్ డినోతో అనురాగ్ బసు ఏడో స్థానంలో నిలిచాడు. మలయాళం కొత్త లోక సినిమాతో బ్లాక్ బస్టర్ అందుకున్న దర్శకుడు డొమినిక్ అరుణ్ ఎనిమిదో స్థానంలో చోటు దక్కించు కోగా.. ఛావా దర్శకుడు లక్ష్మణ్ ఉటేకర్ 9వ స్థానం, హోమ్ బౌండ్ చిత్రంతో నీరజ్ ఘైవాన్ 10వ స్థానంలో చోటు దక్కించుకున్నాడు.

Printed, Published and Owned by **SHAIK FAREED,** and Printed at Sunday Printing Press, 3-4297, SARASWATHI COMPLEX, SVN COLONY, GUNTUR, ANDHRA PRADESH - 522006. and Published from 6-1-303, SIDDIPET, TELANGANA - 505528, Telangana State. Editor: **SHAIK FAREED.** RNI NO : **TGTEL/25/A1737** Email: netisakshinews@gmail.com. Phone No: **9119949944, 966605221**

# మైనర్లు డ్రైవింగ్ చేస్తే కఠిన చర్యలు తప్పవు

## ట్రాఫిక్ ఎస్సై కృష్ణ చైతన్య



**నేటి సాక్షి,నారాయణపేట, డిసెంబర్ 3 :** నారాయణపేట జిల్లా కేంద్రంలో మైనర్లు వాహనాలు నడుపుతున్న వాహనాలను పట్టుకుని మైనార్లకు కౌన్సిలింగ్ నిర్వహించిన ట్రాఫిక్ ఎస్ఐ కృష్ణ చైతన్య. ఈ సందర్భంగా ట్రాఫిక్ ఎస్సై మాట్లాడుతూ... మైనర్లు వాహనాలు నడపడం వల్ల ప్రమాదాలకు అవకాశం ఎక్కువగా ఉ ంటుందని, చట్టపరంగా ఇది తీవ్రమైన నేరమని తెలిపారు. జిల్లా కేంద్రంలోని ఓల్డ్ బస్టాండ్ వద్ద ట్రాఫిక్ పోలీసులు తనిఖీలు నిర్వహించగా, వాహనాలు నడుపుతున్న అనేకమంది మైనర్లను గుర్తించి, వారికి కేసులు నమోదు చేశారు. అలాగే తల్లిదండ్రులపై కూడా మోటార్ వాహన చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మైనర్లు డ్రైవింగ్ చేస్తే తల్లిదండ్రులే బాధ్యత వహించాలన్నారు. వాహనదారులు హెల్మెట్ ధరించడం, రూల్స్ పాటించడం తప్పనిసరి అని తెలిపారు. మైనర్ల వాహన నడపడం వల్ల రోడ్డు ప్రమాదాలు పెరుగుతున్న నేపథ్యంలో ఎలాంటి రాజీ లేకుండా చర్యలు కొనసాగుతాయని స్పష్టం చేశారు. ప్రమాదం జరిగినప్పుడు ఇన్సూరెన్స్ వర్తించకపోవడం, చట్టపరమైన కేసులు ఎదు-రయ్యే అవకాశం ఎక్కువని ప్రజలకు అవగా హన కల్పించారు. పట్టుబడిన మైనర్లు, వారి తల్లిదండ్రు లకు ట్రాఫిక్ పోలీసుల ఆధ్వర్యంలో కౌన్సిలింగ్ నిర్వహించి, రోడ్డు భద్రతా నిబంధనలు, వాహన నడపడంకు సంబంధించిన చట్టాలు, వాటివల్ల కలిగే ప్రమాదాలపై అవగాహన కల్పించారు. జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ ఆదేశాల మేరకు మైనర్ల డ్రైవింగ్‌పై జీరో టాలరెన్స్‌తో చర్యలు కొనసాగుతాయి. రాబోయే రోజుల్లో కూడా ప్రత్యేక డ్రైవ్‌లు నిర్వహిస్తాం అని ప్రజలు చట్టాలు, భద్రతా నియమాలు తప్పనిసరిగా పాటించడం ద్వారా రోడ్డు ప్రమాదాలు తగ్గుతాయి అని తెలిపారు. ఈ కార్యక్రమంలోతదితరులు ట్రాఫిక్ సిబ్బంది, వాహనదారులు, తదితరులు పాల్గొన్నారు.

# వైసీపీ రాష్ట్ర బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి తనయుడు అకాల మరణం



- వైఎస్ఆర్ సీపీ రాష్ట్ర బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి వెంకటరమణ తనయుడు రోషన్ అకాల మరణం..
- పార్థివ దేహాన్ని సందర్శించి నివాళు లర్పించిన రాష్ట్ర మాజీ మంత్రి పెద్దిరెడ్డి కుటుంబం..

**నేటి సాక్షి పత్రిక పాత్రికేయులు శర్మ, అన్నమయ్య జిల్లా, డిసెంబర్ 03 :** అన్నమయ్య జిల్లా :-: సోమల మండలం నెల్లిమంద సర్పంచ్, వైఎస్ఆర్ సీపీ రాష్ట్ర బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి వెంకటరమణ తనయుడు రోషన్ (38) బుధవారం తెల్లవారి జామున ఇంట్లో గొడవల కారణంగా ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఇతడికి భార్య, కుమారుడు, కుమార్తె ఉన్నారు. సమాచారం తెలుసుకున్న గ్రామ వైసీపీ శ్రేణులు హుటా హుటిన వెంకటరమణ స్వగృహానికి చేరుకొని పార్థివ దేహాన్ని సందర్శించి నివాళులర్పించి కన్నీటి పర్యంతమయ్యారు. తమతో కలిసి తిరుగుతూ గ్రామంలో అందరిని ఆత్మీయంగా పలకరించే రోషన్ ఇకలేరంటూ ఆ అబ్బాయినే తల్చుకుంటూ రోదించారు. గ్రామంలోను విషాదఛాయలు అలముకున్నాయి. గ్రామ-స్తులంతా తరలివచ్చి కుటుంబ సభ్యులను ఓదార్చి అవ్వ తాత, అవ్వ తాత, పెద్దమ్మ, పెద్ద నాన్న అంటూ మన మధ్య తిరిగే యువకుడు అకాల మృతితో గ్రామస్తులు సైతం దుఃఖంలో మునిగారు. బుధవారం రాష్ట్ర మాజీ మంత్రి, పుంగనూరు శాసనసభ్యులు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, వైసీపీ రాష్ట్ర కార్యదర్శి పెద్దిరెడ్డి, వైసీపీ యువ నాయకులు జిల్లా వ్యవసాయ సలహా మండలి సభ్యులు పెద్దిరెడ్డి సుధీర్ రెడ్డి, పెద్దిరెడ్డి వేణుగోపాల్ రెడ్డి తో పాటు పెద్ద ఎత్తున పార్టీ శ్రేణులు నెల్లిమంద గ్రామానికి విచ్చేసి నేరుగా వెంకటరమణ స్వగృహానికి చేరుకుని రోషన్ పార్థివ దేహాన్ని సందర్శించి నివాళు లర్పించి తీవ్ర దుఃఖంలో ఉన్న కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఆయన భార్య కు ధైర్యం చెప్పారు. పిల్లలను అక్కున చేర్చుకొని ఇంత చిన్న వయసులో కన్న తల్లిదండ్రులను, ఇష్టపడి ప్రేమించిన అమ్మాయిని పెళ్లి చేసుకొని ఇద్దరు పిల్లలతో సుఖ సంతోషాలతో ఉంటూ పార్టీకి ఎంతో సేవలు అందించిన రోషన్ ఎందుకు ఇంత కఠిన నిర్ణయం తీసుకున్నాడో అంటూ పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి సైతం కన్నీటి పర్యంతమయ్యారు. కడసారి ఆయన్ని చూసేందుకు సోమల మండలానికి చెందిన వైసీపీ శ్రేణులు, యువకులు, ఆప్తులు, బంధుమిత్రులు, గ్రామస్తులు తండోపతండాలుగా తరలివచ్చి కన్నీటితో వీడ్కోలు పలికారు.

# ప్రశాంతంగా ముగిసిన రెండవ విడత నామినేషన్ల దాఖలు

- జగిత్యాల జిల్లాలో ప్రశాంతంగా ముగిసిన రెండవ విడత నామినేషన్ల దాఖలు
- 7 మండలాల్లో 144 గ్రామాలకు భారీగా 3,868 దరఖాస్తులు
- సర్పంచ్ స్థానాలకు 941, వార్డు సభ్యులకు 2,927 నామినేషన్లు



**నేటి సాక్షి - జగిత్యాల ( రాధారపు నర్సయ్య ) :** జగిత్యాల జిల్లాలో రెండవ విడత పంచాయతీ ఎన్నికల నామినేషన్ల దాఖలు ప్రక్రియ బుధవారం ప్రశాంతంగా ముగిసింది.

## ఊహించినదానికంటే ఎక్కువ..

7 మండలాల్లో 144 గ్రామాల్లో నిర్వహించనున్న ఎన్నికల కోసం సర్పంచ్ స్థానాలకు మొత్తం 941 నామినేషన్లు అందాయి. బీర్పూర్ మండలం నుంచి 85, జగిత్యాల 37, జగిత్యాల రూరల్ 179, కొడిమ్యాల 165, మల్యాల 151, రాయికల్ 205, సారంగాపూర్ నుంచి 119 దరఖాస్తులు అందినట్లు జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి బి. సత్యప్రసాద్ తెలిపారు.

## వార్డు సభ్యులు తక్కువే కాదు..

వార్డు సభ్యుల స్థానాలకు మొత్తం 2,927 నామినేషన్లు వచ్చాయి. బీర్పూర్ మండలంలో 275, జగిత్యాల 117, జగిత్యాల రూరల్ 550, కొడిమ్యాల 509, మల్యాల 526, రాయికల్ 598, సారంగాపూర్ మండలంలో 352 నామినేషన్లు స్వీకరించినట్లు ఆయన స్పష్టం చేశారు. మొ-త్తం ప్రక్రియ ప్రశాంతంగా, ఎలాంటి అంతరాయం లేకుండా ముగిసిందని కలెక్టర్ పేర్కొన్నారు.

# కేంద్ర విద్యా శాఖ మంత్రిని మర్యాదపూర్వకంగా కలిసిన ఎంపీ



- రాయచోటి కేంద్రీయ విద్యాలయాన్ని కార్యనిర్వాహణలోకి తీసుకురావాలని అభ్యర్ధన..

**నేటి సాక్షి పత్రిక పాత్రికేయులు శర్మ, అన్నమయ్య జిల్లా, డిసెంబర్ 03 :** అన్నమయ్య జిల్లా :-: పార్లమెంట్ శీతాకాల సమావేశాల్లో పాల్గొన్న రాజంపేట ఎంపీ పెద్దిరెడ్డి వెంకట మిథున్ రెడ్డి జీరో హావర్ లోని విరామం లో బుధవారం కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ ను మర్యాదపూర్వకంగా కలిసి పుష్ప గుచ్ఛమందించి ప్రస్తుతం ఆంధ్ర రాష్ట్రంలో జరుగుతున్న పరిణామాలను ఆయన దృష్టికి తీసుకెళ్లారు. కూటమి ప్రభుత్వం విద్యార్థులకు సరైన వసతులను సమకూర్చడం లేదని విద్యార్థులకు అవసరమయ్యే ఏ ఒక పథకం ఇంత వరకు ఆచరించలేదని దీంతో బాగా చదువుకోవాల్సిన విద్యార్థులు విద్యను వీడి ఇతర పనులకు వెళ్తున్న పరిస్థితి ఏర్పడిందని మిథున్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. గత ప్రభుత్వ పాలనలో వైయస్ జగన్ మోహన్ రెడ్డి అధికారాన్ని చేపట్టిన ఆరు నెలల్లోనే ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీల్లో భాగంగా విద్యార్థులకు అన్ని పథకాలు అందించారని కానీ కూటమి ప్రభుత్వం అధికారాన్ని చేపట్టి ఎడాదిన్నర పూర్తవుతున్న ఇంతవరకు విద్యార్థులను పట్టించుకోలేదని కేంద్ర విద్యా శాఖ మంత్రి దేవేంద్ర ప్రధాన్ దృష్టికి తీసుకెళ్లారు. ఇక విషయానికొస్తే గత సంవత్సరం మంజూరు చేసిన రాయచోటి కేంద్రీయ విద్యాలయాన్ని కార్యనిర్వాహణలోకి తీసుకురావాలని అభ్యర్థించారు. గత విద్యా సంవత్సరం నుంచే పాఠశాల ప్రారంభం కావాల్సి ఉన్నప్పటికీ పరిపాలన కారణాలవల్ల ప్రారంభం కావాల్సిన పాఠశాల ఆలస్యమైందని ఈ నేపథ్యంలో 2026 - 27 విద్యా సంవత్సరం ప్రారం భానికి పాఠశాల ప్రారంభానికి పూర్తిస్థాయిలో కార్యకలాపాలు నిర్వహించేలా తగు ఏర్పాటు కార్యకలా పాలు నిర్వహించేలా తగు ఏర్పాట్లు చేయాలని దీనిపై ప్రత్యేక చర్యలు తీసుకోవాలని మిథున్ రెడ్డి కేంద్ర విద్యా శాఖ మంత్రి దేవేంద్ర ప్రధాన్ కు విన్నవించారు. రాయచోటి పరిసర ప్రాంత విద్యార్థులకు నాణ్యమైన కేంద్రీయ విద్య రావడానికి ఇది అత్యంత అవసరమైందిగా రాజంపేట ఎంపీ మిథున్ రెడ్డి దేవేంద్ర ప్రధాన్ కు స్పష్టం చేశారు.

# ఏపీ డిప్యూటీ సీఎం పై ఘాటు వ్యాఖ్యలు..

## సావర్కర్‌ను భుజానకెత్తుకుని 'సనాతన ధర్మమంటూ తిరుగుతున్నారని ఎద్దేవా.. నారాయణ



**నేటి సాక్షి పత్రిక పాత్రికేయులు శర్మ, అన్నమయ్య జిల్లా, డిసెంబర్ 03 :** అన్నమయ్య జిల్లా :-: ఏపీ డిప్యూటీ సీఎం పదవికి పవన్ కళ్యాణ్ అనర్హుడని సీపీఐ జాతీయ కంట్రోల్ కమిషన్ చైర్మన్ డాక్టర్ నారాయణ విమర్శించారు. ఆయన్ను మంత్రివర్గం నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు. కోనసీమ జిల్లా పర్యటన సందర్భంగా పవన్ కళ్యాణ్ చేసిన వ్యాఖ్యలు రెండు రాష్ట్రాల మధ్య చిచ్చుపెట్టేలా, ఐక్యతకు భంగం కలిగించేలా ఉన్నాయని ఆయన పేర్కొన్నారు. తెలుగు రాష్ట్రాలు సాంకేతికంగా విడిపోయినప్పటికీ ప్రజలు కలిసే ఉన్నారని నారాయణ తెలిపారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన కుమార్తెను ఏపీలోని భీమవరం ప్రాంతానికి చెందిన వ్యక్తికి ఇచ్చి పెళ్లి చేసిన విషయాన్ని గుర్తుచేశారు. పవన్ కళ్యాణ్ రాజకీయాల్లోకి వచ్చిన తొలి రోజుల్లో తనకు చేగువేరా ఆదర్శమని చెప్పాడని ఇప్పుడు సావర్కర్‌ను భుజాన వేసుకుని సనాతన ధర్మమంటూ తిరుగుతున్నాడని నారాయణ విమర్శించారు. సనాతన ధర్మం కోసం తిరగాలని అనుకుంటే తమకేమీ అభ్యంతరం లేదని కాకపోతే రాజకీయాలను వదిలేసి ఆ పనిచేసుకోవాలని హితవు పలికారు. దిష్టి తగిలింది వంటి మాటలు మాట్లాడే సనాతనవాదికి రాజకీయాల్లో ఉండే అర్హత లేదని నారాయణ వ్యాఖ్యానించారు. పవన్ కళ్యాణ్ రాజకీయాలకు తగడని పేర్కొన్నారు. తక్షణమే పవన్ కళ్యాణ్‌ను మంత్రివర్గం నుంచి బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు..

# మంత్రి సమక్షం లో పలువురు కాంగ్రెస్ పార్టీలో లో చేరిక



**నేటి సాక్షి, నారాయణపేట, డిసెంబర్ 3 :** మంత్రి వాకిటి శ్రీహరి సమక్షం లో మక్తల్ మండలం రుద్ర సముద్రం గ్రామానికి చెందిన పలువరు బీఆర్ఎస్,బిజెపి కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. బుధవారం మంత్రి క్యాంప్ కార్యాలయంలో వారికి కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు వాకిటి శ్రీహరి నియోజకవర్గానికి మంత్రి చేస్తున్న అభివృద్ధిని చూసి తాము కాంగ్రెస్ పార్టీకి ఆకర్షితులమై పార్టీలో చేరామని తెలిపారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపిస్తామని వారు ధీమా వ్యక్తం చేశారు. మంత్రి శ్రీహరి గారు నియోజకవర్గానికి చేస్తున్న అభివృద్ధిలో తాము పాలు పంచుకు ంటామన్నారు.

# బిజెపి పార్టీ సభ్యత్వానికి రామకృష్ణ రాజీనామా....



**నేటి సాక్షి, నారాయణపేట, డిసెంబర్ 3 :** పేట జిల్లాలోని నర్వ మండలంలోని లంకల గ్రామంలో బీసం రామకృష్ణ బుధవారం బిజెపి పార్టీ సభ్యత్వానికి రాజీనామా చేశారు, లోక్ సభ ఎలక్షన్ లో బిజెపి పార్టీ గెలుపు కోసం అహర్నిశలు కష్టపడి తీవ్రంగా కృషి చేసి పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి పనిచేసిన వ్యక్తి , కొందరు ఇతర వ్యక్తులు పార్టీలో చేరి వర్గ విభేదాలు ప్రోత్సహిస్తూ పార్టీ సిద్ధాంతాలను పక్కనపెట్టి, ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్న తీరు నచ్చక కార్యకర్తలకు సముచిత స్థానం కల్పించడంలో విఫలమైన సందర్భంగా బిజెపి పార్టీకి రాజీనామా చేయడం జరిగింది.

# బీజేపీ నుండి బీఆర్ఎస్ లోకి చేరిక



**నేటి సాక్షి - మెట్ పల్లి ( రాధారపు నర్సయ్య ) :** మెట్ పల్లి లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జగిత్యాల జిల్లా బిఆర్ఎస్ అధ్యక్షులు కల్వకుంట్ల విద్యాసాగర్ రావు మరియు కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ ఆధ్వర్యంలో మెట్ పల్లి మండలం కొండ్రికర్ల గ్రామానికి చెందిన మాజీ ఉప సర్పంచ్ ఆకుల శ్రీనివాస్ మరియు బైర హరీష్ బిఆర్ఎస్ లో చేరారు. ఈ కార్యక్రమంలో మారు సాయిరెడ్డి గడ్డం రాజారెడ్డి,మెండే రమేష్,గడ్డం నర్సయ్య గంట మల్లేష్ బద్దం రత్నాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అల్లుకున్న తీగలు.. పొంచి ఉన్న ప్రమాదం

**గుండ్లపహాడ్‌లో కరెంటు తీగల వరకు పెరిగిన పిచ్చి మొక్కల తో పొంచి ఉన్న ప్రమాదం- పట్టించుకోని విద్యుత్ అధికారులు**



**నేటి సాక్షి,నల్లబెల్లి డిసెంబర్ 02 :** గుండ్లపహాడ్ గాంధీనగర్ గోదాములకు వెళ్లే రహదారి మూలలో కరెంటు స్తంభానికి అల్లుకొని పెరిగిన అడవి పిచ్చి మొక్కలు ప్రమాదంగా మారాయి.తీగలను చుట్టుకుంటూ పెరిగిన మొక్కల కారణంగా గ్రామంలో విద్యుత్‌కు తరచూ అంతరాయం కలుగుతోంది. అకస్మాత్తుగా కరెంట్ పోతుండడంతో ఇళ్ల పనులు, విద్యార్థుల చదువు, చిన్న వ్యాపారాలు తీవ్రంగా దెబ్బతింటున్నాయి. పిచ్చి మొక్కలతో అల్లుకొని ఉన్న కరెంటు స్తంభం పిల్లలు తిరిగే ప్రాంతంలో ప్రధాన రహదారిని అనుకొని ఉండడంతో సమీప ఇళ్ల యజమానులు భయాందోళనలు వ్యక్తం చేస్తున్నారు.పలు సార్లు సమాచారమిచ్చినా విద్యుత్ శాఖ అధికారులు పట్టించుకోవడం లేదని గ్రామ-స్తులు ఆరోపిస్తున్నారు.కరెంటు తీగలను అల్లుకున్న ఈ పిచ్చి మొక్కలను వెంటనే తొలగించి, సమస్యను శాశ్వతంగా పరిష్కరించాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# ముఖ్యమంత్రి వ్యాఖ్యలు హిందూ సమాజాన్ని బాధించాయి

**బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సురభి నవీన్ ఆక్షేపణ**



**నేటి సాక్షి - కోరుట్ల ( రాధారపు నర్సయ్య ) :** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హిందూ దేవతలను ఉదహరిస్తూ చేసిన వ్యాఖ్యలు హిందూ సమాజంలో తీవ్ర ఆవేదన రేకెత్తించాయని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు సురభి నవీన్ కుమార్ అన్నారు. ముఖ్యమంత్రి పదవిలో ఉన్న వ్యక్తి ప్రజల మత పరమైన విశ్వాసాలను గౌరవించడం బాధ్యతగా భావించాలనీ, విశ్వాసాలకు సంబం ధించిన అంశాల్లో అలాంటి వ్యాఖ్యలు అనవసరమైన ఉద్రిక్తతకు దారితీసే అవకాశం ఉందని ఆయన పేర్కొన్నారు. వివిధ మతాల ప్రజలు సమానంగా జీవించే తెలంగాణ వంటి రాష్ట్రంలో అధికార నాయకులు మాట్లాడే ప్రతి మాట ప్రజలపై ప్రభావం చూపుతుందని గుర్తు చేశారు.

**బేషరతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్**

హిందూ సమాజాన్ని బాధపెట్టిన ఈ వ్యాఖ్యలను వెంటనే వెనక్కి తీసుకొని ప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేస్తూ, సంయమనంతో వ్యవహరించడం ముఖ్యమని నవీన్ కుమార్ స్పష్టం చేశారు. రాజకీయ విభేదాలు సహజమైనప్పటికీ, దేవతల గురించి మాట్లాడేటప్పుడు గౌరవం, మర్యాద తప్పనిసరి అని చెప్పారు. ముఖ్యమంత్రి చేసిన వ్యాఖ్యల నేపథ్యంలో హిందూ సమాజం వ్యక్తం చేసిన నొప్పిని ప్రభుత్వం సీరియస్‌గా తీసుకోవాలని అభ్యర్థించారు.

# యామపూర్‌లో సర్పంచ్ పదవి ఏకగ్రీవ ఎన్నిక



**నేటి సాక్షి - ఇబ్రహీంపట్నం :** ఇబ్రహీంపట్నం మండలం యామపూర్ గ్రామ సర్పంచ్‌గా కనుక నగేష్ (కాంగ్రెస్ పార్టీ) ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. గ్రామ ప్రజల ఏకగ్రీవ మద్దతుతో నగేష్ ఎన్నిక జరగడం ఆయన అనుచరుల్లో ఉత్సాహాన్ని నింపింది. నామినేషన్ ప్రక్రియ ముగిసే సరికి ఇతర అభ్యర్థులు పోటీ నుండి తప్పుకోడంతో నగేష్ ప్రతిపక్షం లేకుండా సర్పంచ్ పదవిని సాధించారు.

**జువ్వాడి నర్సింగ్ రావును మర్యాదపూర్వకంగా కలిసిన నగేష్**

ఏకగ్రీవంగా ఎన్నికైన తర్వాత నగేష్, కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగ్ రావును మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు అందుకున్నారు. ఈ సందర్భంగా నర్సింగ్ రావు నగేష్‌ను సన్మానించి అభినందనలు తెలిపారు. గ్రామాభివృద్ధికి ప్రాధాన్యం ఇచ్చి ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టాలని సూచించారు. యామపూర్ గ్రామ ప్రజలు చూపిన విశ్వాసానికి నగేష్ కృతజ్ఞతలు తెలుపుతూ..గ్రామ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

# వికలాంగుల ప్రతిభను గౌరవించాలి



**నేటి సాక్షి, నల్లబెల్లి డిసెంబర్ 03 :** వికలాంగుల ఆనందం మన ఆనందంగా భావించే రోజే నిజమైన వికలాంగుల దినోత్సవం.నల్లబెల్లి మండల కేంద్రంలోని గ్రంథాలయం ఆవరణంలో పులి రమేష్ విహెచ్పిఎస్ మండల అధ్యక్షుని అధ్యక్షతన ప్రపంచ వికలాంగుల దినోత్సవం సభ నిర్వహించడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు పరికిరత్నం మాదిగ తెలంగాణ దళిత విద్యావంతుల వేదిక జిల్లా కార్యదర్శి బట్టు సాంబయ్య లు మాట్లాడుతూ ప్రపంచంలో వికలాంగులు అనేవారు శారీరక వికలాంగులు మాత్రమే కాకుండా వారిని సమాజంలో సముచిత స్థానం కల్పించి వివక్షతలేని సమాజం ఉద్భవించుటకు సమాజంలోని ప్రతి పౌరుడు కృషి చేయాలని విజ్ఞానం అనేది ఎవరి సొత్తు కాదని విద్యా ఉద్యోగ ఉపాధి అవకాశాల్లో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రాజ్యాంగంలో పొందుపరిచినటువంటి ఐదు శాతం రిజర్వేషన్ను ప్రభుత్వాలు అందించాలని ఆర్థికంగా సామాజికంగా అన్ని రంగాల్లో వికలాంగులందరినీ సకలాంగులతో సమానంగా ఉపాధి అవకాశాలు కల్పించాలని వికలాంగులు నిరాశ నిస్పృహలకు లోను కాకుండా ఉద్యోగ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని అప్పుడే మహనీయులు భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ కలలుగన్న సమాజం ఉద్భవిస్తుందని వికలాంగుల ఉన్నతమైనటువంటి విద్యలను అభ్యసించి పోటీ ప్రపంచంలో తట్టుకునే శక్తి సామర్థ్యాలను పెంపొందించిన మహనీయుడు అంటూ తెలుపుకొచ్చారు. ఈ కార్యక్రమంలో ఈదునూరి విజయ్ అనుముల మల్లారెడ్డి గుండారపు రమేష్ పరికి సూర్య భూక్య సోములు మామిళ్ల రాజు తదితరులు పాల్గొన్నారు

# తిరుపతి కేంద్రంగా బాలాజీ రైల్వే డివిజన్ ఏర్పాటు చేయండి

- **రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ కు మరోసారి వైసీపీ ఎంపీలు గురుమూర్తి, మేడా రఘునాధ రెడ్డి వినతి**



**నేటి సాక్షి తిరుపతి (బాదూరు బాల) :** తిరుపతి జిల్లాలో రైల్వే సేవల అభివృద్ధికి సంబంధించి కేంద్ర రైల్వే శాఖా మంత్రి అశ్విని వైష్ణవ్‌తో వైసీపీ లోక్‌సభ ఎంపీ మద్దిల గురుమూర్తి, రాజ్యసభ ఎంపీ, రైల్వే స్టాండింగ్ కమిటీ మెంబర్ మేడా రఘునాధ రెడ్డి భేటీ అయ్యారు. ఈ సందర్భంగా పలు కీలక అభ్యర్థనలు చేశారు. తిరుపతి ప్రాంత రైల్వే వ్యవస్థను బలోపేతం చేయడం, ప్రయాణికులకు మెరుగైన సౌకర్యాలు కల్పించడం కోసం వెంటనే చర్యలు తీసుకోవాల్సిన అవసరాన్ని ఆయనకి వివరించారు. ముఖ్యంగా కొన్ని దశాబ్దాలుగా పెండింగ్‌లో ఉన్న బాలాజీ రైల్వే డివిజన్‌ను తిరుపతి కేంద్రంగా ఏర్పాటు చేయాలని మంత్రిని కోరారు. దేశంలోనే తిరుపతి అత్యంత రద్దీ ఉన్న పుణ్యక్షేత్రం అని రైల్వే మంత్రికి వివరించారు. కాగా ప్రస్తుతానికి రైల్వే లైన్లు పలు డివిజన్లలో విభజించబడడంతో పరిపాలనా సమస్యలు, పనుల అనుమతుల కోసం జాప్యం, వెరసి సేవల నాణ్యతలో లోపాలు ఎదురవుతున్నాయని ఆయన దృష్టికి తీసుకెళ్లారు. తిరుపతి రైల్వే స్టేషన్ కూడా రూ.300 కోట్లతో అప్‌గ్రేడేషన్ చేస్తుండడంతో బాలాజీ డివిజన్ ఏర్పాటు అవసరాన్ని మరింత బలపరుస్తుందని ఆయనకి స్పష్టం చేశారు. బాలాజీ డివిజన్ ఏర్పాటు అంశంపై ఎంపీ గురుమూర్తి గతంలో రెండు దఫాలు పార్లమెంటులో ప్రస్తావించిన విషయం విదితమే. అలాగే, ప్రయాణికులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను పరిష్కరించేందుకు తిరుపతి వెస్ట్ రైల్వే స్టేషన్‌లో ఫుట్ ఓవర్ బ్రిడ్జ్ నిర్మాణాన్ని అత్యవసరంగా ఆమోదించాలని ఎంపీ గురుమూర్తి విజ్ఞప్తి చేశారు. వెస్ట్ రైల్వే స్టేషన్‌లో దక్షిణం వైపు దారి మూసివేతతో ఎమ్మార్ పల్లి, పద్మావతి నగర్, ఎస్‌వీ నగర్, ఉల్లిపట్టెడ ప్రాంతాల ప్రజలు, విద్యార్థులు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారని, వారు సురక్షితంగా రాకపోకలు సాగించేందుకు ఈ ఫుట్ ఓవర్ బ్రిడ్జి అత్యంత కీలకమని మంత్రికి వివరించారు. అలాగే నగరి నియోజకవర్గ వైసీపీ సమన్వయకర్త, మాజీ మంత్రి రోజా విజ్ఞప్తి మేరకు పుత్తూరు యార్డ్ కిమీ 111/800%-%900 స్థానిక ధర్మరాజుల గుడి ఎదురుగా రైల్వే ట్రాక్ సమస్యను అధిగమించేందుకు ఫుట్ ఓవర్ బ్రిడ్జి, ర్యాంపు ఏర్పాటు చేయాలని మంత్రిని కోరారు.అదేవిధంగా, ప్రజల డిమాండ్ మేరకు వెందోడు, నాయుడుపేట రైల్వే స్టేషన్లలో పలు ఎక్స్‌ప్రెస్ రైళ్లకు స్టాపేజీలు కల్పించాలని ఎంపీలు ఆయనని కోరారు. నవజీవన్ ఎక్స్‌ప్రెస్, భగత్ కి కోఠి, ఎర్నాకులం ఎక్స్‌ప్రెస్‌లకు నాయుడుపేటలో స్టాపేజీ ఇవ్వడం, అలాగే కృష్ణా ఎక్స్‌ప్రెస్, తిరుపతి%-%పూరీ ఎక్స్‌ప్రెస్, తిరుమల ఎక్స్‌ప్రెస్ తోపాటుగా తిరుపతి, గూడూరు ప్యాసింజరు రైళ్లను పునరుద్ధరణ చేయాలని వారు అభ్యర్థించారు. తిరుపతి పరిసర ప్రాంతాల అభివృద్ధికి అత్యవసరమైన ఈ అంశాలను పరిశీలించి త్వరితగతిన చర్యలు తీసుకోవాలని ఎంపీలు కేంద్ర రైల్వే శాఖా మంత్రి అశ్విని వైష్ణవ్ ని కోరారు.

# ధాన్యం వివరాలు ఎప్పటికప్పుడు ఆన్ లైన్ లో నమోదు చేయాలి



**అదనపు కలెక్టర్ (రెవిన్యూ) బి.ఎస్. లత**

**నేటి సాక్షి - కోరుట్ల ( రాధారపు నర్సయ్య ) :** ధాన్యం కొనుగోలు కేంద్రాలకు వచ్చిన ధాన్యం వేగవంతంగా కొనుగోలు చేయాలని అదనపు కలెక్టర్ బి.ఎస్.లత తెలిపారు.బుధవారం మేడిపల్లి మండల కేంద్రంలోని కాచారం గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రం, మరియు రంగాపూర్ గ్రామం, కోరుట్ల మండల కేంద్రంలో రైస్ మిల్లులను అదనపు కలెక్టర్ (రెవిన్యూ) ఆకస్మికంగా సందర్శించారు.

**వెంటదివెంట రైస్ మిల్లులకు తరలించాలి**

ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ కొనుగోలు కేంద్రం నిర్వాహకులను వివరాలను అడిగి తెలుసుకొని కొనుగోలు చేసిన వరి ధాన్యంను వెంటదివెంటనే రైస్ మిల్లర్లకు తరలించాలని కొనుగోలు నిర్వాహకులతో పేర్కొన్నారు. ధాన్యం నాణ్యతను రెగ్యులర్ గా చెక్ చేయాలని అన్నారు. రైతులు తేమ శాతంను పాటిస్తూ కొనుగోలు నిర్వాహకులకు సహకరించాలన్నారు. కొనుగోలు చేసిన ధాన్యం వివరాలు ఎప్పటికప్పుడు ఆన్ లైన్ లో నమోదు చేయాలని, రైతులకు 48 గంటల్లోగా చెల్లింపులు జరిగేలా చూడాలని అధికారులను ఆదేశించారు. కొనుగోలు కేంద్రల వద్ద రైతులకు అవసరమైన వసతులు కల్పించాలని సూచించారు. గోనె సంచుల కొరత లేకుండా చూడాల్సిన బాధ్యత నిర్వాహకులదేనని తెలిపారు. హమాలీల సమస్య లేకుండా జాగ్రత్త వహించాలని అధికారులకు సూచించారు.

**వచ్చిన ధాన్యాన్ని వెంటనే అన్లోడ్ చేసుకోవాలి**

రైస్ మిల్లుకు వచ్చిన ధాన్యాన్ని వెంటనే దిగుమతి చేసుకోవాలని సెంటర్ నిర్వాహకులతో సమన్వయం చేసుకోవాలని రైస్ మిల్లు యజమానులకు సూచించారు. రికార్డులు పెండింగ్ లో లేకుండా ఎప్పటికప్పుడు అప్ డేట్ చేసుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో కోరుట్ల తహశీల్దార్ కృష్ణ చైతన్య, క్లస్టర్ అధికారులు, సివిల్ సప్లై అధికారులు, సెంటర్ ఇంచార్జులు, సంబంధిత అధికారులు మరియు తదితరులు పాల్గొన్నారు.

# ఆంధ్రాలో అరటి అగ్గిపెట్టె కన్నా చౌకగా లభ్యం..

- **అరటి కిలో ధర కేవలం యాభై పైసలకు పడిపోవడం రైతులకు అవమానకరమే.. హర్ష కుమార్**

**నేటి సాక్షి పత్రిక పాత్రికేయులు శర్మ, అన్నమయ్య జిల్లా, డిసెంబర్ 03 :** అన్నమయ్య జిల్లా :-: అగ్గిపెట్ట కన్నా అరటి చవకగా మారిపోయిందంటూ మాజీ ఎంపీ హర్ష కుమార్ ఆవేదన వ్యక్తం చేశారు. ఆంధ్ర అరటి గురించి పార్లమెంట్‌లో చర్చించాలంటూ కాంగ్రెస్ ఎంపీ, ఏపీ కాంగ్రెస్ వ్యవహారాల ఇంఛార్జ్ మాణికం ఠాగూర్‌కు లేఖ రాశారు. ఆంధ్రప్రదేశ్‌లో అరటి పంటకు కిలో ధర కేవలం యాభై పైసలకు పడిపోవడం రైతులకు తీవ్ర ఆవేదన, ఆగ్రహాన్ని కలిగిస్తోందన్నారు. ఈ పరిస్థితిపై పార్లమెంటు సమావేశాల్లో చర్చ జరగాలని మాజీ ఎంపీ హర్ష కుమార్ కాంగ్రెస్ నేతలకు లేఖ రాశారు. హర్షకుమార్ తన లేఖలో "అగ్గిపెట్ట కన్నా అరటి చవకగా మారడం రైతుల్ని నిరాశలోకి నెట్టేస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. అంతర్జాతీయ మార్కెట్‌లో అరటికి భారీ డిమాండ్, భారీ ధరలున్నా ఏపీలో మాత్రం రైతులను అవమానించేకరంగా యాభై పైసలు మాత్రమే ఇస్తున్నారని అమెరికాలో డాలర్లు సంపాదిస్తుండగా ఆంధ్రప్రదేశ్ లోని రైతులు నష్టాల్లో మునిగిపోతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అయితే, ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ వ్యవహారాల ఇంఛార్జ్ మరియు లోక్‌సభ ఎంపీ మాణికం ఠాగూర్‌కు హర్ష కుమార్ లేఖ రాశారు. అలాగే లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, రాజ్యసభ ప్రతి పక్ష నేత మల్లికార్జున ఖర్గే పార్లమెంటులో ఆంధ్రా అరటి రైతుల సమస్యను తప్పనిసరిగా ప్రస్తావించాలని హర్ష కుమార్ కోరారు. మరో వైపు అరటి పంటను కనీస మద్దతు ధర (MSP) తో ప్రభుత్వమే కొనుగోలు చేయాలని ఆ దిశగా చర్యలు తీసుకోవాలని హర్ష కుమార్ కేంద్రానికి సూచించారు. రైతుల నష్టాలను తగ్గించేందుకు ఎగుమతులకు ప్రత్యేక ప్రోత్సాహమివ్వాలని పంట నిల్వకు అవసరమైన కోల్డ్ స్టోరేజ్‌లను ఏర్పాటు చేయడంలో ప్రభుత్వం ఎందుకు విఫలమైందో కేంద్రం




సమాధానం చెప్పాలని అమలాపురం మాజీ ఎంపీ హర్ష కుమార్ డిమాండ్ చేశారు..

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..
గురువారం
4 డిసెంబర్ 2025


# ఎన్నికల నిర్వహణకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు





- **రాష్ట్ర ఎన్నికల సంఘం కమీషనర్ ఐ. రాణి కుముదిని.**

**నేటి సాక్షి - జగిత్యాల ( రాధారపు నర్సయ్య ) :** పంచాయతీ ఎన్నికల నిర్వహణకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర ఎన్నికల సంఘం కమీషనర్ ఐ. రాణి కుముదిని అన్నారు. పంచాయతీ ఎన్నికల నిర్వహణపై రాష్ట్ర ఎన్నికల సంఘం కమీషనర్ ఐ. రాణి కుముదిని జిల్లా కలెక్టర్, ఎస్పీ లతో బుధవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్, జిల్లా ఎస్పీ అశోక్ కుమార్, ఎన్నికల సాధారణ పరిశీలకులు జి. రమేష్,అడిషనల్ ఎస్పీ శేషాద్రిని రెడ్డి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి. రాజగౌడ్ లతో కలిసి పాల్గొన్నారు.

**పోస్టల్ బ్యాలెట్ ఓటు హక్కు అందేలా చర్యలు**

ఈ సందర్భంగా రాష్ట్ర ఎన్నికల సంఘం కమీషనర్ రాణి కుముదిని మాట్లాడుతూ..ఎన్నికల విధులు నిర్వహించే సిబ్బందికి పోస్టల్ బ్యాలెట్ ఓటు హక్కు అందేలా రిటర్నింగ్ అధికారి చర్యలు తీసుకోవాలని అన్నారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలులో ఉన్న గ్రామీణ ప్రాంతాలలో ఎటువంటి ప్రలోభాలు జరగకుండా నిరంతర పర్యవేక్షణ ఉండాలని అన్నారు.నామినేషన్ల గడువు ముగిసిన తర్వాత పోటీ చేసే అభ్యర్థుల గుర్తుల కేటాయింపు, బ్యాలెట్ పేపర్ల పై ముద్రణ నిబంధనల ప్రకారం జరిగేలా చూడాలని అన్నారు. సింగిల్ నామినేషన్ వచ్చిన గ్రామాలు ఉంటే అండర్ టేకింగ్ తీసుకోవాలని, సర్పంచ్ పదవుల వేలం ప్రక్రియ ఎక్కడ జరగకుండా చర్యలు చేపట్టాలని అన్నారు.ఓటర్ స్లిప్పుల పంపిణీకి షెడ్యూలు తయారు చేయాలని, ఓటు ప్రాముఖ్యత పై అవగాహన కల్పించేందుకు స్వీప్ కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు.

**సింగిల్ నామినేషన్ పత్రాలు లేవు.! : కలెక్టర్**

జగిత్యాల జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ మాట్లాడుతూ.. జిల్లాలో మొదటి, రెండు విడతలలో ఎక్కడ కూడా సింగిల్ నామినేషన్ మాత్రమే దాఖలైన స్థానాలు లేవని జిల్లా కలెక్టర్ తెలిపారు.బ్యాలెట్ బాక్సులు, బ్యాలెట్ పత్రాలు అవసరమైన మీద అందుబాటులో ఉన్నాయని తెలిపారు. డిసెంబర్ 6న పోలింగ్ సిబ్బంది శిక్షణ, పోస్టల్ బ్యాలెట్ సౌకర్యం కల్పిస్తున్నామని అన్నారు.

**క్రిటికల్ పోలింగ్ కేంద్రాలపై దృష్టి పెట్టాం : ఎస్పీ**

అనంతరం జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ మాట్లాడుతూ.. క్రిటికల్ పోలింగ్ కేంద్రాల పై ప్రత్యేక శ్రద్ధ పెట్టడం జరిగిందని అన్నారు. జిల్లాలో అంతర్ జిల్లాల చెక్ పోస్ట్ ఏర్పాటు చేశామని అన్నారు. ప్రశాంత వాతావరణంలో ఎన్నికల నిర్వహణకు అవసరమైన అన్ని చర్యలు చేపడుతున్నామని అన్నారు.ఈ సమావేశంలో డిపివోహారఘువరన్, జిల్లా నోడల్ అధికారులు మదన్మోహన్, రేవంత్, జిల్లా ఎన్నికల విభాగం, సంబంధిత అధికారులు మరియు తదితరులు పాల్గొన్నారు.

# అపోలోను సందర్శించిన యూకే ప్రొఫెసర్ల బృందం

- **అపోలో-లీసెస్టర్ యూనివర్శిటీల మధ్య బలమైన అకడమిక్ సహకారం**
- **గ్లోబల్ అకడమిక్ భాగస్వామ్యానికి కీలక నిర్ణయాలు**




**నేటి సాక్షి తిరుపతి (బాదూరు బాల) చిత్తూరు, డిసెంబర్ 03:** యూనివర్శిటీ ఆఫ్ లీసెస్టర్ (యుకే) ప్రతినిధి బృందం తమ రెండు రోజుల అకడమిక్ పర్యటనలో భాగంగా బుధవారం ది అపోలో యూనివర్శిటీకి చేరుకుంది. స్కూల్ ఆఫ్ కంప్యూటింగ్ అండ్ మాథమెటికల్ సైన్సెస్ హెడ్ ప్రొఫెసర్ లీనా సోదా, కంప్యూటర్ సైన్స్ అసోసియేట్ ప్రొఫెసర్ డా. రాయ్ క్రోల్ నేతృత్వంలోని ఈ బృందం యుకేలో విద్యావకాశాలు, గ్లోబల్ కెరీర్ నిర్మాణానికి అవసరమైన నైపుణ్యాలు, లీసెస్టర్ యూనివర్శిటీలోని విద్యా ప్రాధాన్యతలను అపోలో విద్యార్థులకు వివరించారు. క్యాంపస్ పరిచయంతో లీసెస్టర్ బృందం పర్యటన ప్రారంభమైంది. అనంతరం జరిగిన సమావేశంలో అపోలో యూనివర్శిటీ వైస్%-%చాన్సలర్ డా. హెచ్. వినోద్ భట్ మాట్లాడుతూ, అంతర్జాతీయ విద్యా మార్పిడి, మెడికల్ రంగంలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ప్రాధాన్యత, గ్లోబల్ ఎడ్యుకేషన్‌లో లీసెస్టర్ యూనివర్శిటీ స్థానాన్ని వివరించారు. భారతీయ విద్యార్థులకు లీసెస్టర్ లో మరిన్ని అవకాశాలు కల్పించేందుకు భాగస్వామ్యాన్ని బలోపేతం చేస్తున్నట్లు తెలిపారు. భారత విద్యార్థులను ఇండియా అంబాసిడర్లుగా చూడాలని కోరారు. ప్రొఫెసర్ లీనా సోదా మాట్లాడుతూ, లీసెస్టర్ యూనివర్శిటీలో సుమారు రెండువేల ఐదువందల మంది విదేశీ విద్యార్థులు చదువుతున్నారని తెలిపారు. కంప్యూటింగ్ విద్యలో తమ విశ్వవిద్యాలయం అగ్రగామిగా నిలుస్తోందని, పరిశ్రమ అవసరాలకు అనుగుణంగా నూతన నైపుణ్యాలను విద్యార్థులకు అందిస్తున్నామని చెప్పారు. భారతదేశంలో అపోలోతో సహా పలు ప్రముఖ విద్యాసంస్థలతో భాగస్వామ్యాలు ఏర్పాటు చేసుకోవడం వలన పరిశోధన, అకడమిక్ మార్పిడి, గ్లోబల్ ఎక్స్‌పోజర్ మరింతగా పెరుగుతున్నాయని వివరించారు.అనంతరం లీసెస్టర్ యూనివర్శిటీ ప్రతినిధులు 2o1 బీఇంగ్ కంప్యూటర్స్ విద్యార్థులతో ముఖాముఖీ సమావేశం నిర్వహించారు. విద్యార్థులు అడిగిన సందేహాలకు యుకే ఫ్యాకల్టీ ప్రత్యక్షంగా సమాధానాలు ఇచ్చారు. లీసెస్టర్ లో లభ్యమయ్యే అకడమిక్ అవకాశాలు, యుకేలో ఉన్నత విద్యా మార్గాలు, గ్లోబల్ కెరీర్ కోసం అవసరమైన నైపుణ్యాలు, అక్కడి విద్యా ప్రమాణాలు వంటి అంశాలను వివరంగా విద్యార్థులకు తెలిపారు.అనంతరం రెండు సంస్థల సీనియర్ అకడమిక్ బృందాలు దీర్ఘకాలిక సహకారం, విద్యార్థుల అడ్మిషన్ విధానం, లీసెస్టర్‌కు ట్రాన్సిషన్ ప్రాసెస్, స్ప్రింగ్ వీక్%-%2026 రూపకల్పన వంటి కీలక అంశాలపై విస్తృతంగా చర్చించాయి. ముఖ్యంగా 2o1 బీఇంగ్ (కంప్యూటర్ సైన్స్) ప్రోగ్రామ్‌ను మరింత బలోపేతం చేయడం, సంయుక్త అకడమిక్ కార్యక్రమాలు చేపట్టడం, స్టూడెంట్ ఎక్స్ఛేంజ్ అవకాశాలను విస్తరించడంపై రెండు సంస్థలు ప్రాథమిక నిర్ణయాలు తీసుకున్నాయి. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ప్రొఫెసర్ ఎం.పోతరాజు, డీన్స్ ప్రొఫెసర్ డి. జగదీశన్, ప్రొఫెసర్ కె.భాస్కర్‌రెడ్డి, డాక్టర్ రామయ్య ఇటుమల్ల, ప్రోగ్రామ్ కో-ఆర్డినేటర్ డాక్టర్ వివేకానందన్, అంతర్జాతీయ వ్యవహారాల అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ కీర్తన, అధ్యాపకులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ఎంసిఎంసి కేంద్రాన్ని పరిశీలించిన జనరల్ అబ్జర్వర్



**నేటి సాక్షి - జగిత్యాల ( రాధారపు నర్సయ్య ) :** జగిత్యాల జిల్లా జనరల్ అబ్జర్వర్ జి.రమేష్ బుధవారం జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలోని ఎంసిఎంసి (మీడియా సర్టిఫికేషన్ మరియు మానిటరింగ్ కమిటీ), ఎలక్ట్రానిక్ మీడియా మానిటరింగ్ రూమ్, ఎంసిసి కంట్రోల్ రూమ్ మరియు ఫిర్యాదు కేంద్రాన్ని పరిశీలించారు. గ్రామ పంచాయతీ ఎన్నికలకు సంబంధించిన అన్ని ఫిర్యాదులకు తక్షణ ప్రతిస్పందన అవసరమని మరియు ఎన్నికల ప్రక్రియ స్వేచ్ఛగా, నిష్పాక్షికంగా మరియు శాంతియుతంగా జరిగేలా మోడల్ ప్రవర్తనా నియమావళి (%వీజజ%)ని కఠినంగా అమలు చేయాలని తెలిపారు.ఫిర్యాదు రిజిస్టర్లు, డాక్యుమెంటేషన్ మరియు రియల్-టైమ్ మానిటరింగ్ సిస్టమ్‌లను సమీక్షించారు, వాటి పనితీరు మరియు సత్వర ఫిర్యాదుల పరిష్కారంపై సంతృప్తి వ్యక్తం చేశారు.

**స్వేచ్ఛగా.. నిష్పాక్షికంగా..**

ఈ సందర్భంగా ఎంసిసి కంట్రోల్ రూమ్, ఎంసిఎంసి సభ్యులు 24ఐ7 కంట్రోల్ రూమ్ ద్వారా అందిన అన్ని ఫిర్యాదులపై వెంటనే చర్యలు తీసుకుంటున్నామని, అవసరమైన చర్యల కోసం అప్రమత్తం చేస్తున్నామని వివరించారు.జిల్లాలో గ్రామ పంచాయతీ ఎన్నికలు స్వేచ్ఛగా, నిష్పాక్షికంగా మరియు శాంతియుతంగా జరిగేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని జనరల్ అబ్జర్వర్ కోరారు.ఈ పరిశీలనలో లో డిపివో రఘువరన్, ఎంసిఎంసి నోడల్ అధికారి పి.నరేష్, ఎంసీఎంసీ సిబ్బంది ఏం. శివాని, ఏం కవిత, నల్ల కొండయ్య, సాదుల్లా, రాజేందర్, ప్రదీప్, రిజ్వాన, సంబంధిత అధికారులు మరియు తదితరులు పాల్గొన్నారు.

# సబ్బవరం లో క్రిస్మస వేడుకలు-ముఖ్యఅతిథిగా ఎలమంచిలి ప్రవీణ్ కుమార్



**నేటి సాక్షి తిరుపతి (బాదూరు బాల) :** సబ్బవరం కల్వరి అపోస్తులు చర్చి నందు బిషప్స్ డయాసిస్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ యునైటెడ్ క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బిషప్స్ డయాసిస్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ చైర్మన్ డాక్టర్ ఎలమంచిలి ప్రవీణ్ కుమార్ ముఖ్యఅతిథిగా పాల్గొని దైవ సందేశాన్ని భక్తులకు చెప్పారు. ఆయన మాట్లాడుతూ ప్రతి క్రైస్తవుడు వారి 'ఈగో 'ని విడిచి పెట్టాలని, ఎవరైతే హృదయాంతరంగాలలో దేవుని వాక్యాన్ని నాటుతారో వారిని దేవుడు ఆశీర్వదిస్తాడని, ఈ లోకంలో అందరూ అటువంటి జీవితాన్ని అలవర్చుకొని, క్రీస్తు మార్గంలో నడవాలని కోరారు. అనంతరం దైవ సేవకులకు నూతన వస్త్రాలు బహకరించారు. క్రిస్మస్ కేక్ కట్ చేసి అందరికీ ముందస్తు శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమానికి బిషప్ ఎం జాన్ పాల్ అధ్యక్షత వహించారు . ప్రధాన కార్యదర్శి రెవరెండ్ ఎం ఏ అనిల్ పాల్, బిషప్స్ డయాసిస్, ట్రెజరర్ బిషప్ గంజి ఎజ్రా, బిషప్ జార్జి పాపఫ్ , రెవరెండ్ కె పీటర్ ,రెవరెండ్ ఎం సుధీర్ , రెవరెండ్ ఏ శ్యామ్, కే.భాస్కర్ , బి. రాధాకృష్ణ , జిల్లెల్ల అనిల్,మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

# దివ్యాంగ విద్యార్థులను ఆదరించండి

**జగిత్యాల జిల్లా విద్యాధికారి రాము**



**నేటి సాక్షి - జగిత్యాల ( రాధారపు నర్సయ్య ) :** దివ్యాంగ విద్యార్థులను ఆదరించాలని వారిని దేవుడిచ్చిన ప్రసాదంగా భావించాలని భారంగా భావించకూడదని జిల్లా విద్యాధికారి రాము అన్నారు.జగిత్యాల పట్టణంలోని భవిత కేంద్రంలో అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దివ్యాంగులను ప్రోత్సహించి శారీరక మానసిక ఎదుగుదలకు తోడ్పడాలని వారన్నారు. పి ఆర్ టి యు టి ఎస్ జగిత్యాల జిల్లా శాఖ అధ్యక్షులు బోయిని పెల్లి ఆనంద్ రావు మాట్లాడుతూ దివ్యాంగులు సామాజికంగా ఆర్థికంగా రాజకీయంగా సాంస్కృతి విభాగాల్లో ఎదగాలని దివ్యాంగుల దినోత్సవం ముఖ్య ఉద్దేశ్యమన్నారు.దివ్యాంగులను గౌరవించి వారి అవసరాలను తీర్చి సమాన హక్కులు కల్పించి సమాజాభివృద్ధిలో భాగస్వాములు చేయాలని అన్నారు. ఈ సందర్భంగా దివ్యాంగ విద్యార్థులకు నిర్వహించిన ఆటల పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు జిల్లా విద్యాధికారి బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమంలో ఐ ఆర్ ఈ పి లు రాజేందర్ రాజబాబు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ఘనంగా కోరుట్లలో 'ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం'

**దివ్యాంగ విద్యార్థులకు సౌకర్యాలపై తల్లిదండ్రులకు అవగాహన**

**విజేతలకు బహుమతులు ప్రదానం**



**నేటి సాక్షి - కోరుట్ల ( రాధారపు నర్సయ్య ) :** భవిత కేంద్రంలో నిర్వహించిన వేడుకల్లో అవగాహన, ప్రోత్సాహం ప్రపంచ దివ్యాంగుల దినోత్సవాన్ని కోరుట్ల పట్టణంలోని భవిత కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి గంగుల నరేశం పాల్గొని, సమగ్ర శిక్ష విద్యాశాఖ ద్వారా దివ్యాంగ విద్యార్థులకు అందుతున్న సౌకర్యాలు, ఉపకరణాలపై తల్లిదండ్రులకు వివరించారు. ఫిజియో థెరపీ క్యాంపులను నియమితంగా నిర్వహిస్తూ ఉన్నామని, విద్యార్థులు ఈ సేవలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. ఆటల పోటీల్లో విజేతలకు బహుమతుల ప్రదానం వేడుకల సందర్భంగా దివ్యాంగ విద్యార్థుల కోసం నిర్వహించిన ఆటల పోటీల్లో గెలిచిన వారికి బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల మార్కండేయ వీధి ప్రధానోపాధ్యాయులు టి. మిరాబాయి, స్పెషల్ ఎడ్యుకేటర్ జె. ఉపేంద్ర, భవిత రిసోర్స్ పర్సన్లు భాగ్యలక్ష్మి, స్రవంతి పాల్గొని విద్యార్థులను అభినందించారు.

# చింతమాకులపల్లి చెరువుకు గండి



**సాక్షి న్యూస్ చౌడేపల్లి డిసెంబర్ 3 :** చౌడేపల్లి మండలంలోని పంచాయితీ కేంద్రం చింతమాకులపల్లి చెరువుకు గండి పడింది దీంతో రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు మెంతా తుఫాన్ నుంచి ప్రస్తుత దిత్వ తుఫాన్ వరకు ప్రతిరోజు వర్షం కురుస్తోంది నీరు చేరుకున్నాయి చెరువు నిండుకుండలా ఉంది అని రైతులు సంతోషించాలా లేక కట్ట బలహీనపడి గండ్లు పడుతున్నాయని బాధపడాలా అని వారు వాపోతున్నారు చెరువు కట్ట గండిపడి నీరు వెళ్ళిపోతే పంటలు ఎలా వేసుకోవాలని రైతులు వాపోతున్నారు సంబంధిత ఇరిగేషన్ అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని ఆయకట్ట రైతులు కోరుతున్నారు

# తెలుగు రాష్ట్రాల రాజకీయాల్లో దిష్టి వ్యవహారం హాట్ టాపిక్

- ఏపీ డిప్యూటీ సీఎం హెూదాలో మాట్లాడారా లేక మాంత్రికుడిలా మాట్లాడారా అంటూ విమర్శలు.. పేర్ని నాని







**నేటి సాక్షి పత్రిక పాత్రికేయులు శర్మ, అన్నమయ్య జిల్లా, డిసెంబర్ 03 :** అన్నమయ్య జిల్లా :-: తెలుగు రాజకీయాల్లో ప్రస్తుతం దిష్టి వ్యవహారం హాట్ టాపిక్‌గా మారింది. అంబేద్కర్ కోనసీమ జిల్లా పర్యటనలో డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ చేసిన దిష్టి కామెంట్లపై తెలంగాణ నేతలుమండిపడుతున్నారు. అటు బీఆర్ఎస్, ఇటు కాంగ్రెస్ నేతలు పవన్ కళ్యాణ్ క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేస్తున్నారు. పచ్చగా కొబ్బరి చెట్లతో కలకలలాడే కోనసీమకు నర దిష్టి తగిలిందంటూ.. పవన్ కళ్యాణ్ హాట్ కామెంట్స్ చేశారు. ఈ క్రమంలోనే తెలంగాణ ప్రస్తావన తేవటంతో పవన్ కళ్యాణ్ వ్యాఖ్యలు వివాదాస్పద మయ్యాయి. దీంతో తెలంగాణ ప్రజలను అవమానించేలా మాట్లాడిన పవన్ కళ్యాణ్ వెంటనే క్షమాపణలు చెప్పాలని తెలంగాణ నేతలు డిమాండ్ చేస్తున్నారు. క్షమాపణలు చెప్పకపోతే పవన్ కళ్యాణ్ సినిమాలు కూడా ఆడనివ్వబోమని సాక్షాత్తూ తెలంగాణ సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి హెచ్చరించటం రాజకీయంగా మరింత ప్రాధాన్యం సంతరించుకుంది. ఈ నేపథ్యంలో పవన్ కళ్యాణ్ దిష్టి వ్యాఖ్యలపై వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ స్పందించింది. మాజీ మంత్రి పేర్ని నాని పవన్ కళ్యాణ్ వ్యాఖ్యలపై స్పందించారు. ఆయన డిప్యూటీ సీఎం హెూదాలో మాట్లాడారా లేక మాంత్రికుడిలా మాట్లాడారా అంటూ విమర్శలు గుప్పించారు. "పవన్ కళ్యాణ్ డిప్యూటీ సీఎం హెూదాలో అన్నారా లేక క్షుద్ర పూజలు చేసే మాంత్రికుడి హెూదాలో ఆ మాటలు అన్నారా. డిప్యూటీ సీఎం అయితే గనుక శాస్త్రవేత్తలను పిలిపించి కొబ్బరి చెట్లకు వచ్చిన వ్యాధి గురించి పరిశోధన చేయించి విరుగుడుకు మందు కనుక్కుని వాటిని బతికించాలి. అలా కాకుండా మాంత్రికుడిలాగా వారి దిష్టి తగిలింది. వీరి దిష్టి తగిలింది అనడం ఏమిటని పేర్ని నాని విమర్శించారు. నిజంగా దిష్టి తగిలేటట్లయితే జనం సొమ్ముతో విమానాలు ఎక్కి తిరుగుతున్న మీరు ముగ్గురు ( చంద్రబాబు, పవన్ కళ్యాణ్, నారా లోకేష్) పడిపోవాలి కానీ కొబ్బరి చెట్లు ఎందుకు పడిపోతాయి. తెలంగాణ ఏపీతో పోటీపడి వరి, ఉద్యానవన పంటలు పండిస్తోంది. మిగతా రాష్ట్రాలు కూడా ఇలాగే ఉన్నాయి. ఇంత టెక్నాలజీ మారిపోయిన తర్వాత కూడా పరిపాలన చేతగాక చేతబడులు, మంత్రాలని మాట్లాడటం ఏమిటని పేర్ని నాని విమర్శలు గుప్పించారు. మరో వైపు వైఎస్ జగన్ విమాన ఖర్చులపై కూటమి నేతలు చేస్తున్న విమర్శలకు పేర్ని నాని కౌంటర్ ఇచ్చారు. డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ విమానాల్లో తిరిగేందుకు వారానికి 20 లక్షల వరకూ ఖర్చవుతోందని మాజీ మంత్రి పేర్ని నాని ఆరోపించారు. ఆ డబ్బులు ఎవరు కడుతున్నారని ప్రశ్నించారు. ప్రజల సొమ్ము వాడకుండా నారా లోకేష్, పవన్ కళ్యాణ్ విమానాల్లో తిరుగుతున్నారంటున్నా రని వారిని ఇన్ని సార్లు విమానాల్లో తిప్పుతోందెవరో చెప్పాలని పేర్ని నాని ప్రశ్నించారు. దమ్ముంటే నారా లోకేష్, పవన్ కళ్యాణ్ తమ అకౌంట్ కాపీలను బయటపెట్టాలని మాజీ మంత్రి పేర్ని నాని ఛాలెంజ్ చేశారు. మరో వైపు అమరావతి రెండో దశ భూసమీకరణపైనా పేర్నినాని విమర్శలు చేశారు. సీఎం చంద్రబాబు అమరావతి రైతులను నట్టేట ముంచుతున్నారని అన్నారు..

# చింతలపేట సర్పంచ్ ఏకగ్రీవం



**నేటి సాక్షి - కోరుట్ల :** కోరుట్ల నియోజకవర్గం..మెట్ పల్లి మండలం.. చింతలపేట గ్రామ సర్పంచ్ గా తోట్ల చిన్నయ్య.. ఉప సర్పంచ్ గా బోత్కూరి లింగారెడ్డి లుఏకగ్రీవ ఎన్నికయ్యారు.జువ్వాడిని మర్యాదపూర్వకంగా..కాంగ్రెస్ పార్టీ కోరుట్ల నియోజకవర్గ ఇంఛార్జి జువ్వాడి నర్సింగరావును ఏకగ్రీవంగా ఎన్నికైన సర్పంచ్ తోట్ల చిన్నయ్య. ఉ ప సర్పంచ్ బోత్కూరి లింగారెడ్డిలు సంయుక్తంగా వెళ్లి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయన వారిద్దరికీ శుభాకాంక్షలు తెలిపి.. శాలువా కప్పి సన్మానం చేశారు.

# 53 లక్షల పనులకు భూమిపూజ చేసిన ఎమ్మెల్యే సంజయ్

**మున్సిపల్ కమిషనర్ స్పందన**

**మాజీ మున్సిపల్ ఛైర్మన్ అడువాల జ్యోతి లక్ష్మణ్**



**నేటి సాక్షి - జగిత్యాల టౌన్ (పూరెల్ల బాపు) :** జగిత్యాల పట్టణంలో 12,28,29,30 వార్డులలో 53 లక్షలతో చేపట్టనున్న సీసీ రోడ్డు,డ్రైనేజీ, బీటీ రోడ్డు పనులకు జగిత్యాల శాసనసభ్యులు డా సంజయ్ కుమార్ భూమిపూజ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ ఛైర్మన్ అడువాల జ్యోతి లక్ష్మణ్, మాజీ మున్సిపల్ చైర్మన్ గిరి నాగభూషణం ,మున్సిపల్ కమిషనర్ స్పందన, DE ఆనంద్,బాలేశంకర్, వార్డు మాజీ కౌన్సిలర్ లు పంబల రాము, మేకపద్మావతి పవన్,మ్యకల పవన్, దుమాల రాజ్ కుమార్, పెద్దింటి రాజు, AEఅనిల్, లక్ష్మీ,TPBO శ్రీకర్, మాజీ కౌన్సిలర్ లు,వార్డునాయకులు, మహిళలు, యువకులు, మున్సిపల్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# 111 జీవో నిబంధనలకు మంగళం

**పేద్ద ఎత్తున కన్వెన్షన్ నిర్మాణం**



**నేటి సాక్షి డిసెంబర్ 03: ప్రతినిధి. శివకుమార్ :** రాజేంద్రనగర్ నియోజకవర్గం నార్సింగి మున్సిపల్ జొన్నాడ గ్రామ పరిధిలో పేద్ద ఎత్తున కన్వెన్షన్ నిర్మాణ పనులు చక చక జరుగుతున్నాయి. నిబంధనలు ఏమాత్రం పట్టించు కోకుండా దర్జాగా కన్వెన్షన్ నిర్మాణం చేపట్టారు.ఇక్కడ ఎలాంటి నిర్మాణాలు చేపట్టకుండా 111 జీవో అమలులో ఉంది.అయిన ఈ నిబంధనలు పట్టించు కోకుండా మున్సిపల్ అధికారులను ప్రసన్నం చేసుకుని నిర్మాణం చేపడుతున్నారు. ఈ నిర్మాణంపై మున్సిపల్ అధికారులకు పలుమార్లు ఫిర్యాదులు అందాయి అయినా ఇలాంటి చెల్లెలు చూసుకోవడం లేదని ఆరోపణలు ఉన్నాయి. కన్వెన్షన్ నిర్మాణం విషయంలో భారీగా ముడుకులు అన్యాయాన్ని విమర్శలు ఉన్నాయి. ఆమ్యామ్యాలకు అలవాటు పడి అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవడం లేదని అక్కడి ప్రజలు ఆరోపణలు చేస్తున్నారు. ఇప్పటికైనా ఈ అక్రమ కన్వెన్షన్ పై తక్షణమే చర్యలు తీసుకోవాలని ప్రజల నుండి డిమాండ్లు వినిపిస్తున్నాయి.

# రెండేళ్ల కాంగ్రెస్ పాలనలో అభివృద్ధి శూన్యం



- మున్సిపాలిటీలు, ఆసుపత్రులు నిధుల కోసం ఇంకా ఎదురుచూపులే.!
- మున్సిపాలిటీలకు నయాపైసా నిధులు రాక అభివృద్ధి నిలిచిపోయిందని ఆరోపణ
- ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్

**నేటి సాక్షి - కోరుట్ల ( రాధారపు నర్సయ్య ) :** కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు పూర్తికావస్తున్నా రాష్ట్రంలోని మున్సిపాలిటీలకు ఒక్క పైసా నిధులూ విడుదల కాలేదని కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ విమర్శించారు.

**కోరుట్ల మున్సిపల్ కార్యాలయంలో సమీక్ష సమావేశం**

బుధవారం కోరుట్ల మున్సిపల్ కార్యాలయంలో జరిగిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడుతూ..గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో ప్రతీ సంవత్సరం టీఐయుఎఫ్ఐడీసీ, పట్టణ ప్రగతి నిధులు సక్రమంగా వచ్చి పట్టణాల్లో పకడ్బందీగా పనులు జరిగేవని గుర్తుచేశారు. కానీ ప్రస్తుత పాలనలో డ్రైనేజీలు, అంతర్గత రహదారులు పూర్తిగా దెబ్బతిని ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నప్పటికీ ప్రభుత్వం నుంచి ఎటువంటి ప్రోత్సాహం లేకపోవడం దురదృష్టకరమని అన్నారు. పట్టణానికి ఇటీవల యూఐడీఎఫ్ ద్వారా వచ్చిన రూ.18.70 కోట్ల అభివృద్ధి ప్రణాళికను పరిశీలించిన ఎమ్మెల్యే, ఈ నిధులను పూర్తిగా మౌలిక వసతులకే వినియోగించాలని అధికారులకు సూచించారు.

**ఆసుపత్రి%-%ఇంటిగ్రేటెడ్ మార్కెట్ పనులు అర్ధాంతరంగా ఆగి ప్రజలు అవస్థలు**

మెట్‌పల్లి ప్రభుత్వ ఆసుపత్రి, ఇంటిగ్రేటెడ్ మార్కెట్, స్కూల్స్, రోడ్లు..ఇవన్నీ కేసీఆర్ ప్రభుత్వంలో 90% పూర్తైన పనులేనని, కానీ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక రెండేళ్లుగా ఓ అడుగు ముందుకు వేయలేదని ఎమ్మెల్యే సంజయ్ ఆవేదన వ్యక్తం చేశారు. మెట్‌పల్లి ఆసుపత్రి పాడైపోయి పెచ్చులు ఊడిపోతున్నా ఎవరూ పట్టించుకోలేదని, పరికరాలు, పెయింటింగ్, స్టాఫ్ అన్నీ పెండింగే అని స్పష్టం చేశారు.దయచేసి మా కోరుట్ల నియోజకవర్గ ప్రజల ఆరోగ్యం దృష్టిలో పెట్టుకుని వెంటనే కనీస వసతులు కల్పించండని విజ్ఞప్తి చేశారు.అవసరమైతే ఆసుపత్రికి మీ పేర్లు పెట్టుకోండి కానీ ప్రజలు పడుతున్న ఇబ్బందులు తక్షణమే తగ్గేలా పనులు పూర్తి చేయండి.. అంటూ ఆయన ప్రభుత్వాన్ని కోరారు.

**అవసరాలపై దృష్టిపెట్టండి- లేని పనులకు కోట్ల రూపాయలు వృథా చేయొద్దు**

కోరుట్ల పట్టణ శివారులో రూ.2 కోట్లతో పార్క్ నిర్మాణ ప్రతిపాదనను విరమించుకోవాలని ఎమ్మెల్యే తెలిపారు. ప్రజలకిప్పుడు అత్యవసరమైనది పార్కు కాదని, డ్రైనేజీలు, రోడ్లు, కల్వర్టులు, ఆసుపత్రి, మార్కెట్ లాంటి తక్షణ అవసరాలే ముందున్నాయని స్పష్టం చేశారు. ముందుగా ప్రారంభించిన పనులు పూర్తిచేసి ప్రజలకు సేవలందించండని కోరారు ఆ తర్వాతే కొత్త కలలు కనండి.! అభివృద్ధి కోసం ఎదురు చూస్తున్న మా ప్రాంత ప్రజలను నిర్లక్ష్యం చేయొద్దని ఎమ్మెల్యే సంజయ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సమీక్ష సమావేశంలో మున్సిపల్ కమిషనర్ రవీందర్, డీఈ సురేష్, జేవో శివకుమార్, టౌన్ ప్లానింగ్ అధికారులు ప్రవీణ్, రమ్య తదితరులు పాల్గొన్నారు.

# కోరుట్లలో సీఎం రేవంత్ రెడ్డి దిష్టి బొమ్మ దహనం

- హిందు దేవుళ్లపై వ్యాఖ్యలపై బీజేపీ తీవ్ర ఆగ్రహం



**నేటి సాక్షి - కోరుట్ల ( రాధారపు నర్సయ్య ) :**కోరుట్ల పట్టణంలో బీజేపీ ఆధ్వర్యంలో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిష్టి బొమ్మను దహనం చేశారు. కొత్తగూడెం బహిరంగ సభలో ఆయన చేసిన హిందూ దేవీ-దేవతలను కించపరిచే వ్యాఖ్యలు సమాజాన్ని తీవ్రంగా బాధించాయని బీజేపీ నేతలు మండిపడ్డారు.

**బేషరతుగా క్షమాపణ చెప్పాలి**

కోరుట్ల పట్టణ ప్రధాన కార్యదర్శులు ఎర్ర రాజేందర్, చెట్లపెల్లి సాగర్లు మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి హిందువులకు వెంటనే బేషరతుగా క్షమాపణలు చెప్పాలి, ఇకముందు ఇలాంటి వ్యాఖ్యలు చేస్తే ఊరుకునేది లేదని హెచ్చరిం చారు.ఈ కార్యక్రమంలో జిల్లా బీజేపీ నాయకులు సూదవేని మహేష్, తిరుమల వాసు, పోతుగంటి శ్రీనివాస్, మాజీ కౌన్సిలర్ మడవేని నరేష్, ఉపాధ్యక్షులు తోట రాజేశం, ముల్క ఆంజనేయులు, మైదం సత్యనారా యణ,అలాగే బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు సాడిగె మహేష్, పట్టణ బీజేవైఎం అధ్యక్షుడు కలాల సాయి చందు, పట్టణ ప్రధాన కార్యదర్శి గోనెల రాజశేఖర్, తదెలా ప్రశాంత్, ఆకుల ఆనంద్, పంబల్ల అజయ్, ప్రేమ్ తో పాటు పెద్ద సంఖ్యలో బీజేపీ-బీజేవైఎం కార్యకర్తలు పాల్గొని నిరసన తెలిపారు.

# తుఫాను ప్రభావం వలన ప్రజల అవస్థలు

**బురదమయం లో సి సి రోడ్లు**



**నేటి సాక్షి న్యూస్ చౌడేపల్లి డిసెంబర్ 3 :**చౌడేపల్లి మండలం , శెట్టిపేట పంచాయతీ ,అజ్జపల్లి గ్రామంలో గత పది సంవత్సరాల క్రితం గ్రామం నందు సీ సీ రోడ్డు నిర్మాణం చేశారు. అప్పటినుంచి బాగానేఉన్నా రోడ్డు ఈమధ్య తుఫాన్ కారణంగా రోడ్డుపై వర్షపు నీరు నిలవడం తో గ్రామంలోని చిన్న పిల్లలుకు ,వృద్ధులకు జ్వరాలు రావడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అంతేకాక గ్రామ ప్రజలు రాకపోకలు ,విద్యార్థిని విద్యార్థులు, పాఠశాలకు వెళ్లాలంటే తీవ్ర ఇబ్బంది పడుతున్నారని గ్రామస్తులు రాజారెడ్డి, నాగమణి రెడ్డి, శంకర్ రెడ్డి ,రామచంద్ర రెడ్డి, గోపాల్ రెడ్డి, సుబ్రమణి రెడ్డి, హేమ సుందర్ రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, తెలియజేశారు . గతంలో కూడా దీనిపై పంచాయతీ కార్యదర్శికి ఫిర్యాదు చేయగా నిమ్మకు నీరు ఎత్తునట్టుగా ఉన్నారు. ఈ సమస్య పైన గ్రామస్తులు ఎవరికి చెప్పుకోవాలో తెలియక రానున్న స్థానిక ఎన్నికల్లో సరైన గుణపాఠం చెబుతాం అని గుసగుసలు వినిపిస్తున్నాయి. ఈ సమస్య పైన గ్రామ పంచాయతీ కార్యదర్శి ప్రతినిధి వివరణ అడగగా ఈ సమస్యను ఉన్నత అధికారుల దృష్టికి తీసుకుని వెళ్తామని వారు తెలియజేశారు.

# రోడ్డు చూడూ తరుమా..! రోడ్డు వేస్తే మట్టి తొలగించరా..

- జిల్లాగా ప్రతిపాదించిన మదనపల్లిలో అధికారుల నిర్లక్ష్యం..
- సంబంధిత కాంట్రాక్టర్ అలసత్వం..



**నేటి సాక్షి పత్రిక పాత్రికేయులు శర్మ, అన్నమయ్య జిల్లా, డిసెంబర్ 03 :** అన్నమయ్య జిల్లా :-: మదనపల్లి పట్టణంలోని చిత్తూరు బస్టాండ్ వద్ద చెంబకూరు రోడ్డు లో గల డైలీ మార్కెట్ ఎదురుగా నూతనంగా వేసిన రోడ్డుపై స్థానిక ప్రజలు నడవలేక తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. దీనికి సంబంధిత కాంట్రాక్టర్ లేక అధికారుల నిర్లక్ష్యమో తెలియదు కానీ స్థానిక ప్రజలైతే నరక యాతన అనుభవిస్తున్నారు. బుధవారం స్థానిక ప్రజలు ఫిర్యాదు మేరకు వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త నిస్సార్ అహ్మద్ ఆ ప్రాంతానికి వెళ్లి రోడ్డును పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంట్రాక్టర్, సంబంధిత అధికారుల నిర్లక్ష్యం కళ్ళకు కట్టినట్టు కనిపిస్తా ఉంది. సిమెంటు రోడ్డు వేసి క్యూరింగ్ చేసిన తరువాత బంకమట్టినీ రోడ్డుపై వదిలేయడంతో గత కొద్ది రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలతో పాటు క్యూరింగ్ చేస్తున్న నీళ్లు సమమై రోడ్డంతా చిందర వందరగా తయారైంది. రోడ్డు వేసిన తర్వాత మట్టిని తొలగించాల్సింది పోయి అలాగే వదిలేసినా కాంట్రాక్టర్ పైన మరియు అధికారులపై తక్షణమే చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను కోరారు. మరికొద్ది రోజుల్లో మదనపల్లి జిల్లా కాబోతుంది. కానీ మదనపల్లి పట్టణంలో పలు సమస్యలు నెలకొన్నాయి. వీటిపై చర్యలు తీసుకోరానని మదనపల్లె వైసీపీ సమన్వయకర్త నిసార్ అహమ్మద్ ప్రశ్నించారు. బుధవారం చిత్తూరు బస్టాండు సమీపంలో చెంబకురు వెళ్ళే రహదారిలో డైలీ మార్కెట్ సమీపంలో స్థానిక ప్రజలు నిస్సార్ అహమ్మద్ దృష్టికి తీసుకెళ్లడంతో ఆయన స్పందించి రోడ్డును పరిశీలించారు. స్థానిక ప్రజలు వాపోతూ గత రెండు నెలలుగా స్థానిక ప్రజలంతా ఇబ్బందులు పడుతున్నామని సంబంధిత అధికారులకు విన్నవించుకున్న ఏ ఒక్క అధికారి కూడా స్పందించలేదని స్థానికులు వాపోయారు. నిత్యం అత్యంత రద్దీగా ఉండే దారిలో కాంట్రాక్టర్ నిర్వహకంపై స్థానిక ప్రజలు మండిపడ్డారు. సిమెంట్ రోడ్డ వేసి అనంతరం క్యూరింగ్ కోసం వేసిన బంక మట్టినీ తొలగించకపోవడం తో ఈ ప్రాంతంలో తరచూ ప్రమాదాలు చోటు చేసుకు ంటున్నాయని ఇలా రోడ్డ పక్కకు తోసేయడంతో ప్రజలకు ఇబ్బందులు కలుగుతున్నాయని అన్నారు. ప్రజలు పడుతున్న ఇబ్బందిని స్వయంగా చూడటం జరిగిందని నిస్సార్ అహ్మద్ అన్నారు. మట్టిని తొలగించాల్సిన కాంట్రాక్టర్ పక్కకు వేసి వెళ్ళిపోయాడని, సంబంధించిన శాఖ అధికారులు తొలగించడానికి సరైన చర్యలు చేపట్టలేదని గత పది రోజులుగా భారీ వర్షాలు కురుస్తుండడంతో ఈ రోడ్డుపై నడవాలంటేనే ప్రజలు భయపడుతున్న పరిస్థితి నెలకొంది. ఇప్పటికైన సంబంధిత అధికారులు స్పందించి మట్టిని తొలగించాలని నిస్సార్ అహ్మద్ కోరారు. గతంలో సైతం చిత్తూరు బస్టాండు సర్కిల్ నుంచి ఆర్ అండ్ బి కి వెళ్ళే దారిలో సైతం సిమెంట్ రోడ్డు వేసిన సందర్భంలో ఇలాగే చేశారని గుర్తు చేశారు. అధికార యంత్రాంగం సరైన చర్యలు తీసుకుని ప్రజలకు ఇబ్బంది లేకుండా చూడాలని ఆయన విజ్ఞప్తి చేశారు

# కోరుట్లలో అక్రమ నిర్మాణాలపై మున్సిపాలిటీ కన్నెర్ర

- నాలా మూసివేతను తొలగించిన అధికారులు
- బఫర్‌జోన్‌లో నిర్మించిన బేస్‌మెంట్ కూల్చివేత
- అక్రమంగా మూసిన నాలా - మున్సిపాలిటీ జోక్యం





**నేటి సాక్షి - కోరుట్ల ( రాధారపు నర్సయ్య ) :** కోరుట్ల పట్టణంలోని ఐలాపూర్ రోడ్డులో నాలాను అక్రమంగా మూసివేసి నిర్మాణ పనులు చేపట్టిన ఘటనలో,





మున్సిపల్ కార్యాలయం అధికారులు మోఖపై వెళ్లి పరిశీలించి వెంటనే చర్యలు చేపట్టారు. మొరం వేసి పూర్తిగా మూసివేసిన నాలాను తొలగించి పాతస్థితికి తీసుకువచ్చారు. అలాగే బఫర్‌జోన్‌లో అనుమతి లేకుండా నిర్మించిన బేస్‌మెంట్‌ను కూడా అధికారులు కూల్చివేశారు.

### అనుమతి లేకుండా కట్టడాలు నిషేధం - కమిషనర్ హెచ్చరిక

కోరుట్ల పట్టణంలో అనుమతి లేకుండా ఎలాంటి నిర్మాణాలు చేపట్టరాదని మున్సిపల్ కమిషనర్ స్పష్టం చేశారు. 2019 నూతన మున్సిపల్ చట్టం ప్రకారం అక్రమ కట్టడాలను ఎటువంటి సూచన లేకుండానే తొలగించే అధికారం మున్సిపాలిటీకి ఉందని గుర్తుచేశారు. పట్టణ అభివృద్ధిలో భాగంగా ప్రభుత్వం నిర్దేశించిన నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని, ప్రజలు సహకరించాలని కోరారు.

# సమస్యలు పరిష్కరించక పోతే పోరాటం తీవ్రతరం చేస్తాం


- రాష్ట్ర కార్యదర్శి కొంపల్లి శ్రీకాంత్ రెడ్డి,రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు ఎండి సలీం పాషా,కార్యదర్శి సత్యనారాయణ
- చలో హైదరాబాద్ కు భారీగా తరలివచ్చిన జర్నలిస్టులు



**నేటి సాక్షి రాజేంద్రనగర్: డిసెంబర్ 03: ప్రతినిధి:** ప్రభుత్వం దిగివచ్చే వరకు ఉద్యమిస్తామని రాష్ట్ర కార్యదర్శి కొంపల్లి శ్రీకాంత్ రెడ్డి, రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు ఎండి సలీం పాషా, కార్యదర్శి సత్యనారాయణ లు అన్నారు.జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోరుతూ టియుడబ్ల్యూజే ఆధ్వర్యంలో బుధవారం జరిగిన మహాధర్నా గ్రాండ్ సక్సెస్ అయిందని అన్నారు.జిల్లా వ్యాప్తంగా వందలాది మంది జర్నలిస్టులు ఈ ధర్నాకు హాజరయ్యారు.రంగారెడ్డి జిల్లా నలుమూలల నుండి పెద్ద ఎత్తున జర్నలిస్టులు తరలివచ్చి ప్రభుత్వం వెంటనే తమ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.కొత్త ప్రభుత్వం అని ఇన్నాళ్లు వేచి చూసామని సమస్యలు పరిష్కరించకపోతే పోరుబాటనే ఎంచుకుంటామన్నారు. నూతనంగా జర్నలిస్టులకు అక్రీడేషన్లు,హెల్త్ కార్డులు,ఇళ్ల స్థలాలు ఇవ్వాలని, వృత్తి కమిటీలు నియమించాలని చిన్న మధ్యతరగతి పత్రికలకు సంబంధించిన పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.రాజేంద్రనగర్ నుండి'ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులు ప్రెస్ క్లబ్ అధ్యక్షులు మేకల దామోదర్ రెడ్డి,జిల్లా దాడుల కమిటీ సభ్యులు అప్పరెడ్డి గూడెం భీమయ్య, సూర్యనారాయణ, ప్రేమ్, కిరణ్, సత్యంగౌడ్, చందు, తిరుమలేష్, రాజేందర్ రెడ్డి,సుజీవన్ రెడ్డి,లక్ష్మణ్, గోంగూర శ్రీనివాస్, రామకృష్ణ, రవికుమార్, కరుణ సాగర్, తదితరులు పేద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి హిందూ ప్రజలకు వెంటనే క్షేమపన చెప్పాలి

- భారతీయ జనతా పార్టీ జగిత్యాల పట్టణ శాఖ అధ్యక్షులు కొక్కు గంగాధర్



**నేటి సాక్షి - జగిత్యాల టౌన్ (పూరెళ్ల బాపు) :**హిందూ దేవతల పై అనుచిత వ్యాఖ్యలు చేసిన తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యాఖ్యలకు నిరసనగా ఈరోజు స్థానిక తహసిల్ చౌరస్తా వద్ద ధర్నా రాస్తారోకో నిర్వహించడం జరిగింది . ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షులు రాచకొండ యాదగిరి బాబు పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి వారు మాట్లాడుతూ . హిందువుల మనోభావాలు దెబ్బతీసే విధంగా ముఖ్యమంత్రి మాట్లాడడం చాలా బాధాకరమని అటువంటి అనుచిత వ్యాఖ్యలు చేసిన ముఖ్యమంత్రి వెంటనే హిందూ ప్రజలకు క్షమాపణ చెప్పాలని వారు డిమాండ్ చేశారు. లేనియెడల రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు చేపడతామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర జిల్లా పట్టణ నాయకులు పాల్గొన్నారు.

# మెజారిటీ గ్రామపంచాయతీలో ఏకగ్రీవ ఎన్నిక జరిగేలా చూడాలి

### ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్,

### జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నందయ్యలి



**నేటి సాక్షి - జగిత్యాల టౌన్ (పూరెళ్ల బాపు) :** జగిత్యాల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే డా సంజయ్ ని, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాజంగి నందయ్య కలిసారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యా లయానికి విచ్చేసిన జిల్లా అధ్యక్షున్నీ శాలువాతో సత్కరించారు ఎమ్మెల్యే డా సంజయ్. జగిత్యాల నియో జకవర్గంలో సర్పంచ్ ఎన్నికలలో మెజారిటీ గ్రామపంచాయతీల్లో ఏకగ్రీవ ఎన్నిక జరిగేలా అభ్యర్థులను ప్రోత్సహించాలని నిర్ణయించారు.

# డీసీఎం పవన్ కళ్యాణ్ కార్యక్రమానికి తరలి రండి

### గందోడీ చరణ్



**నేటి సాక్షి న్యూస్ చౌడేపల్లి డిసెంబర్ 3 :** రాష్ట్ర డిప్యూటీ ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ చిత్తూరు కు రానున్న సందర్భంగా సభను విజయవంతం చేయాలని మండల జనసేన పార్టీ నాయకుడు గందోడి చరణ్ పిలుపునిచ్చారు చిత్తూరులో జరిగే డిడిఓ కార్యాలయం ప్రారంభోత్సవానికి విచ్చేస్తున్న డీసీఎం పవన్ కళ్యాణ్ కార్యక్రమాన్ని విజయవంతం చేద్దామన్నారు నియోజకవర్గ నాయకుడు కోలా సోమశేఖర్ ఆధ్వర్యంలో మండలంలోని జనసేన పార్టీకి చెందిన నాయకులు వీర మహిళలు తప్పక హాజరు కావాలని ఆయన కోరారు

# పైడిమడుగులో దొంగల బీభత్సం

### తాళం వేసి ఉన్న ఇంట్లో చోరీ





**నేటి సాక్షి - కోరుట్ల ( రాధారపు నర్సయ్య ) :** కోరుట్ల మండలంలోని పైడిమడుగు గ్రామంలో బంగారం దొంగతనం కేసు స్థానికులను కలవరపెడుతోంది. గ్రామానికి చెందిన కురుమ మల్లారెడ్డి–గంగవ్వ దంపతుల ఇల్లు లక్ష్యంగా గుర్తు తెలియని వ్యక్తులు చోరీకు పాల్పడ్డారు. ప్రతిరోజూ మాదిరిగానే వ్యవసాయ పనుల నిమిత్తం తమ తోటకు వెళ్లిన సమయంలోనే ఈ ఘటన జరిగినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. ఇంటికి తాళం వేసి ఉన్నప్పటికీ, దొంగలు ఎలాంటి శబ్దం లేకుండా లోపలికి చొరబడి, అల్మారాలో భద్రపరిచిన సుమారు 3 తులాల బంగారు నగలు ఎత్తుకెళ్లినట్లు బాధితులు పేర్కొన్నారు.

### ఉదయం ఇంటికి రాగానే దొంగతనం బయటపడింది

బుధవారం ఉదయం ఇంటికి తిరిగి వచ్చిన మల్లారెడ్డి కుటుంబం ఇంట్లోని వస్తువులు చెల్లాచెదురుగా ఉండడంతో అనుమానం వ్యక్తం చేసింది. వెంటనే బంగారం పెట్టెను తెరిచి చూసేసరికి నగలు కనిపించకపోవడంతో దొంగలు బంగారం లూటీ చేసిన విషయం స్పష్టమైంది. వెంటనే స్థానిక పోలీసులకు సమాచారం ఇవ్వగా, పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. ఇంటి తాళం ఎలా తెరిచారు? దొంగలు ముందే రెక్కీ చేసి వెళ్లారా? అన్న కోణాలలో పోలీసులు విచారణ కొనసాగిస్తున్నారు.పట్టణ–గ్రామ ప్రాంతాలలో వరుసగా జరుగుతున్న చిన్నచిన్న చోరీలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పోలీసులు సూచిస్తున్నారు.

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..



# ఇతరులను ప్రేమించటమే నిజమైన క్రిస్మస్

**దైవ సేవకులు పాస్టర్ వి ఇమ్మానుయేల్**



**నేటి సాక్షి,బాపట్ల జిల్లా( కర్లపాలెం) :** ఆపదలో ఉన్న ఇతరులను ఆదుకొని వారికి ఏసుక్రీస్తు చూపిన ప్రేమను పంచటమే నిజమైన క్రిస్మస్ అని దైవ సేవకులు విన్నకోట ఇమ్మాన్యుయేల్ స్పష్టం చేశారు. కర్లపాలెం మండలం నర్రావారిపాలెం పెనుయేలు ప్రార్థన మందిరంలో బుధవారం దైవ సేవకుల క్రిస్మస్ వేడుకలు జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన దైవ సేవకులు విన్నకోట ఇమ్మానుయేలు మాట్లాడుతూ ఈ లోకంలో యేసు క్రీస్తు మానవాళిగా జన్మించి మనుషులను సన్మార్గంలో నడిపించడానికి తన ప్రాణాన్ని సైతం అర్పించారన్నారు. ఆపదలో ఉన్న మన తోటి వారిని ఆదుకున్నప్పుడే క్రీస్తు చూపించిన బాట నెరవేరుతుంది అన్నారు. అనంతరం ఈ సమావేశానికి పాల్గొన్న పాస్టర్ పాముల వినోద్, జీ.స్వర్ణనరాజ్, బి. రవికుమార్ దైవ సేవకులకు వాక్యపదేశం చేశారు. అనంతరం దైవ సేవకులకు నూతన వస్త్రాలు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పెనుయేలు ప్రార్థన మందిరం వ్యవస్థాపకులు పాస్టర్ కాగిత డేవిడ్, పాస్టర్ రమేష్ తదితరులు పాల్గొన్నారు..

# కార్యకర్తలే తెలుగుదేశం పార్టీకి బలం :ఎమ్మెల్యే గళ్ళా మాధవి



**నేటి సాక్షి,గుంటూరు జిల్లా ప్రతినిధి :** కార్యకర్తలే తెలుగుదేశం పార్టీకి బలం అని ఎమ్మెల్యే గళ్ళా మాధవి అన్నారు. గుంటూరు పశ్చిమలో కార్యకర్తలతో ముఖాముఖి నిర్వహించిన ఎమ్మెల్యే గళ్ళా మాధవి గుంటూరు పశ్చిమ నియోజకవర్గ టీడీపీ కార్యాలయంలో బుధవారం ఎమ్మెల్యే గళ్ళా మాధవి కార్యకర్తలతో ముఖాముఖి కార్యక్రమాన్ని నిర్వహించారు.నియోజకవర్గంలో ప్రతి బుధవారం ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తూ కార్యకర్తల అభిప్రాయాలు, సమస్యలు, సూచనలను స్వీకరిస్తున్నట్లు ఎమ్మెల్యే గళ్ళా మాధవి పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గళ్ళా మాధవి మాట్లాడుతూ ప్రతి బుధవారం రోజున కార్యకర్తలకు అందుబాటులో ఉండి, పార్టీ బలోపేతం కోసం, వారి సమస్యలు తెలుసుకునేందుకు "కార్యకర్తలతో ముఖాముఖి" అనే కార్యక్రమాన్ని ప్రారంభించినట్టు తెలిపారు.ఈ కార్యక్రమం సజావుగా కొనసాగుతుందని, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ సమస్యలను, సూచనలను తెలియజేస్తున్నారని చెప్పారు.

# దేశానికి రైతులే వెన్నుముక -ఆర్ డి ఓ గ్లోరియా



**నేటి సాక్షి,బాపట్ల జిల్లా (కర్లపాలెం) :** దేశానికి రైతులే వెన్నుముక అని రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేస్తుందని ఆర్ డి ఓ గ్లోరియా అన్నారు.కర్లపాలెం మండలం పేరలి రైతు భరోసా కేంద్రంలో రైతన్న కోసం కార్యక్రమంను నిర్వహించారు. ఈ సందర్భంగా గ్లోరియా మాట్లాడుతూ అన్నదాత సు-ఖీభవ ,తక్కువ వడ్డీకి రుణాలు, రైతు కిసాన్,రైతన్న కోసం వంటి సంక్షేమ పథకాలు అందించడం ద్వారా రైతు అభివృద్ధిని ప్రభుత్వం కోరుకుంటుందన్నారు.ఈ కార్యక్రమంలో తహశీల్దార్ షాకిర్ పాషా,ఆర్ ఐ మాధవ కిరణ్ ,డి పి ఎం హుస్సేన్, ప్రకృతి వ్యవసాయం మాస్టర్ ట్రైనర్ శ్రీకాంత్ ,వ్యవసాయాధికారి సుమంత్ కుమార్,మోహిద్దీన్ బేగ్ తదితరులు పాల్గొన్నారు.

# దివ్వాంగుల ఆత్మస్తైర్యాన్ని పెపొందించుకోవాలి

- వికలాంగత్వం కలిగేతే నిరాశ
- పడకుండా మనోదర్యం తో ముందంజలో ఉండాలి.
- జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్.



**నేటి సాక్షి వికారాబాద్ :** దివ్యాంగులలో ఆత్మస్థైర్యాన్ని పెంపొందించుకొని పుట్టుకతో వికలాంగత్వం కలిగితే నిరాశ పడకుండ మనో ధైర్యం తో దృఢ సంకల్పంతో అన్ని రంగాలలో ముదంజ లో ఉండాలని జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్ అన్నారు. బుధవారము అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా మహిళా సమాఖ్య సమావేశము హాలు నందు జిల్లా మహిళ, శిశు, దివ్యాంగులు, వయోవృద్ధులు, ట్రాన్స్ జెండర్ ల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో ముఖ్య అతిదిగా పాల్గొని మాట్లాడుతూ ఏ ప్రభుత్వమైనా సమాజ అభివృది లో అందరికి సమాన హక్కులు కల్పించి పరిరక్షించే విధంగా అంతర్జీతీయ వికలాంగుల దినోత్సవం నిర్వహిస్తున్నామన్నారు. రాజ్యంగా పరంగా ఇచ్చిన హక్కులను సద్వినియోగ పరుచుకొని సమాజ అభివృది లో ముందుకు వెళ్ళాలని ఆకాంక్షించారు. అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవ శుభాకాంక్షలు తెలుపుతూ ప్రభుత్వం దివ్యాంగుల కు హక్కులను కలిపించడం తో పాటు సమాజంలో వారి ప్రతిభను గుర్తించి ప్రోత్సహించడం జరుగుతుందన్నారు. దివ్యాంగుల ఆత్మ స్తైర్యం తో ముందుకు వెళ్ళాలని , ప్రభుత్వం అన్ని విదాలుగా కృషి చేస్తుందని తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామని అన్నారు. ఈ సందర్భంగా దివ్యాంగులు క్రీడలలో గెలుపొందిన విజేతలకు ప్రశంసాపత్రం తో పాటు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో మహిళా శిశు సంక్షేమ అధికారిని కృష్ణవేణి, మెప్మా రవి కుమార్ ,శిశు సంక్షేమ శాఖ సిబ్బంది , దివ్యాంగులు. తదితరులు పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వం మనందరి ప్రభుత్వం



- చంద్రగిరి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో పలువురికి సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే పులివర్తి నాని

**నేటి సాక్షి తిరుపతి (బాదూరు బాల) తిరుపతి రూరల్ డిసెంబర్ 03 :** కూటమి ప్రభుత్వం మనందరి ప్రభుత్వమని , రాష్ట్రం ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నప్పటికీ రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన మాటకు కట్టుబడి ఉందని ఎమ్మెల్యే పులివర్తి నాని తెలిపారు. తిరుపతి రూరల్ మండలం పరిధిలోని తనపల్లి రఘునాథ్ రిసార్ట్స్ లోని నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో బుధవారం తిరుపతి రూరల్,పాకాల, చంద్రగిరి, రామచంద్రాపురం, యర్రావారిపాలెం, చిన్నగొట్టిగళ్ళు మండలాలకు సంబందించిన పలువురికి సిఎంఆర్ఎఫ్ సహాయనిధి ద్వారా సుమారు 37 లక్షల 40 వేల 528 రూపాయలు మంజూరు చేసిన రాష్ట్ర ప్రభుత్వం. అనారోగ్య ,ఇతర సమస్యలతో బాధపడుతున్న విషయం స్థానిక ఎమ్మెల్యే పులివర్తి నాని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్ళారు.తక్షణమే స్పందించిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అనారోగ్య, ఇతర సమస్యలతో బాధప డుతున్న వారికి సీఎంఆర్ఎఫ్ చెక్కులను మంజూరు చేయాలని ఉన్నత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. చెక్కులను బాధిత కుటుంబ సభ్యులకు ఆయా మండల నాయ కులతో కలిసి ఎమ్మెల్యే పంపిణీ చేసారు కష్టకాలంలో ఈ సందర్బంగా లబ్ధిదారులు తమ కుటుంబాలను ఆదుకున్న రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్,ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్, ఎమ్మెల్యే పులివర్తి నానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలోరాష్ట్ర సూక్ష్మ చిన్న, మధ్య తరహా పరిశ్రమల అభివృద్ధి డైరెక్టర్ చిన్నబాబు, రామచంద్రాపురం మండల పార్టీ అధ్యక్షులు మేకల తిరుమలరెడ్డి, కొట్టే నరసింహారెడ్డి, జే డి జగన్,నీలకంఠ చౌదరి, లెక్కల మహేష్ నాయుడు,కోరా హరిప్రసాద్,మోహన్ మురళి,బి కోటీశ్వరరెడ్డి, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ధర్మారంలో ఘనంగా ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం

- సంకల్పం ముందు వైకల్యం అడ్డురాదు - తాహసిల్దార్ శ్రీనివాస్.



**నేటి సాక్షి, ధర్మారం (డిసెంబర్ 3) :** ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా పెద్దపల్లి జిల్లా ధర్మారం మండల కేంద్రంలోని మండల విద్యా వనరుల కేంద్రంలో మండల విద్యాధికారి ప్రభాకర్ ఆధ్వర్యంలో బుధవారం ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దివ్యాంగ పిల్లలకు ఆటల పోటీలు నిర్వహించారు. నలభై మంది దివ్యాంగ పిల్లలు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు. అనంతరం పిల్లలతో ఎంఈఓ ప్రభాకర్ కేక్ కట్ చేయించారు. ఈ కార్యక్రమంలో దివ్యాంగ పిల్లల్లో ఉత్సాహాన్ని ప్రేరేపించడానికి దివ్యాంగ పిల్లల విజయగాథల యొక్క వీడియోలను ప్రదర్శించారు. ముగింపు కార్యక్రమానికి తహసిల్దార్ శ్రీనివాస్ పాల్గొని విద్యార్థులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ.. సంకల్పం ముందు అంగవైకల్యము అడ్డురాదనీ, ప్రపంచంలో చాలామంది దివ్యాంగులు వివిధ రంగాల్లో ఎంతో ప్రతిభను కనబరిచి తనకంటూ ఒక ఉన్నతమైన స్థానాన్ని నిలుపుకొని అందరికీ ఆదర్శంగా నిలుస్తున్నారని అన్నారు. ప్రభుత్వం దివ్యాంగులను అన్ని విధాలుగా ఆదుకోవడానికి సిద్ధంగా ఉందని ప్రభుత్వం కల్పించే అన్నిరకాల సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. దివ్యాంగ పిల్లలను కంటికి రెప్పలా కాపాడి ఎప్పుడు తమకు రక్షణ కల్పిస్తున్న తల్లిదండ్రులకు ప్రత్యేకమైన అభినందనలు తెలియజేసి పాల్గొన్న ప్రతి విద్యార్థికి తహసిల్దార్ చేతుల మీదుగా ప్రత్యేకమైన బహుమతులను అందించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు శ్రీమతి షీలా, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు మల్లారెడ్డి, ఫిజియోథెరపీ డాక్టర్ దిలీప్, వ్యాయామ ఉపాధ్యాయురాలు మమత, ఉపాధ్యాయులు శ్రీనివాస్, ఐఆర్పి రమ్య , ఎంఐఎస్ సునీత, సిసిఓ సురేష్, సిఆర్పిలు కవిత, శ్రీలత, ప్రేమ్ సాగర్, కుమారస్వామి, మెసెంజర్ రాజు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ఎక్సైజ్ చట్టంలోని లొసుగులు సరిదిద్దాలి

- ఏపీ రైతాంగాన్ని ఆదుకోవాలి : లోక్‌సభలో వైసీపీ ఎంపీ గురుమూర్తి



**నేటి సాక్షి తిరుపతి (బాదూరు బాల) న్యూఢిల్లీ, డిసెంబర్ 3:** లోక్‌సభలో ఈరోజు జరిగిన 'సెంట్రల్ ఎక్సైజ్ సవరణ బిల్లు2025పై జరిగిన చర్చలో తిరుపతి ఎంపీ డాక్టర్ మద్దిల గురుమూర్తి పాల్గొన్నారు. ప్రజా ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని పొగాకు ఉత్పత్తులపై పన్నులు విధించడాన్ని సమర్థిస్తూనే, చట్టం అమలులో ఉన్న సాంకేతిక లోపాలపై కేంద్ర ప్రభుత్వాన్ని ఆయన ప్రశ్నించారు.బిల్లుపై ఎంపీ గురుమూర్తి లేవనెత్తిన కీలక ప్రశ్నలు పరిశీలించినట్లయితే – సిగరెట్ల పొడవులో మోసాలు: సిగరెట్ల పొడవును బట్టి పన్నులు మారుతుంటాయి. అయితే, కొన్ని కంపెనీలు సిగరెట్ల పొడవును తక్కువగా చూపి (తప్పుడు డిక్లరేషన్ ద్వారా) పన్ను ఎగ్గొట్టే ప్రమాదం ఉందని, దీనిని అరికట్టడానికి ప్రభుత్వం ఎలాంటి పటిష్ట చర్యలు తీసుకుంటోందని ఎంపీ ప్రశ్నించారు.

**యంత్రాలా? మనుషులా?:**

యంత్రాలతో తయారు చేసే బీడీలను, చేతితో చేసినవిగా చూపి పన్ను రాయితీలు పొందే వారిని ఎలా గుర్తిస్తారని, అటువంటి మోసాలను ఎలా అడ్డుకుంటారని ఆయన ప్రభుత్వాన్ని అడిగారు.

**సరిహద్దులఅక్రమ రవాణా**

తక్కువ పన్ను ఉన్న పొగాకు రకాలను, ఎక్కువ పన్ను ఉన్న చూయింగ్ టొబాకో'గా మార్చి ఒక రాష్ట్రం నుండి మరో రాష్ట్రానికి తరలించే అక్రమాలను ఎలా అరికడతారని ఎంపీ ప్రశ్నించారు. నికోటిన్ ఉత్పత్తులు: మార్కెట్లోకి కొత్తగా వస్తున్న ఓరల్ మరియు ట్రాన్స్‌డెర్మల్ నికోటిన్ ఉత్పత్తులకు సంబంధించిన పన్ను రేట్లను ఎప్పుడు ఖరారు చేస్తారని అడిగారు. ప్రభుత్వ ఆదాయాన్ని కాపాడుతూనే, ప్రజా ఆరోగ్యాన్ని దెబ్బతీసే పొగాకు ఉత్పత్తుల నియంత్రణకు ఈ బిల్లు దోహదపడుతుందని ఎంపీ అభిప్రాయపడ్డారు.ఇదే సమయంలో తుఫాను వల్ల నష్టపోయిన ఏపీ రైతాంగానికి అండగా నిలవాలని, నష్టపరిహారం మరియు పంటల బీమాను వెంటనే అందించాలని ఆయన డిమాండ్ చేశారు.

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..
గురువారం
4 డిసెంబర్ 2025


# కూటమి ప్రభుత్వ పాలనలో అభివృద్ధి శూన్యం

- చంద్రబాబు పాలనలో రైతుల పరిస్థితి అధోగతే..!
- చెప్పినవి ఆచరించరు.. చేసేది ఉండదు..
- వైయస్ జగన్ విమర్శలు..



**నేటి సాక్షి పత్రిక పాత్రికేయులు శర్మ, అన్నమయ్య జిల్లా, డిసెంబర్ 03 :** అన్నమయ్య జిల్లా :-: తాడేపల్లి లోని వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కేంద్ర కార్యాలయం నందు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి, కోడూరు నియోజకవర్గ సమన్వయకర్త, మాజీ శాసనసభ్యులు కోరముట్ల శ్రీనివాసులు, జూపూడి ప్రభాకర్ రావు, విశాఖపట్నం ఒరిజినల్ కో ఆర్డినేటర్ రాజు లు ఏకమై ఆ పార్టీ అధినేత వైయస్ జగన్ మోహన్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిశారు. దుశ్శాలువాలు కప్పి, పుష్పగుచ్ఛ మందించి, ఆయన ప్రతిమతో కూడిన ఫోటో అందజేశారు. ఈ సందర్భంగా కోరుముట్ల శ్రీనివాసులు రైల్వే కోడూరు నియోజవర్గంలో జరుగుతున్న కోటి సంతకాల సేకరణ కార్యక్రమంపై ఆయన దృష్టికి తీసుకెళ్లారు. కోటి సంతకాల సేకరణ కార్యక్రమం సజావుగా సాగిందని జగన్ కు వివరించారు. కూటమి ప్రభుత్వ పాలనలో అభివృద్ధి శూన్యమేనని అన్నమయ్య జిల్లా ఎలాంటి అభివృద్ధికి నోచుకోలేదని కొరుముట్ల శ్రీనివాసులు దుయ్యబట్టారు. ముఖ్యంగా నియోజకవర్గ వ్యాప్తంగా బొప్పాయి, మామిడి, అరటి, రైతులకు గిట్టుబాటు ధరలు లేక అల్లాడుతున్నారని కూటమి ప్రభుత్వా నేతలు రైతులపై కొద్దిగా కూడా కనికరించకుండా వ్యవహరి స్తున్నారని కూటమి ప్రభుత్వ పాలనలో రైతుల పరిస్థితి అధో గతేనని వైయస్ జగన్ విమర్శించారు. రైల్వే కోడూర్ ప్రాంత రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను వైయస్ జగన్ కు వివరించారు.

# రౌడీ షీటర్లు, పాత నేరస్థులపై నిరంతర నిఘా



- చట్ట వ్యతిరేక కార్యకలాపాలలో పాల్గొనకుండా సంబంధిత పోలీస్ అధికారులు తగిన విధంగా కౌన్సిలింగ్ నిర్వహించాలి
- రౌడీ షీటర్లు నేర ప్రవృత్తిని విడనాడి సత్ప్రవర్తనతో మెలగాలి
- జిల్లా ఎస్పీ బి. ఉమామహేశ్వర్

**నేటి సాక్షి,బాపట్ల జిల్లా ప్రతినిధి :** రౌడీ షీటర్లు నేర ప్రవృత్తిని విడనాడి సత్ప్రవర్తనతో మెలగాలని, అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ బి.ఉ మామహేశ్వర్, ఐపీఎస్ హెచ్చరించారు. బుధవారం జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయం నుండి జిల్లాలోని పోలీసు అధికారులతో ఆయన జూమ్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. జిల్లా పరిధిలోని పాత నేరస్తులు, రౌడీ షీటర్లు, చెడు నడత కలిగిన వ్యక్తులు నేరప్రవృత్తి విడనాడి సత్ప్రవర్తనతో సమాజంలో మెలగేందుకు తీసుకోవాల్సిన చర్యలపై పలు సూచనలు చేశారు. జిల్లాలోని పోలీసు స్టేషన్ల పరిధిలో రౌడీ షీటర్లు ఎంతమంది ఉన్నారు, వారు ఏ నేరాలకు పాల్పడటంతో రౌడీ షీట్లు తెరవబడ్డాయి, వారిలో ఎంతమంది సత్ప్రవర్తనతో ఉన్నారు, ఎంతమంది చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే అవకాశముంది, వారి జీవన విధానం, ఎక్కడ నివాసముంటున్నారు, సత్ప్రవర్తన కోసం నిర్వహించే కౌన్సెలింగ్‌కు వారు హాజరవుతున్నారా లేదా, హాజరుకాకుంటే కారణం ఏమిటి, ఆ సమయంలో వారు ఎక్కడ ఉన్నారు వంటి విషయాలను గురించి ఎస్పీ ఆరా తీశారు. జిల్లాలో శాంతిభద్రతలను పరిరక్షిస్తూ ప్రశాంత వాతావరణం కల్పించి ప్రజలకు మెరుగైన సేవలు అందించడమే పోలీసు శాఖ ముఖ్య కర్తవ్యమని జిల్లా ఎస్పీ గారు పేర్కొన్నారు. అందుకు అనుగుణంగా పోలీసు అధికారులు తమ స్టేషన్ల పరిధిలో ఉన్న పాత నేరస్థులు, చెడు నడత కలిగిన వ్యక్తులు, రౌడీ షీటర్లపై నిరంతర నిఘా ఉంచాలని సూచించారు. వారు గతంలో ఎటువంటి నేరాలకు పాల్పడ్డారు, ప్రస్తుతం వారి జీవన విధానం ఎలా ఉందో తెలుసుకోవాలని, చెడు నడత కలిగిన వ్యక్తుల కదలికలపై దృష్టి సారించాలని తెలిపారు. వారు ఎటువంటి వ్యక్తులను కలుస్తున్నారు, వారికి ఏదైనా చరిత్ర ఉన్నదనే అంశాలను కూడా విశ్లేషించాలన్నారు. ఏదైనా చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడతారు, లేదా పాల్పడే అవకాశం ఉందని ముందస్తు సమాచారం తెలిస్తే వెంటనే వారికి తగిన కౌన్సెలింగ్ నిర్వహించి, వారు ఎటువంటి చట్ట వ్యతిరేక కార్యకలాపాలలో పాల్గొనకుండా ముందస్తు చర్యలలో భాగంగా బైండోవర్ చేయాలన్నారు. బైండోవర్ నిబంధనలు ఉల్లంఘించినట్లయితే షోకాజ్ నోటీసులు జారీ చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని తెలిపారు.గత పది సంవత్సరాల క్రితం నుండి ఇప్పటి వరకు జరిగిన నేరాలలో నిందితులుగా ఉన్న వ్యక్తులు మళ్లీ నేర కార్యకలాపాలకు పాల్పడే అవకాశం ఉంటే వారిని గుర్తించి, అవసరమైతే వారి పై రౌడీ షీట్ తెరవాలన్నారు. స్టేషన్ పరిధిలోని రౌడీ షీటర్లు వేరే స్టేషన్ పరిధిలో నివసిస్తే లేదా వేరే జిల్లాలకు వలస వెళ్ళితే, ఆ సమాచారం సంబంధిత ఎస్‌హెచ్‌ఓలకు తెలియజేయాలని పోలీస్ అధికారులకు తెలిపారు. పల్లె నిద్ర, గ్రామ సందర్శన వంటి కార్యక్రమాలను సమర్థవంతంగా నిర్వహించడం ద్వారా చెడు నడత కలిగిన వ్యక్తుల కదలికలను సులభంగా తెలుసుకోవచ్చని పేర్కొన్నారు. రౌడీ షీటర్లు, పాత నేరస్థులు నేరం చేయాలనే ఆలోచన కూడా రాకుండా ఉండేవిధంగా కౌన్సెలింగ్ నిర్వహించాలని ఆదేశించారు. పాత నేరస్థులు లేదా రౌడీ షీటర్లు ఏదైనా చట్టవ్యతిరేక కార్యకలాపాలలో పాల్గొంటే సంబంధిత పోలీసు అధికారులే బాధ్యత వహించవలసి వస్తుంది హెచ్చరించారు. జిల్లాలో శాంతిభద్రతలను కాపాడే ప్రధాన ఉద్దేశ్యంతో చెడు నడత కలిగిన వ్యక్తులు, రౌడీ షీటర్లు, పాత నేరస్థులకు కౌన్సెలింగ్ నిర్వహించడం జరుగుతోందని పేర్కొన్నారు. వారు సత్ప్రవర్తనతో మెలగడం సమాజానికి ఉపయోగకరమని తెలిపారు. పోలీసు శాఖ ఆదేశాలను ఉల్లంఘించి ఎవరైనా చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడినట్లయితే కఠిన చర్యలు తప్పవని, అవసరమైతే పీడీ చట్టాన్ని ప్రయోగించడానికి కూడా వెనుకాడబోమని హెచ్చరించారు. నేర ప్రవృత్తిని విడనాడి గౌరవప్రదమైన జీవితం గడపాలనుకునే వారికి పోలీసు శాఖ అండగా ఉంటుందని ఎస్పీ భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో చీరాల డిఎస్పీ ఎం.డి. మోయిన్, రేపల్లె డిఎస్పీ ఏ.శ్రీనివాసరావు, సీసీఎస్ డిఎస్పీ పి.జగదీష్ నాయక్, ఎస్.బి., డిసిఆర్బి సిఐలు, జిల్లాలోని సిఐలు, ఎస్సైలు పాల్గొన్నారు.

# అన్నదాతకు అండగా చంద్రన్న ప్రభుత్వం

- రైతులకు వెన్నుదన్నుగా నిలిచేలా ఎఫ్ పిఓలు
- రైతులకు ఏ కష్టం రానివ్వం అండగా ఉంటాం
- బర్లీ రైతులును ఆదుకున్న ఘనత ప్రభుత్వానిదే
- రైతు సంక్షేమానికి పెద్దపీట వేస్తాం
- సమస్యలు పరిష్కరించేలా ఎఫ్ పిఓలతో సంఘటితం
- పంటలకు మద్దతు ధర, పథకాలు పునరుద్ధరణ
- రైతన్నా మీ కోసంలో ఎమ్మెల్యే ఏలూరి



**నేటి సాక్షి,బాపట్ల జిల్లా (పర్చూరు) :** అన్నదాతకు చంద్రన్న సారధ్యంలో కూటమి ప్రభుత్వం వెన్నుదన్నుగా ఉంటుందని, ఎఫ్‌పిఓలు రైతుకు బల రైతు బలమే రాష్ట్ర బలం అన్న నినాదంతో ప్రభుత్వం కదులుతోందని ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు పేర్కొన్నారు. బుధవారం చిన్నగంజాం రైతు భరోసా కేంద్రంలో రైతన్నా మీ కోసం కార్యక్రమంలో ఎమ్మెల్యే ఏలూరి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్‌లో ప్రతి రైతు కుటుంబానికి విశ్వాసం కలిగించే ప్రభుత్వం ఏదైనా ఉందంటే అది ప్రస్తుతం పనిచేస్తున్న చంద్రన్న ప్రభుత్వం మాత్రమే అన్నారు. రైతు సమస్యలను అర్థం చేసుకుని, సమయానుకూల నిర్ణయాలు తీసుకుంటూ, పంట పండించడం నుంచి మార్కెట్‌లో అమ్మకం వరకు అన్నింటిలోనూ రైతుకు తోడుగా నిలుస్తోందన్నారు. ప్రభుత్వం రైతులు పండించిన ప్రతి పంటకు గిట్టుబాటు ధర కల్పిస్తుందని పేర్కొన్నారు. రైతు సంక్షేమానికి ప్రభుత్వం ప్రతినిత్యం పని చేస్తుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. రైతు సంతోషమే గ్రామాభివృద్ధికి మూలం అని ఎమ్మెల్యే పేర్కొన్నారు

## రైతుల వెన్నుదన్నుగా ఎఫ్‌పిఓలు

రైతు సమస్యల పరిష్కారమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పని చేస్తుందని ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు పేర్కొన్నారు. రైతుల అనిశ్చితి, మధ్యవర్తుల దోపిడీ నేపథ్యంలో ప్రభుత్వం ఎఫ్‌పిఓల (Farmer Producer Organizations)ను బలోపేతం చేస్తూ రైతులను సంఘటితం చేస్తోందని పేర్కొన్నారు. మన నియోజకవర్గంలో కూడా రైతులను సంఘటితం చేసేందుకు ఫార్మర్ ప్రొడ్యూసర్ ఆర్గనైజేషన్ ఏర్పాటు చేస్తున్నట్లు వెల్లడించారు. గ్రామస్థాయిలో రైతులందరిని ఒకే అంబరంలోకి తీసుకువస్తూ, విత్తనాలు, ఎరువులు, పురుగుమందులు సరసమైన ధరకే అందేలా, పంటలకు న్యాయమైన ధర దక్కేలా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.

## బర్లీ రైతుల పక్షాన నిలిచిన ఘనత

నల్లబర్లీ బర్లీ రైతులు ఇబ్బందుల్లో ఉన్న సమయంలో ముందడుగు వేసి వారిని ఆదుకోవడం కూడా సీఎం చంద్రబాబు ప్రభుత్వ గొప్పతనం అన్నారు. బర్లీ టొబాకో కొనుగోళ్లలో ఆలస్యం, ధరల పడిపోవడం , పొగాకు కంపెనీలు కొనుగోలు చేయకపోవడంతో రైతులను ఆందోళనకు గురిచేసినప్పటికీ, ప్రభుత్వం జోక్యం చేసుకొని సమయానికి చర్యలు తీసుకోవడంతో రైతులలో నమ్మకం పెరిగిందన్నారు. ఇచ్చిన మాట ప్రకారం నల్లబర్లీ కొనుగోలు చేశామని వెల్లడించారు.

## రైతు అభివృద్ధే రాష్ట్ర అభివృద్ధి

రైతులు పండించిన ప్రతి పంటకు మద్దతు ధర కల్పిస్తూ గత ప్రభుత్వంలో నిర్వీర్యాని గురైన అనేక పథకాల పునరుద్ధరణ వరకూ సమగ్ర చర్యలు చేపట్టామన్నారు. చంద్రన్న ప్రభుత్వం రైతు సంక్షేమానికి పెద్దపీట వేస్తోందన్నారు. పలు యంత్ర పరికరాలు సూక్ష్మ పోషకాలు, డ్రిప్ ఇరిగేషన్ వంటి అనేక పథకాలను అమలు చేసి రైతులకు అండగా నిలిచామన్నారు. పంట బీమా, మార్కెట్ యార్డుల ఆధునీకరణ, ప్రకృతి వ్యవసాయాన్ని ప్రోత్సహిస్తూ ప్రభుత్వం రైతు రాజ్యం దిశగా అడుగులు వేస్తుందన్నారు.ప్రభుత్వం తీసుకుంటున్న మౌలిక నిర్ణయాలు రాబోయే పది సంవత్సరాల వ్యవసాయాభివృద్ధికి పునాది వేస్తున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో మాల కార్పొరేషన్ చైర్మన్ పెద్దపూడి విజయ్ కుమార్ ,మార్కెట్ కమిటీ చైర్మన్ గుంజి వెంకటరావు, నియోజకవర్గ ప్రత్యేక అధికారి లవన్న, డి ఎల్ డి ఓ పద్మావతి ,తాసిల్దార్ ప్రభాకర్, ఎంపీడీవో ధనలక్ష్మి ,ఏవో చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# సమ్మక్క సారలమ్మ దేవాలయాన్ని దర్శించుకున్న కూన శ్రీనివాస్ గౌడ్



**నేటి సాక్షి కుత్బుల్లాపూర్ డిసెంబర్ 03:** శ్రీ మేడారం సమ్మక్క సారలమ్మ దేవిలా దర్శనానికి వెళ్తున్న సమయంలో హనుమకొండ ప్రేమ్ నగర్ కాలనీని సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా శాలువాతో సన్మానించిన పరకాల మాజీ మున్సిపల్ చైర్మన్ సోద రామకృష్ణ వారితోపాటు విచ్చేసిన కుత్బుల్లాపూర్ నియోజక వర్గ సీనియర్ నాయకులు బాలప్ప,చిటికేసి సదాశివుడు గార్లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలకు టివి అందించిన...

**శ్రీలక్ష్మీ మొబైల్స్ అధినేత ప్రసాద్**



**నేటి సాక్షి తిరుపతి (బాదూరు బాల) వెదురు కుప్పం :** వెదురు కుప్పం మండలం పచ్చికాపురం పంచాయతీ పరిధిలోని చిన్న పోటిజేను ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు 15 వేల రూపాయల విలువైన"టివి" ని పచ్చికాపల్లం శ్రీలక్ష్మీ మొబైల్స్ అధినేత ప్రసాద్ అందజేశారు తమ పాఠశాలలో చదువుతున్న పేద విద్యార్థులకు మానవతా దృక్పథంతో టివి ని బహుకరించిన ప్రసాద్ ను ఆ పాఠశాల ఉపాధ్యాయులు ఘనంగా సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు ప్రభుత్వ పాఠశాల అభివృద్ధికి ఇలాంటి దాతలు ముందుకు రావాలని కోరారు

# అందరికీ అందుబాటులో బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్



**నేటి సాక్షి కుత్బుల్లాపూర్ డిసెంబర్ 03 :** ఈరోజు పేట్ బషీరాబాద్ లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి చెందిన పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, సంక్షేమ సంఘాల సభ్యులు, మహిళా నాయకురాలు, కార్యకర్తలు, అభిమానులు బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ని కలిసి పలు ఆహ్వానాలు, వినతులు అందజేయగా సానుకూలంగా స్పందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.ప్రజల సంక్షేమం, కుత్బుల్లాపూర్ నియోజకవర్గ అభివృద్ధే పరమావధిగా పనిచేస్తున్నామన్నారు.

# కుత్బుల్లాపూర్ లో జాగృతి జనం బాట



**నేటి సాక్షి కుత్బుల్లాపూర్ డిసెంబర్ 03 :** జాగృతి జనం బాటలో భాగంగా ఈ నెల డిసెంబర్ 5వ తారీకు న తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు శ్రీమతి కల్వకుంట్ల కవిత ఆధ్వర్యంలో జరిగే జాగృతి జనం బాట - ప్రజా సమస్యలు పై పోరాటం, ప్రజలతో మమేకం కార్యక్రమం ఆహ్వాన పత్రిక, పోస్టర్ లను ఆవిష్కరించిన కుత్బుల్లాపూర్ నియోజకవర్గం జాగృతి నాయకులు.

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..



# దివ్యాంగుల అభ్యున్నతి,సంక్షేమానికి ప్రాధాన్యం

- మహిళా సంఘాల స్ఫూర్తితో ఆర్థిక విప్లవం దిశగా దివ్యాంగుల గ్రూపులు
- స్టాల్స్ ను పరిశీలించిన ఎమ్మెల్యే ఏలూరి
- అవసరమైన సహాయక పరికరాల పంపిణీ
- నిత్యవసర సరుకులు అందజేత
- ప్రపంచ దివ్యాంగుల దినోత్సవంలో ఎమ్మెల్యే ఏలూరి



**నేటి సాక్షిబీబాపట్ల జిల్లా (పర్చూరు) :** మహిళా సంఘాల స్ఫూర్తితో దివ్యాంగుల గ్రూపులు కూడా తమ స్వయం సంఘాలను బలోపేతం చేసుకుని ఆర్థిక విప్లవం దిశగా ముందుకు సాగుతున్న తీరు అభినందనీయమని ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు పేర్కొన్నారు. బుధవారం ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం కార్యక్రమంలో భాగంగా చిన్నగంజాం మండల కేంద్రంలో జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన దివ్యాంగులతో ఆయన ఆప్యాయంగా ముచ్చటిస్తూ, వారి అవసరాలు, సమస్యలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దివ్యాంగులు సమాజంలో అత్యంత పట్టుదలతో జీవితం గెలిచే యోధులు అని, వారి ఆర్థిక–సామాజిక అభివృద్ధికి ప్రభుత్వం పోషించే పాత్ర ఎంతో కీలకమని ఎమ్మెల్యే ఏలూరి పేర్కొన్నారు. స్వయం సహాయక సమూహాల తరహాలో దివ్యాంగులకు ప్రత్యేక మద్దతు, రుణాలు, శిక్షణలు, ఉపాధి అవకాశాలను ప్రభుత్వం మరింత విస్తృతంగా అందించడానికి కట్టుబడి ఉన్నామని స్పష్టం చేశారు.దివ్యాంగుల సంక్షేమం మా ప్రభుత్వానికి అత్యంత ప్రాధాన్య అంశం ఉపాధి, విద్య, ఆరోగ్యం, పింఛన్ల పెంపు, నైపుణ్యాభివృద్ధికి ప్రత్యేక కార్యక్రమాలు అమలు చేస్తున్నారు.గ్రామ స్థాయిలో దివ్యాంగులు ఎదుర్కొనే సమస్యలను పరిష్కరించేందుకు ప్రత్యేక యంత్రాంగాన్ని బలోపేతం చేస్తున్నామని తెలిపారు. మహిళ ఆర్థిక శక్తి పెరిగేలా వారిని నమ్మి వారికి ఎన్నో అవకాశాలు కల్పిస్తూ, ఆర్థిక విప్లవానికి నాంది పలికిన వ్యక్తి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అని కొనియాడారు. దివ్యాంగులు తయారు చేసిన వస్తువులను అభినందిస్తూ, ప్రభుత్వ సహకారంతో మరిన్ని అవకాశాలు కల్పించేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు.అంతర్జాతీయ దివ్యంగుల దినోత్సవాన్ని పురస్కరించుకుని వారి విశిష్టతను చాటుకుంటం ఎంతో గర్వించదగ్గ విషయం అన్నారు. దివ్యాంగులకు ఉపయోగపడే వస్తువులు అందించడం కూటమి ప్రభుత్వం ఏర్పడిన వెంటనే దివ్యాంగులకు రూ. 6వేల పెన్షన్ పెంచడం జరిగిందన్నారు. పెరిగిన పెన్షన్ తో రోజువారి ఖర్చులకు ఇవి ఎంతగానో ఉపయోగపడుతాయని తెలిపారు. నియోజకవర్గ ప్రత్యేక అధికారి లవన్న మాట్లాడుతూ దివ్యాంగులు వారి కాళ్ళ మీద వారు నిలబడేలా బడ్డీ కొట్టు పెట్టుకోవటం, పడ్లు, కూరగాయలు వండి చిన్నచిన్న వ్యాపారాలు చెయ్యటం, ఆటో నడపడం వాటి మీద వ్యాపారాలు చేయటం, గ్రామాల్లో ఇంటర్నెట్ సెంటర్లు ఏర్పాటు చేసుకోవడం ఇలా ఎన్నో రంగాల్లో దివ్యాంగులు రాణించడం గర్వించదగ్గ విషయం అన్నారు.

### అవసరమైన పరికరాల పంపిణీ - లబ్ధిదారులకు రుణాల మంజూరు

కార్యక్రమంలో పలువురు దివ్యాంగులకు ప్రభుత్వం అందించే వివిధ సహాయక పరికరాలను పంపిణీ చేశారు. అందులో భాగంగా చేతి కర్రలు,నడుం బెల్టులు,వీల్ చెయిర్లు,మెడ పట్టీలు,మోకాలు పట్టీలు,రైల్వే పాసులు,నిత్యవసర సరుకుల కిట్లు అలాగే స్వయం ఉపాధి కోసం 10 మంది లబ్ధిదారులకు మొత్తం రూ.20 లక్షల విలువైన రుణాలు అందజేశారు. ఈ రుణాలు దివ్యాంగులు ఆత్మనిర్భరులుగా మారేందుకు ఎంతో సహాయపడతాయని ఎమ్మెల్యే ఏలూరి పేర్కొన్నారు.

### ఎస్సీ కార్పొరేషన్ ఛైర్మన్ విజయ్

కూటమి ప్రభుత్వం ఏర్పడిన వెంటనే వికలాంగులకు పెన్షన్ పెంచడం మొదలు ఎన్నో గొప్ప కార్యాలు చేయడం జరిగిందని తెలిపారు.మండలంలో వికలాంగులను గుర్తించి వారికి మేలు చేయాలని ఇంతమందికి ఇన్ని రకాల పరికరాలు ఇవ్వడం గొప్ప విషయమని మండల వెలుగు అధికారులను అభినందించారు.ఏ యం సి ఛైర్మన్ గుంజి వెంకట్రావు మాట్లాడుతూ వికలాంగులకు వారికి అవసరమైన పనిముట్లు ప్రభుత్వం ద్వారా మరియు దాతలు ద్వారా ఇవ్వటం గౌరవించదగ్గర విషయం అని తెలిపారు.30 దశాబ్దల నుంచి తీవ్ర సమస్యగా ఉన్న రాజుబంగారుపాలెం- పెదగంజం గ్రామాల మధ్య వారధి నిర్మాణం, ఎమ్మెల్యేగా సాంబశివరావు ఎన్నికైన వెంటనే వంతెన నిర్మాణం చేశారని పేర్కొన్నారు . కష్టాలు వస్తే నేనున్నానని అని ముందుకు వచ్చే ఏకైక వ్యక్తి ఎమ్మెల్యే ఏలూరి అన్నారు. పొగాకు పంట కొనుగోలు విషయంలో సీఎం చంద్రబాబు అధికారులను, మంత్రులను ఒప్పించి పొగాకు పంట కొనుగోలు చేయించిన ఒకే వ్యక్తి ఎమ్మెల్యే ఏలూరి అన్నారు.ఏపీఎం సుబ్బారావు మాట్లాడుతూ మండలంలో 450 దివ్యాంగులు ఉన్నరని, వీరందరికీ లోన్స్ ఇప్పించటం జరిగిందని, గత ఏడాది CIF ద్వారా 30 లక్షల రూపాయల లోన్స్ ఇవ్వటం జరిగిందని తెలిపారు.మండలంలోని ఉన్న వికలాంగులందరికీ అవసరమైన పనిముట్లు 100% ఇవ్వడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు నాయుడు హనుమంతరావు, ఆజాద్, సుబ్బారెడ్డి, భాస్కర్ రెడ్డి, కొండలు, లక్ష్మి, సంధ్య, రామాంజనేయులు, సత్యం, సందు శీను, తదితరులు పాల్గొన్నారు.

# అయ్యప్ప స్వామి మహా పడి పూజా కార్యక్రమంలో పాల్గొన్న...

### కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నాయకులు శంభీపూర్ క్రిష్ణ



**నేటి సాక్షి కుత్బుల్లాపూర్ డిసెంబర్ 03:** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కొంపల్లి మున్సిపాలిటీ పరిధి దూలపల్లిలోని రామాలయం ఆలయంలో శ్రీ బర్మా వెంకటేష్ మరియు అయ్యప్ప స్వాములు వారు ఏర్పాటు చేసుకున్న అయ్యప్ప స్వామి మహా పడి పూజా కార్యక్రమంలో పాల్గొన్న కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నాయకులు శంభీపూర్ క్రిష్ణ .. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అయ్యప్ప స్వామి మహా పడి పూజా కార్యక్రమంలో పాల్గొనటం ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ చింతల దేవేందర్, తాజా మాజీ కౌన్సిలర్ డప్పు కిరణ్, దుండిగల్ మునిసిపల్ యూత్ అధ్యక్షులు మైసిగారి శ్రీకాంత్, నాయకులు యాదగిరి, మంత్రి రఘునాథ్, రాకేష్, బర్మా రాజు, నాగరాజు, మహేష్ యాదవ్, పవన్ యాదవ్, సుదర్శన్, శేఖర్ యాదవ్, చరణ్, మరియు స్థానిక నాయకులు, అయ్యప్ప స్వాములు తదితరులు పాల్గొన్నారు...

# శ్రీకాంత చారి వర్ధంతి వేడుకలు



**నేటి సాక్షి, జగిత్యాల ప్రతినిధి: ( గుండ ప్రశాంత్ గౌడ్ ) :** గొల్లపల్లి మండల కేంద్రంలో తెలంగాణ మలిదశ ఉద్యమంలో చురుగ్గా పాల్గొని ఆత్మబలిదానం చేసుకున్న తొలి అమరుడు శ్రీ కాసోజు శ్రీకాంత చారి 16 , వ వర్ధంతి వేడుకలు గొల్లపల్లి పట్టణ గాయత్రీ మాత విశ్వబ్రాహ్మణ సంఘం ఆద్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షుడు పోలుకల రాజగణేష్ మాట్లాడుతూ శ్రీకాంత చారి ఉస్మానియ కళాశాల విద్యార్థి దశనుండే తెలంగాణ సాధన కోసం ఉద్యమిస్తున్న సమయంలో తెలంగాణ వస్తే మన ఉద్యోగాలు మనకు మన సంపద మనకు మన వాటా మనకు వస్తాయని విద్యార్థి దశ నుంచే పోరాటం చేస్తూ ఇక తెలంగాణ రాదేమో అన్న భయం తో హైదరాబాద్ ప్రధాన కూడలి వద్ద పెట్రోల్ తో నిప్పు అంటించుకుని మృత్యువు తో 5 రోజులు పోరాడి చివరికి ప్రాణాలు అర్పించిన తొలి అమరుడు అని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో విశ్వబ్రాహ్మణ సంఘం ప్రధాన కార్యదర్శి దేవరకొండ కరుణాకర్ కోశాధికారి ఎదులాపురం భాస్కరా చారి గౌరవ అధ్యక్షులు తాడురి సత్యనారాయణ , శ్రీకోటి భూమయ్య, ఎదులపురం లక్ష్మణా చారి, సజ్జనపు అశోక్, రాగి రాజేంద్రప్రసాద్, దుంపేటి శ్రీనివాస్, శ్రీకోటి నీలకంఠం మారుపాక రాజన్న సంఘ సభ్యులు అందరూ పాల్గొన్నారు

# లంచం అడగడం, తీసుకోవడం నేరం

### లంచం అడిగితే 1064 కు పిర్యాదు చేయండి-జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి




**నేటిసాక్షి, నల్లగొండ :** లంచం అడగడం, తీసుకోవడం చట్టరీత్య నేరం అని నల్లగొండ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. ఈ నెల 3 నుండి 9 వరకు నిర్వహించనున్న తెలంగాణ ఏసీబీ వారోత్సవాలలో భాగంగా మంగళవారం ఆమె కలెక్టర్ కార్యాలయంలో లంచం నేరమని తెలిపేలా రూపొందించిన గోడ పత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, పరిపాలనలో పారదర్శకత అవసరమని, ఎవరైనా ప్రభుత్వ అధికారి, ఉద్యోగి లంచం అడిగితే వెంటనే 1064 టోల్ ఫ్రీ నెంబర్ కు కాల్ చేసి తెలియజేయాలని ఆమె తెలిపారు. కాల్ చేసిన వారి పేరును గోప్యంగా ఉంచడం జరుగుతుందని, అవినీతిని అరికట్టడంలో ప్రతి ఒక్కరు సహకరించాల్సిన అవసరం ఉందని అన్నారు. అవినీతిని అరికట్టడంలో భాగంగా సోషల్ మీడియా ద్వారా కూడా ఫిర్యాదు చేయవచ్చుని, వాట్సాప్ నంబర్ 9440 446106

# చంద్రగిరిలో గంగమ్మ జాతరలకు 'చెవిరెడ్డి సారె'



- సారెను తీసుకువచ్చి సమర్పించిన చెవిరెడ్డి హర్షిత్‌రెడ్డి
- గంగమ్మల జాతర నిర్వహణకు లక్ష రూపాయలు వితరణ
- నాలుగు చోట్ల రూ.25 వేలు చొప్పున పినపెద్దలకు అందజేత

**నేటి సాక్షి తిరుపతి (బాదూరు బాల) :** చంద్రగిరిలో గంగమ్మ జాతరలకు చెవిరెడ్డి కుటుంబీకులు సారెను అందించారు. ప్రతి మూడేళ్లకు ఒకసారి నిర్వహించే నాలుగు గంగమ్మల జాతరకు తుమ్మలగుంట శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామి ఆలయం నుంచి చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి కుటుంబీకులు సారెను తీసుకువచ్చి సమర్పించడం ఆనవాయితీ. ఆ మేరకు బుధవారం ఉదయం చంద్రగిరి పట్టణంలోని నాలుగు గంగమ్మలకు సారెను సమర్పించారు. రాష్ట్ర వైఎస్ఆర్‌సీపీ విద్యార్థి విభాగం వర్కింగ్ ప్రెసిండెంట్ చెవిరెడ్డి హర్షిత్‌రెడ్డి సారెను తెచ్చి గ్రామంలోని పినపెద్దలకు అందించారు. ముందుగా దాసరి వీధికి చేరుకున్న ఆయనకు స్థానిక వైఎస్ఆర్‌సీపీ నాయకులతో పాటు పినపెద్ద శ్రీనివాసులు స్వాగతం పలికారు. అనంతరం అమ్మవారి దర్శనం చేయించగా జాతర నిర్వహణ ఖర్చులకు రూ.25వేలు అందించారు. ఆ తరువాత జమండ్లవీధిలో కొలువైన గంగమ్మ తల్లికి సారెను అందించి పినపెద్ద మొక్కల రాజారెడ్డికి రూ.25వేలు అందించారు. అనంతరం ఆకుతోటవీధిలోని గంగమ్మను దర్శించి పినపెద్ద విరూపాక్షి శంకర్‌రెడ్డి చేతికి రూ.25వేలు అందించారు. చివరగా దిగువవీధికి చేరుకుని అమ్మవారిని దర్శించుకున్న తరువాత పినపెద్ద పాకాల సతీష్‌రెడ్డి చేతికి రూ.25వేలు అందజేశారు. అనంతరం చెవిరెడ్డి హర్షిత్‌రెడ్డి మాట్లాడుతూ ప్రతి ఏటా నాలుగు గంగమ్మలకు జాతర నిర్వహించినపుడు సారె తీసుకువచ్చి సమర్పించడంతో పాటు జాతర ఖర్చులకు కొంత మేరకు నగదు వితరణ చేయడం జరుగుతుందన్నారు. అందులోభాగంగానే జాతరకు సారె సమర్పణ చేసినట్టు చెప్పారు. చంద్రగిరి ప్రజలందరు పట్ల గంగమ్మ చల్లని చూపు కలగాలని ప్రార్థించినట్టు వెల్లడించారు. ఆ తరువాత చంద్రగిరి పట్టణంలో నివాసముంటున్న పలువురు వైఎస్ఆర్‌సీపీ నేతల ఆహ్వానం మేరకు వారి ఇళ్లకు వెళ్లి ఆతిథ్యం స్వీకరించారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎగిరేది వైయస్ఆర్‌సీపీ జెండానే

- వైయస్ఆర్‌సీపీ విజయంతో కూటమి ప్రభుత్వానికి బుద్ధిరావాలి.. వైయస్ అవినాష్ రెడ్డి



**నేటి సాక్షి పత్రిక పాత్రికేయులు శర్మ, అన్నమయ్య జిల్లా, డిసెంబర్ 03 :** అన్నమయ్య జిల్లా :-:కూటమి ప్రభుత్వ పాలనలో అన్ని వర్గాలకు అన్యాయం చేసిందని వైయస్ఆర్‌సీపీ ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి మండిపడ్డారు. పులివెందుల జడ్పీటీసీ ఎన్నికల్లో టీడీపీ గూండాలు దౌర్జన్యం చేశారని ఆయన ఆరోపించారు. బుధవారం పార్టీ సంస్థాగత నిర్మాణంపై పులివెందులలో వైయస్ఆర్‌సీపీ అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు ముఖ్య అతిథులుగా పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సతీష్ రెడ్డి, మున్సిపల్ ఛైర్మన్ వరప్రసాద్, వైయస్ఆర్‌సీపీ నేత వైఎస్ మదన్‌మోహన్‌రెడ్డి పాల్గొన్నారు. గ్రామ, వార్డు, మండల స్థాయిలో పార్టీ బలోపేతానికి పార్టీ నేతలు సూచనలు ఇచ్చారు. ఈ సందర్భంగా వైయస్ అవినాష్‌రెడ్డి మాట్లాడుతూ పోలీసులు బాధితులపైనే తిరిగి కేసులు పెట్టడం నీచ సంస్కృతి అంటూ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో వైయస్ఆర్‌సీపీ జెండా ఎగరేస్తామన్నారు. వైయస్ఆర్‌సీపీ విజయంతో కూటమి ప్రభుత్వానికి బుద్ధిరావాలని అవినాష్‌రెడ్డి అన్నారు. కమిటీల ఎంపిక విషయంలో ప్రతి నాయకుడు, కార్యకర్త ఎంతో కష్టపడి, ఇష్టపడి పనిచేయాలని ఆయన పిలుపునిచ్చారు. మన పార్టీ ఇన్ని సంవత్సరాలుగా గట్టిగా మనుగడ సాగించిందంటే అది దివంగత నేత వైయస్ఆర్ ఆశీస్సులు, జగనన్న ప్రజాదరణ, ముఖ్యంగా కార్యకర్తల రెక్కల కష్టమని అవినాష్‌రెడ్డి పేర్కొన్నారు. "చంద్రబాబు ప్రభుత్వంలో రైతులకు ఇన్‌పుట్ సబ్సిడీ, పంటల బీమా ఇచ్చే పరిస్థితి లేదని నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి, మహిళలకు ఏడాదికి 18 వేలు వంటి పథక పథకాలను అటకెక్కించారని పులివెందులలో మెడికల్ కాలేజీ 50 సీట్లను వెనక్కు పంపిన నీచమైన ప్రభుత్వం ఏదైనా ఉందా అంటే అది కూటమి ప్రభుత్వమేనని పులివెందుల ప్రాంతంలో అరటి రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని వైఎస్ జగన్ హయాంలో నిర్మించిన అరటి కోల్డ్ స్టోరేజ్‌ని ఈ ప్రభుత్వం నిర్వీర్యం చేస్తోందని ప్రజల వద్దకెళ్లి ఓట్లు అడిగే పరిస్థితి టీడీపీ నాయకులకు లేదన్నారు. అందుకే ఆ పార్టీ నాయకులు క్రైంను నమ్ముకున్నారని పులివెందుల జడ్పీటీసీ ఎన్నికల్లో పోలీసుల అండతో యథేచ్ఛగా టీడీపీ గుండాలు దౌర్జన్యాలు చేశారని వైయస్ అవినాష్ రెడ్డి ఆరోపించారు. వైఎస్ఆర్‌సీపీ ఎమ్మెల్సీ రమేష్ యాదవ్‌తో పాటు ఇతర నాయకులను దాడులు చేసి పెట్రోల్ పోసి నిప్పు పెట్టే పరిస్థితి అందరూ చూశారని అయినా కూడా పోలీసులు బాధితులపైనే తిరిగి కేసులు పెట్టడం నీచమైన సంస్కృతి అన్నారు. ఇలాంటి దారుణమైన పోలీసు వ్యవస్థను ఎప్పుడూ చూడలేదని రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో టీడీపీ గుండాల దౌర్జన్యాలు, పోలీసులను ధైర్యంగా ఎదుర్కొని ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికలు జరుపుతామని అవినాష్‌రెడ్డి పేర్కొన్నారు..

# ప్రతి ఇంటికీ తాగునీరు - ప్రతీ పంటకు సాగు నీరు లక్ష్యం

- గాంధీజీ గ్రామ స్వరాజ్య స్థాపన దిశగా గ్రామాల అభివృద్ధి
- రూ.122 కోట్లతో రహదారులకు మహర్దశ
- రోల్ మోడల్ గా అద్దంకి నియోజకవర్గం
- రూ.57 కోట్లతో రక్షిత తాగునీరు పథకం
- ముంపు గ్రామాలకు పూర్తి స్థాయి మౌలిక వసతులు
- ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి



**నేటి సాక్షి,బాపట్లజిల్లా(అద్దంకి) :** గ్రామాలే దేశానికి పట్టు కొమ్మలు అన్న మహాత్మా గాంధీ మాటలను ఆదర్శంగా తీసుకుని అద్దంకి నియోజకవర్గ పరిధిలోని గ్రామాలను అభివృద్ధి చేస్తున్నామని ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ స్పష్టం చేశారు. అద్దంకి నియోజకవర్గం కొరిశపాడు మండలంలోని ముంపు గ్రామమైన యర్రబాలెం గ్రామంలో బుధవారం మంత్రి గొట్టిపాటి రవి కుమార్ జిల్లా అధికారులతో సమీక్ష నిర్వహించారు. వివిధ శాఖలకు చెందిన అధికారులు ఈ సమీక్షకు హాజరయ్యారు. నియోజకవర్గంలో చేపట్టిన పనుల పురోగతి పై మంత్రి గొట్టిపాటి వారితో చర్చించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలోని కూటమి ప్రభుత్వం అర్హులైన చివరి లబ్ధిదారునికి కూడా సంక్షేమ ఫలాలు అందాలనే ధ్యేయంతో ముందుకు వెళు తుందని ఆయన స్పష్టం చేశారు. అధికారులు కూడా అదే స్ఫూర్తితో అద్దంకి నియోజకవర్గ అభివృద్ధికి పూర్తి స్థాయిలో కృషి చేయాలని పేర్కొన్నారు. ఆర్.డబ్ల్యూ.ఎస్ కింద రూ.57.50 లక్షలతో ప్రతి ఇంటికీ సురక్షిత తాగునీరు అందించే పనులు ప్రారంభించామని అధికారులు మంత్రి గొట్టిపాటికి వివరించారు. పనుల నాణ్యతలో ఎక్కడా రాజీ పడవద్దని మంత్రి సూచించారు. అద్దంకి నియోజకవర్గాన్ని దేశంలోనే రోల్ మోడల్ గా అభివృద్ధి చేసేందుకు అన్ని చర్యలూ చేపడుతున్నామని ఈ సందర్భంగా మంత్రి స్పష్టం చేశారు.

## కోట్లాది రూపాయిలతో... బీటీ, సీసీ రోడ్లు....

అద్దంకి నియోజకవర్గంలోని అన్నీ రహదారులను ఆధునీకరిస్తున్నామని మంత్రి గొట్టిపాటి వెల్లడించారు. అవసరం అయిన ప్రాంతాల్లో తారు రోడ్లతో పాటు సిమెంట్ రోడ్లను కూడా కొత్తగా వేస్తున్నట్లు తెలిపారు. పంచాయితీరాజ్ శాఖకు సంబంధించి రూ.40.46 కోట్లతో బీటీ రోడ్లను, రూ.47 కోట్లతో సీసీ రోడ్లను వేస్తున్నామన్నారు. ఆర్ అండ్ బీ శాఖ పరిధిలో రూ.35.93 కోట్లతో రోడ్ల నిర్మాణం చేపడుతున్నామని మంత్రి స్పష్టం చేశారు. దీనితో పాటు రూ.11.39 కోట్లతో నియోజకవర్గ వ్యాప్తంగా అందరికీ ఉపయుక్తంగా ఉండేలా 29 కమ్యూనిటీ హాళ్లు నిర్మిస్తున్నామని చెప్పారు. అదే విధంగా నియోజకవర్గ వ్యాప్తంగా ఇప్పటికే 5468 ఇళ్ల సర్వే పూర్తయ్యిందని, మిగిలిన ఇళ్ల సర్వేను కూడా త్వరలోనే పూర్తి చేయాలని మంత్రి అధికారులను ఆదేశించారు. 20 గ్రామాల్లో విలేజ్ హెల్త్ సెంటర్ల నిర్మాణం కోసం ఇప్పటికే రూ.7.20 కోట్లు మంజూరు అయ్యాయని, నిర్మాణ పనులు కూడా త్వరగా ప్రారంబించాలని అధికారులను మంత్రి గొట్టిపాటి రవి కుమార్ ఆదేశించారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో ఒక్క కిలోమీటర్ రోడ్డును కూడా వేయలేదని, కనీసం గుంతలు కూడా పూడ్చలేదని ఈ సందర్భంగా మంత్రి గుర్తు చేశారు.

## ముంపు గ్రామాల అభివృద్ధికి ప్రణాళికలు...

అద్దంకి పరిధిలోని ముంపు గ్రామాల అభివృద్ధి పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నట్లు మంత్రి గొట్టిపాటి వివరించారు. యర్రబాలెం, తమ్మవరం, అనమనమూరు, మనికేశ్వరం, దేనువకొండ, కొటికలపూడి, కుంకుబాడు గ్రామాల వారితో మాట్లాడిన ఆయన వారికి పూర్తి స్థాయిలో మౌలిక సదుపాయాలను కల్పించాలని అధికారులను ఆదేశించారు. గత వైసీపీ ప్రభుత్వం ముంపు గ్రామాల అభివృద్ధిని పూర్తిగా ఆపేసిందని ఆయన విమర్శించారు. ముంపు గ్రామాల అభివృద్ధి పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలన్నారు. అదే విధంగా కొరిశపాడు లిఫ్ట్ ఇరిగేషన్ పనులతో పాటు గుండ్లకమ్మ ప్రాజెక్ట్ నిర్వహణ, నీటి నిలుపుదల విషయంలో అప్రమత్తంగా ఉండాలని అధికారులకు మంత్రి సూచించారు. అద్దంకి నియోజకవర్గ పరిధిలో లో ఓల్టేజ్ సమస్యలు, విద్యుత్ అంతరాయాలు నివారించడానికి 5 సబ్ స్టేషన్ల నిర్మాణం దశల వారీగా జరుగుతున్నట్లు విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్ తెలిపారు. ద్వారకానగర్ లో ఇప్పటికే నిర్మాణం పూర్తయిన ఒక సబ్ స్టేషన్ ను ప్రజలకు అందుబాటులోకి తీసుకు వచ్చినట్లు మంత్రి గుర్తు చేశారు. కొత్తగా మరో రెండు సబ్ స్టేషన్లు కూడా అద్దంకి నియోజకవర్గానికి మంజూరు అయినట్లు వెల్లడించారు. తాగునీటి పథకాలు, ఇళ్ల స్థలాలు, రహదారులు, ఇతర అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేసి అందరికీ అందుబాటులోకి తీసుకు వస్తామని ఆయన హామీ ఇచ్చారు.

## సోలార్ తో తగ్గనున్న విద్యుత్ ఛార్జీలు.....

సోలార్ పథకంతో రాష్ట్రంలో విద్యుత్ ఛార్జీలు గణనీయంగా తగ్గుతాయని విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వ సహకారంతో ఎస్సీ, ఎస్టీ వినియోగదారులకు ఉచిత సోలార్ పథకాన్ని అమలు చేస్తున్నామన్నారు. బీసీలు అయితే రూ.98 వేలు, ఇతరులు రూ.78 వేలు సబ్సిడీ ద్వారా సోలార్ పథకాన్ని వినియోగించుకోవచ్చని మంత్రి వెల్లడించారు. దీనితో పాటు ప్రభుత్వ భవనాలు, పాఠశాలలు, ఇతర ప్రభుత్వ కార్యాలయాలపై సోలార్ ప్యానెల్స్ ను ఏర్పాటు చేసి విద్యుత్ ఛార్జీల భారం తగ్గించేందుకు చర్యలు చేపడుతున్నామని ఆయన స్పష్టం చేశారు. కార్యక్రమంలో ముందుగా రూ.1.20 కోట్లతో నిర్మించిన యర్రబాలెం - తిమ్మనపాలెం తారు రోడ్డును మంత్రి గొట్టిపాటి ప్రారంభించారు. అనంతరం రూ.30 లక్షలతో నిర్మించనున్న దేవాలయ ప్రహరీ గోడకు శంకుస్థాపన చేశారు. రైతన్న మీకోసం కార్యక్రమంలో పాల్గొనడమే కాకుండా ముంపు గ్రామాల ప్రజలతో గ్రీవెన్స్ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులతో పాటు కూటమి నేతలు పాల్గొన్నారు.

# జాతీయ స్థాయికి ఎంపికైన పవర్ లిఫ్టర్స్‌కు ఘన సన్మానం



- వరల్డ్ పవర్ లిఫ్టింగ్ ఓపెన్ స్టేట్ ఛాంపియన్షిప్‌లో తెలంగాణకు రెండు పతకాలు
- 56 కేజీ ,75 కేజీ కేటగిరీలలో మెరిసిన వెంకటేష్ , వనజా
- జాతీయస్థాయికి ఎంపిక - కౌసల్య కమ్యూనిటీ వెల్ఫేర్ అసోసియేషన్ ఘన సన్మానం

**నేటి సాక్షి కుత్బుల్లాపూర్,డిసెంబర్ 03:** హైదరాబాద్, భీరం గూడలో నవంబర్ 30న నిర్వహించిన వరల్డ్ పవర్ లిఫ్టింగ్ ఛాంపియన్షిప్ ఓపెన్ స్టేట్ కాంపిటీషన్స్లో తెలంగాణ తరపున పాల్గొన్న బాచుపల్లి, కౌసల్య కాలనీకి చెందిన పవర్ లిఫ్టర్లు అద్భుత ప్రతిభ ప్రదర్శించారు. ఈ పోటీల్లో బెంచ్ ప్రెస్ మరియు డెడ్ లిఫ్ట్ విభాగాల్లో తమ సత్తా చాటిన జిమ్ కోచ్ సిహెచ్. వెంకటేష్ గారు 56 కేజీల విభాగంలో ప్రథమ స్థానాన్ని దక్కించుకోగా, ఆయన శిష్యురాలు జంగా నాగ వనజా దేవి గారు 75 కేజీల విభాగంలో ద్వితీయ స్థానాన్ని సంపాదించారు. ఈ విజయాలతో వీరిద్దరూ తెలంగాణ రాష్ట్రం నుంచి జాతీయ స్థాయి పవర్ లిఫ్టింగ్ ఛాంపియన్షిప్‌కు అర్హత సాధించారు. ఈ సందర్భంగా కౌసల్య కాలనీలోని కౌసల్య కమ్యూనిటీ వెల్ఫేర్ అసోసియేషన్ మరియు వెంకట్ బాడీ ఫిట్నెస్ జిమ్ ఆధ్వర్యంలో ప్రత్యేక సన్మాన కార్యక్రమం ఏర్పాటైంది. కాలనీ అభివృద్ధి, యువత క్రీడా ప్రోత్సాహానికి కృషి చేస్తున్న కమ్యూనిటీ సభ్యులు ఈ కార్యక్రమంలో పాల్గొని విజేతలను అభినందించారు. స్థానిక ప్రతినిధులు, క్రీడాభిమానులు తమ ప్రాంతం నుంచి జాతీయస్థాయికి వెళ్లే క్రీడాకారులు రావడం పట్ల గర్వం వ్యక్తం చేశారు. క్రీడారంగంలో మరిన్ని విజయాలను సాధించాలని, రాబోయే జాతీయ పోటీల్లో తెలంగాణ, బాచుపల్లి పేరు మరింత ఎత్తుకు తీసుకెళ్లాలని వెంకటేష్ మరియు వనజా దేవులకు శుభాకాంక్షలు తెలియజేశారు.

# సమస్యలపై జర్నలిస్టుల మహా ధర్నా

**నేటిసాక్షి, నల్లగొండ :** తెలంగాణ రాష్ట్ర జర్నలిస్టుల సమస్యలపై జర్నలిస్టు సంఘాలు హైదరాబాద్ లోని తెలంగాణ రాష్ట్ర సమాచార శాఖ కార్యాలయం వద్ద బుధవారం మహాధర్నాను నిర్వహించింది .ఈ ధర్నాకు తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ నాయకత్వం వహించింది. సీనియర్ జర్నలిస్టులు దేవులపల్లి అమర్, కల్లూరు సత్యనారాయణ రావు, ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు విజయ్ కుమార్ రెడ్డి, టి యు డబ్ల్యూ జె రాష్ట్ర అధ్యక్షుడు విరాహత్ అలీ, యూసుఫ్ బాబు, మాతంగి దాసు తదితరులు ఈ మహా ధర్నాను విజయవంతం చేయడానికి నడుం బిగించారు. గత కొన్ని రోజులుగా ధర్నాను విజయంతం కావడానికి జిల్లాల వారీగా నాయకులు అన్ని సంఘాల నాయకులతో సమావేశాలు నిర్వహించారు, పోస్టర్లు విడుదల చేశారు. అనుకున్న విధంగా డిసెంబర్ 3 న సమస్యలపై చేపట్టిన మహా ధర్నా దిగ్విజయం అయింది. ఈ సందర్భంగా సభకు హాజరైన పలువురు వక్తలు మాట్లాడుతూ, జర్నలిస్టుల పై ఉక్కు పాదం మోపడానికి కేంద్ర ప్రభుత్వం చేస్తున్న ట్రేడ్ యూనియన్ బిల్లులను తెలంగాణ లో అమలు కాకుండా చూడాలని డిమాండ్ చేశారు .అదేవిధంగా హెల్త్ కార్డు సమస్య మరియు ఇంటి స్థలాలు ఒంటి పలు సమస్యలను ఏకకంఠంగా సభ కు హాజరైన అందరూ ప్రభుత్వానికి, అధికారులకు వినేలా నినాదించారు. ఈ సమావేశానికి నల్లగొండ జిల్లా నుంచి జర్నలిస్టులు అధికంగా హాజరయ్యారు. నల్గొండ జిల్లా నుంచి సీనియర్




జర్నలిస్టులో కోటగిరి దైవాదీనం, కోటగిరి చంద్రశేఖర్, యాతాకుల అశోక్, ఎండి మక్బుద్, చిట్యాల శ్రీనివాసరావు, పేర్ల వెంకటయ్య, వేమిరెడ్డి సుభాష్ రెడ్డి షేక్ అహ్మద్ , టి.శ్రీనివాస్, ఎన్నమల్ల రమేష్ బాబు, కారింగుల యాదగిరి, యాదయ్య, సయ్యద్ పాష, గౌళ్ళ రమేష్, నాగరాజు, విద్యాసాగర్

# గొల్లపల్లి సర్పంచ్ అభ్యర్థి గా నామినేషన్ దాఖలు చేసిన తాడూరి నిర్మల సత్యనారాయణ



**నేటి సాక్షి, జగిత్యాల ప్రతినిధి:( గుండ ప్రశాంత్ గౌడ్ ) :** గొల్లపల్లి మండల కేంద్రంలో సర్పంచ్ అభ్యర్థిగా తాడూరి నిర్మల సత్యనారాయణ బుధవారం నామినేషన్ దాఖలు చేశారు అనంతరం ఆమె మాట్లాడుతూ నన్ను గెలిపిస్తే ప్రజలకు ఎల్లప్పుడు అందుబాటులో ఉంటూ ప్రజా శ్రేయస్సు కోసం పనిచేస్తా అని స్థానికంగా తాను ప్రజల్లోనే ఉంటూ గ్రామ యువత సమక్షంలో అభివృద్ధి పనులు చేపడతాను గ్రామంలో ఇండ్లు లేని పేద వారికీ ఇండ్ల నిర్మాణాలకు కావాల్సిన నిధులు వచ్చేలా చూస్తానని , గ్రామంలో సమస్యలు త్రాగునీరు,రోడ్లు మరియు మురికి కాలువలు మరిన్ని సమస్యలు ఉన్న వాటిని పరిష్కరించేలా తగు చర్యలు తీసుకొంటాను అని ఆమె ప్రజలకు తెలియజేశారు యువత అలోచించి ఓటు వేయాలని నేను ఒక మహిళగా ఎన్నో సంవత్సరాల నుండి ప్రజలతో ఉంటూ ప్రజల సమస్యల పైన ఎప్పటికప్పుడు తాను సమస్యలు పరిష్కరిస్తానని అని, గ్రామ ప్రజలు గ్రామం లోని యువత మద్దతు కోరుతూ ఈ సారి తనకు అవకాశం ఇవ్వాలని సర్పంచ్ అభ్యర్థిగా ఎన్నుకోవాలని తాడూరి నిర్మల సత్యనారాయణ గొల్లపల్లి ప్రజా నీకానికి ఓటర్ మహాశయులకు విజ్ఞప్తి చేశారు.

# సీఎం వ్యాఖ్యలపై బీజేపీ ఆగ్రహం

## హుస్నాబాద్ పర్యటనలో ముందస్తు అరెస్టులు



**నేటి సాక్షి, బెజ్జంకి:** తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి హిందూ దేవతలపై చేసిన వ్యాఖ్యలను బీజేపీ మండల అధ్యక్షులు కొలిపాక రాజు తీవ్రంగా ఖండించారు. హిందూ దేవుళ్లను కించపరిచేలా మాట్లాడటం సరికాదని మండిపడ్డారు. ఎన్నికల సమయంలో హిందువుల ఓట్లు అడుగుతూ ఇలాంటి వ్యాఖ్యలు చేయడమేంటని ప్రశ్నించారు. సీఎం వెంటనే హిందూ సమాజానికి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ నేపథ్యంలో హుస్నాబాద్‌లో సీఎం పర్యటన సందర్భంగా బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యదర్శి కరివేద మహిపాల్ రెడ్డి, మండల అధ్యక్షులు కొలిపాక రాజు, నాయకులు సంఘ రవి, సాన వేణు లను పోలీసులు ముందస్తుగా అరెస్ట్ చేశారు. ఈ అరెస్టులు ప్రజాస్వామ్య హక్కులను హరించడమేనని బీజేపీ నేతలు ఆగ్రహం వ్యక్తం చేశారు.

# బంగారం కోసం వృద్ధురాలి హత్య.

## మీడియా సమావేశంలో జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా.

**నేటి సాక్షి వికారాబాద్ :** వికారాబాద్ జిల్లా పూడూరు మండలంలోని చెంగమూల్ గ్రామంలో బంగారం కోసం వృద్ధురాలని దారుణంగా హత్య చేశారు. కేసు యొక్క వివరాలు చెన్ గోముల్ గ్రామానికి చెందిన బేగరి రాములమ్మ భర్త రామయ్య వయసు అందాల 80 సంవత్సరాలు గల వ్యక్తి తప్పిపోయిన విషయంలో చెన్ గోముల్ పోలీస్ స్టేషన్ నందు తేదీ 21 11.25 నాడు తప్పిపోయిన బేగరి రాములమ్మ కొడుకు బేగరి నరసింహులు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేయడమైనది. అయితే తేదీ 24.11 2025 నాడు సమయం మధ్యాహ్నం రెండున్నర గంటలకు చెన్ గోముల్ గ్రామంలోని జలీల్ మియా తండ్రి కాసిం సాబ్ యొక్క పాడుబడ్డ ఇంటిలో నుండి కుళ్ళిన వాసన రాగ ఇంటి పక్కల ఉన్న వ్యక్తి వాసన గమనించి అనుమానంతో బేగరి నరసింహులు కు తెలుపగా అతడు, అతని కుటుంబ సభ్యులు వెళ్లి చూడగా ఇంటి లోపల వెనక భాగంలోని పెరడులో ఒక గోనెసంచి మూట కట్టి ఉ%శీ%ది. మూట విప్పి చూడగా అ మూటలో తప్పిపోయిన వ్యక్తి రాములమ్మ యొక్క శవం కుళ్ళిన స్థితిలో ఉన్నది. ఆమె మెడలో బంగారు గుండ్లు చేతికి వెండి గాజులు కనిపించలేదు. అట్టి రాములమ్మ మరణం పై అనుమానంతో ఈ కేసులో పోలీసులు దర్యాప్తు చేయడం జరిగింది. ఈ దర్యాప్తులో భాగంగా అనుమానితుల సీడీర్స్ ఎనాలిసిస్, సీసీటీవీఎస్, ఫుటేజ్ చెక్ చేయగా, అనుమానితుడైన బెలకాటూరి నరేష్ అనే వ్యక్తిని విచారించగా తాను, మెహర్, భూతుల్ కలిసి మృతురాలి హత్య చేసి ఆమె దగ్గర ఉన్న బంగారు గుండ్లు, 6 వెండి గాజులు కాజేయాలనే ఉద్దేశ్యం తో ముందుగా వేసిన పథకం ప్రకారం తేదీ: 18.11.2025 నాడు మధ్యాహ్నం 1230 గంటలకు మృతురాలు మెహర్ ఇంటికి రాగా, అప్పుడు మెహర్ నరేష్ కు ఫోన్ చేసి రమ్మని చెప్పగా నరేష్ వాళ్ళ ఇంటికి రాగా అక్కడ ముగ్గురు కలిసి మృతురాలినీ గొంతు పిసికి చంపి ఆమె దగ్గర ఉన్న బంగారు గుండ్ల దండ, ఆరు వెండి గాజులు, ముక్కు పుడుకలను తీసుకొని, అక్కడే ఉన్న గోనె సంచిలో శవాన్ని ఉంచి, అదే రోజు రాత్రి సమయం లో అదే ఊరిలో ఉన్న పాడు బడ్డ జలీల్ ఖాన్ ఇంట్లో పడేసినారని తన నేరాన్ని ఒప్పుకున్నాడు. అక్కడ పడిపోయిన ఆమె యొక్క ఆకుపోకలు వేసుకొనే సంచి, వాటిలోని వస్తువులను ఇంటి పైన పడవేసినాడు. అట్టి ఆకూపోకల సంచిని కాల్చివేసినారు. నేరస్తుల నుండి అట్టి బంగారు గుండ్లు, వెండి గాజులు, సున్నం డబ్బా, జర్దా, పోకల డబ్బా, రెండు తాళం చెవిలు, మృతురాలి ఆకూపోకల సంచిని కాల్చిన ముక్కలు స్వాధీనపరుచోవడం జరిగింది. నిందితులను రిమాండ్ కు పంపించడం జరిగింది. ఈ కార్యక్రమం లో జిల్లా పోలీస్ అధికారులు పాల్గొన్నారు.